ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త


బుధవారం 20, ఆగస్టు 2025 | 16 పేజీలు

**పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త :** సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో మణుగూరుఓసీ విస్తరణ సింగరేణికి సిరులు కురిపించినప్పటికీ స్థానిక రైతులకు ఇది ఉరిగా పరిణమించబోతుంది. ఇప్పటికీ 668.2 హెక్టార్ల విస్తీర్ణంలో మణుగూరుఓసీ నుంచి బొగ్గు ఉత్పత్తి జరుగుతుండగా.. తాజాగా ఓసీ విస్తరణను 1015.91 హెక్టార్లకు విస్తరించేలా సింగరేణి సంస్థ ప్రాజెక్టు ప్రణాళిక చేపట్టింది. ఈ ప్రాజెక్టు కోసం మణుగూరు, రామానుజవరం, తిర్లాపురం రెవెన్యూ గ్రామాల నుంచి 883 ఎకరాల భూమిని సేకరించేందుకు సింగరేణి సిద్ధంకాగా రెవెన్యూశాఖ ఇందుకు సంబంధించిన భూసర్వేను పూర్తిచేసింది. ఎకరా పట్టాభూమికి రూ.22.50లక్షల పరిహారంతో పాటుగా ఒక్కోరైతు కుటుంబానికి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ విభాగంలో రూ.5.5లక్షలు పరిహారం చెల్లించేందుకు సింగరేణి సంస్థ ముందుకు వచ్చింది. పట్టాలేని రైతులు అనుభవిస్తున్న భూములకు రూ.11.25లక్షలతో పాటు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అందించేలా ప్రాజెక్టు రూపకల్పన జరిగింది. 2007 ఆగస్టు 28న పీకే-2 భూగర్భగనిని మణుగూరుఓసీగా మార్చే క్రమంలో తొలి పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ జరగగా తిరిగి అదే ఓసీ విస్తరణ కోసం మూడవసారి 20 ఆగస్టు 2025 బుధవారం మణుగూరు నేతాజీ సుభాష్ చంద్రబోస్ గ్రౌండ్ నందు మరో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణకు వేధిక సిద్ధం చేశారు.

# సింగరేణి.. సిరి రైతులకు.. ఉరి

- ప్రారంభ పరిహారమే నేటికీ రాని వైనం
- నిజ నిర్వాసితులను గుర్తించండి
- సింగరేణి మనుగడ కోసం వంచనకు గురవుతున్న రైతులు
- లెక్క తేలని రూ.23కోట్ల పరిహారానికి బాధ్యులెవరు?
- పరిహారం అందని రైతులకు సమాధానమెక్కడ

**మణుగూరు ఓసీ విస్తరణతో రైతులకు శాపం**



సింగరేణికి ఓసీల విస్తరణ సిరులు కురిపించినప్పటికీ మణుగూరు రైతులకు మాత్రం ఈ భూసేకరణ ప్రక్రియ ఉరిగా మారుతుంది. ప్రాజెక్టు ప్రారంభంలో రైతుల వద్ద నుంచి సేకరించిన భూములకు సంబంధించి ఇప్పటికీ పరిహారం అందక ఎందరో రైతులు ఆవేదన చెందుతున్నారు. రెక్కాడితే గానీ డొక్కాడని ఎందరో రైతులు తమ నోటికాడి కూడును సింగరేణి గుంజుకుందని, పట్టెడన్నం దొరకక పెట్టేవారు లేక పరిహారం కోసం ఎవరివద్దకు తిరగాలో తెలియని అగమ్యగోచర పరిస్థితుల్లో అల్లాడుతున్నారు. సింగరేణి సంస్థ నాటి భూసేకరణలో ఒక్క రైతుకు కూడా మేము పరిహారం బాకీ లేమంటూ బేషరతుగా వివరణ ఇస్తుండగా.. భూసేకరణ సందర్భంగా విడుదల చేసిన నోటిఫికేషన్ ఆధారంగా ఇప్పటికీ పరిహారం అందని రైతుల జాబితా 80మందికి పైగానే ఉన్నట్లు రెవెన్యూ రికార్డులు చెబుతున్నాయి. ఎకరాకు కేవలం రూ.2.70 లక్షల పరిహారం ఇచ్చిన సందర్భంగానే

2 లో..



2 లో..

# పెరుగుతున్న.. గోదావరి

- నేడు మధ్యాహ్నం మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం
- అప్రమత్తం అయిన అధికార యంత్రాంగం
- ఇప్పట్లో నీటిమట్టం తగ్గే అవకాశం లేనట్లు అంచనా

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతుంది. ఎగువ నుంచి వరద ఉధృతి పోటెత్తడంతో నేడు మధ్యాహ్నం మొదటి ప్రమాద హెచ్చరిక (43 అడుగులు) దాటి ప్రవాహించనున్నట్లు సంబంధిత అధికారులు అంచనా వేస్తున్నారు. సోమవారం



16 లో..

# యూరియా కోసం రైతుల పడిగాపులు

**వ్యవసాయ అధికారులపై మండిపడుతున్న అన్నదాతలు**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** బుర్గంపహాడ్ మండలం వ్యాప్తంగా యూరియా కొరత రోజు రోజుకు పెరిగిపోతుందని అన్నదాతకు అందని ద్రాక్ష లాగా యూరియా తయారైందని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బూర్గంపహాడ్ మండలంలో సాగుకు యూరియా దొరక్క రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. రోజుల, గంటలు తరబడి

# పెండింగ్ సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి
- 2024, 25 వానాకాలం సి.ఎం.ఆర్. రైస్ డెలివరీ సెప్టెంబర్ 12 లోగా పూర్తి చేయాలి
- సీఎంఆర్ రైస్ డెలివరీపై సమీక్షించిన అదనపు కలెక్టర్



16వ పేజీలో...

# సింగరేణికి సిరి, రైతులకు ఉరి

**(మొదటి పేజీ తరువాయి..)**

తొలివిడతలోనే రూ.1.25కోట్ల పరిహారం మింగేసినట్లు రికార్డులు చెబుతుండగా.. వాటి రికవరీపై ఇప్పటికీ విచారణ జరుగుతుందంటూ తప్పించుకు తిరుగుతున్న రెవెన్యూశాఖ నిర్వాసితుల గోడును గాలికి వదిలేసింది. ఎకరాకు రూ.5.50లక్షల పరిహారం ఇచ్చిన సందర్భంగా అనేకమంది నిర్వాసిత రైతుల పరిహారం పక్కదారి పట్టి రైతు జాబితాలోనే లేని పలువురు బయటివ్యక్తులు నిర్వాసితుల పేరిట ఖాజేసిన సందర్భం ఇప్పటికీ గుట్టుగానే ఉంది. రూ.23కోట్ల పరిహారంపై సింగరేణి సంస్థకు రెవెన్యూశాఖ లెక్కలు చెప్పాల్సి ఉండగా.. ఆవిషయంపై సంబంధిత శాఖ కనీసం నోరుమెదపడంలేదు. ఈ చిన్నపాటి లెక్కలకే అతలాకుతలమవుతున్న రెవెన్యూశాఖ రాబోయే మణుగూరుఓసీ విస్తరణలో కొత్తగా పెరిగిన పరిహారంలో మరెంతమేరకు అవినీతికి పాల్పడతారోనని రైతులు ఆవేదన చెందుతున్నారు. రైతులను మోసం చేస్తూ కుట్రపూరితంగా పరిహారం కోసం నిర్వాసితుల జాబితాను ఇప్పటికే భారీఎత్తున పెంచినట్లు గుసగుసలు వినపడుతున్నాయి. ఒక్క ఎకరం పరిహారం కోసం నాలుగు నిర్వాసిత కుటుంబాలను చూపించే విధంగా దొంగ పత్రాలు తయారవుతున్నాయని వినికిడి. ఆర్అండ్ఆర్ ప్యాకేజీలో కుటుంబానికి రూ.5.5లక్షలు పరిహారం వస్తుందన్న ఆశతో ఈ విధమైన దొంగ పత్రాల సృష్టికర్తలు దొంగ నిర్వాసితులను తయారుచేయడం కోసం భారీఎత్తున డబ్బులు వసూళు చేస్తున్నట్లు తెలియవచ్చింది. ఒక్కో నిర్వాసితకుటుంబాన్ని తయారుచేయడం కోసం 2014కు ముందు చెల్లుబాటులో ఉన్నటువంటి బాండుపేపర్లను రూ.100లకు రూ.15వేల మేర వసూలుచేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఓసీ కోసం భూములు త్యాగం చేసి రెండు దశాబ్దాలకు చేరువవుతున్నా నాడు ఇస్తానన్న రూ.2.7లక్షల పరిహారం కూడా నేటికీ దక్కని రైతులు ఇప్పటికీ రెవెన్యూ, సింగరేణి కార్యాలయాల చుట్టూ తిరిగి తిరిగి విసిగివేసారి రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించిన సందర్భంలో సదరు రిట్‌పిటీషన్లకు అటు సింగరేణి నుంచి కానీ, ఇటు రెవెన్యూశాఖ నుంచి కానీ స్పందన లేక అప్పుట పాలైన రైతుల జాబితాను ముందుగా పరిగణలోకి తీసుకొని న్యాయబద్ధమైన పరిహారం చెల్లించిన తర్వాతనే విస్తరణపై దృష్టిపెట్టాలని నిర్వాసిత రైతులు సింగరేణి, రెవెన్యూ అధికారులను బ్రతిమిలాడుకుంటున్నారు. ఇవేవీ పట్టించుకోని సింగరేణి సంస్థ మాత్రం తాజాగా చేపట్టబోయే ఓసీ విస్తరణ త్వరితగతిన కార్యాచరణ జరిగితేతప్ప మణుగూరు సింగరేణికి భవిష్యత్తు కష్టమంటూ వారిగోడు మాత్రమే నేడు రైతులకు వినిపించబోతున్నారు. ఇదంతా రైతుగోసగా పరిగణించాల్సి వస్తుండగా.. మరోవైపు ఓసీల మూలంగా కొన్ని గ్రామాల ప్రజలు పర్యావరణ ఇబ్బందులను భరించలేని స్థితిలో తమను కూడా నిర్వాసితులుగా గుర్తించాలని లేనిపక్షంలో ప్రభావిత గ్రామాల క్రింద పరిగణలోకి తీసుకొని తమను ఖాళీచేయించి పునరావాసం చూపించాలని సింగరేణి ఎదుట నేడు తమ గోస వినిపించనున్నారు. ఏది ఏమైనప్పటికీ సింగరేణి సంస్థ మనుగడ కోసం ఓసీ విస్తరణ జరగడమనేది జాతి సంపదను వెలికితీయడం కోసం తప్పనిసరి అయినప్పటికీ భవిష్యత్తులోనైనా భూసేకరణలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయబద్ధమైన, అక్రమాలకు తావులేని నిజ నిర్వాసితులకు పరిహారం చెల్లించడం ద్వారా నిజాయితీ నిరూపించుకోవాలని సింగరేణి, రెవెన్యూ శాఖలను కోరుతున్న రైతుల ఆవేదనకు స్పష్టమైనపరిష్కారం లభించినట్లవుతుందని పలువురు భావిస్తున్నారు.



# భద్రత ప్రమాణాలను పకడ్బందీగా పాటించాలి

**జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు**

**భువనగిరి ఆగస్టు 20 ప్రభాతవార్త**

జిల్లాలో ప్రమాదకర కర్మాగారాల్లో భద్రతా ప్రమాణాలను పకడ్బందీగా చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం మినీ మీటింగ్ హాల్లో ప్రభుత్వ అధికారులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రసాయన ఔషధ పరిశ్రమల్లో ఇటీవల చోటు చేసుకున్న ఘోర ప్రమాదాలు మానవ ప్రాణ నష్టం కలిగించాయని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నివారణకు చేపట్టవలసిన చర్యలపై సమీక్షి ంచారు. మొదటి దశలో పరిశ్రమల తనిఖీలు చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం భద్రత విషయంలో రాజీ పడదని అన్నారు. ఫ్యాక్టరీలలో డ్రైర్లు, రియాక్టర్లు, పేలుడు ఉపశమన పానెల్ లు భద్రత వాల్వ్ లు వంటివి కచ్చితంగా ఉండాలని ఆదేశించారు. కార్మికులకు నిరంతరం భద్రతా శిక్షణా కార్యక్రమాలు మరియు మాక్ డ్రిల్స్ నిర్వహించాలని,. కార్మికుల ప్రాణ ,భద్రత ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యం ఇస్తుందన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన పక్షంలో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, డిప్యూటీ చీఫ్ ఇన్స్ స్పెక్టర్ శ్రీదేవి, అగ్ని మాపక అధికారి మధుసూదన్ రావు,పరిశ్రమల ప్రతినిధులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న గోదావరి

**(మొదటి పేజీ తరువాయి..)**

రాత్రి 38.50 అడుగులకు చేరిన గోదావరి నీటిమట్టం అర్ధరాత్రి 12 గంటల వరకు అదే స్థాయిలో నిలకడగా ప్రవహించి క్రమంగా తగ్గుముఖం పట్టింది. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు 36 అడుగులకు చేరి 6,18,466 క్యూసెక్కుల వరద ప్రవాహం సాగగా సాయంత్రం 4 గంటలకు నుంచి నీటిమట్టం పెరుగుతూ వచ్చింది. 4 గంటల సమయానికి 36.10 అడుగులకు చేరుకోగా, 5 గంటలకు 36.20 అడుగులకు, 6 గంటలకు 36.30 అడుగులు, 7 గంటలకు 36.50, 8 గంటలకు 36.80, 9 గంటలకు 37.20 అడుగులకు చేరి 6,68,376 క్యూసెక్కుల వరద నీరు దిగువకు పయనమవుతుంది. ఎగువ నుంచి వరద ఉధృతి ఇంకా పెరుగుతుండడంతో బుధవారం మధ్యాహ్నం వరకు మరో 6 అడుగులు పెరిగి మొదటి ప్రమాద హెచ్చరికను దాటి ప్రవహించనున్నట్లు అధికారులు అంచనాకు వస్తున్నారు. దీంతో అధికార యంత్రాంగం అప్రమత్తం అయ్యింది. భద్రాచలం సబ్ కలెక్టర్ మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయగానే సంబంధిత అధికారులు గోదావరి పరివాహక, ప్రభావిత ప్రాంతాల్లో తమకు కేటాయించిన పరిధిల్లో విధులు క్షేత్రస్థాయిలో నిర్వహించను న్నారు. పలు చోట్ల ఇప్పటికే కంట్రోల్ రూంలను సైతం ఏర్పాటు చేశారు. విస్తృతంగా ముంపుకు గురయ్యే ప్రాంతాల జాబితాను సిద్ధం చేశారు. సందర్శించి ఆ గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించి ఎప్పుడు వరదలు ముంచుకొచ్చినా అప్రమత్తంగా ఉండాలని, వెంటనే పునరావాస కేంద్రాలకు తరలి రావాలని సూచిస్తున్నారు. భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేపల వేటకు వెళ్లవద్దని అధికారులు ప్రజలకు సూచించారు.

గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతుండడంతో కరకట్టకు ఉన్న స్లూయిస్‌లకు ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో ఇసుక బస్తాలు వేశారు. ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు సైతం గజ ఈతగాళ్లకు, రిస్క్యూ టీంలకు ప్రజలను ఎలా కాపాడాలనే అంశంపై మాక్‌డ్రిల్ ద్వారా ఇప్పటికే అవగాహన సదస్సు నిర్వహించారు. గోదావరి నది వద్ద భక్తులు లోతుకు వెళ్ళకుండా మైకుల ద్వారా హెచ్చరిస్తూ పోలీసులు, గజ ఈతగాళ్ళు ఎప్పటికప్పుడు గస్తీ కాస్తున్నారు. గోదావరి వద్ద పరిస్థితులపై జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అధికారులకు పలు ఆదేశాలను జారీ చేస్తున్నారు. ఇప్పటికే పలు చోట్లకు ఎవ్వరూ వెళ్లకుండా పట్టణ సీఐ నాగరాజు పటిష్ట నిషేధ ఆజ్ఞలు విధించారు.

# పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కారం అయ్యేలా చూడాలి

**రామన్నపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త**



పెండింగ్లో ఉన్న కేసులను వేగవంతంగా పరిష్కారమయ్యేలా అన్ని విభాగాల అధికారులు న్యాయవాదులు సంబంధిత సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి. సబిత సూచించారు. మంగళవారం లోక్ అదాలత్ నిర్వహణకు సంబంధించిన సమన్వయ సమావేశంలో వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 13న నిర్వహించే జాతీయ లోకాదాలత్ ను విజయవంతం చేయడానికి ప్రజలకు అవగాహన కల్పించి, కేసులు సత్వరమే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని వారు ఆదేశించారు. ఈ సమావేశంలో రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ,మోత్కూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ ,రామన్నపేట వలిగొండ అడ్డ గూడూరు పోలీస్స్టేషన్ల సబ్ ఇన్స్పెక్టర్లు నాగరాజు, యుగేందర్, వెంకట్ రెడ్డి లు పాల్గొన్నారు

# వ్యక్తిగత పరిశుభ్రతతో వ్యాధులను అరికట్టవచ్చు

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త ఆగస్టు 19:**

వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యతా ఇచ్చినప్పుడే వ్యాధులను అరికట్టవచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని ఏ ఆర్ నగర్ లో పర్యటించారు .గత సంవత్సరం ఇక్కడి నుండి ఎక్కువ డెంగ్యూ కేసులు నమోదైన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం పరిస్థితులను పరిశీలించేందుకు ఆమె ఏ ఆర్ నగర్ లో పర్యటించారు.అయితే ఈ సంవత్సరం ఏ ఆర్ నగర్ నుండి ఇలాంటి డెంగ్యూ కేసులు నమోదు కాలేదు. వార్డు లో పరిసరాలతో పాటు, మురికి కాలువలు, ఇండ్లను జిల్లా కలెక్టర్ తిరిగి పరిశీలించారు.ప్రజలు పాటిస్తున్న వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రతను గమనించారు.వార్డు లో ఓపెన్ డ్రైనేజ్ సిస్టం ఉండడం, పరిశుభ్రత లోపించడాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ తక్షణమే ఓపెన్ డ్రైనేజీ సిస్టం మూసివేయాలని మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ను ఆదేశించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల



పరిశుభ్రత పాటించాలని, వాటికి ప్రాధాన్యత ఇచ్చినప్పుడే వ్యాధులను అరికట్టవచ్చని అన్నారు. మనుషులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడు ఎలాంటి వ్యాధులు రావని చెప్పారు. వార్డులో నిర్వహిస్తున్న జ్వర సర్వే సందర్భంగా మలేరియా సిబ్బందితో మాట్లాడారు.ఇప్పటివరకు నమోదైన జ్వర కేసులు, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు వచ్చారా? రక్తం నమూనాలు తీసుకున్నారా? అని ఇంటి యజమానుల ద్వారా అడిగి తెలుసుకున్నారు . వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు, అంటువ్యాధుల వంటివి రాకుండా తాగునీటిని కాచి చల్లార్చి వడపోసి తాగాలని, తాజా ఆహారాన్ని తినాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ఆమె వార్డు ప్రజలకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ లైన్ వాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. అక్కడ అందుబాటులో ఉన్న మందులు, నమోదైన హై రిస్క్ కేసులు, ప్రసవ కేసుల నమోదు, ప్రసవానికి సిద్ధంగా ఉన్న గర్భిణీ స్త్రీల ఈ డి డి కేసులు, క్యాలెండర్ ప్రకారం చికిత్స అందిస్తున్నది లేనిది పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. లైన్ వాడ వార్డులో జనాభా ఎక్కువగా ఉన్నందున ఇక్కడ మరో పట్టణ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం అవసరం ఉంటుందని, అందువల్ల ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించేందుకు సిద్ధం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ,డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్, ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి ,మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ,లైన్ వాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఇంతియాజ్, మలేరియా సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# ఆత్మకూరు(ఎం) వాసులకు డాక్టరేట్

**ఆత్మకూరు(ఎం), ఆగస్టు 19 ప్రభాతవార్త:**




ఉస్మానియా యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవానికి కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) కేంద్రానికి చెందిన మజ్జిగ.లక్ష్మణ్ ప్రభుత్వ పాలనా శాస్త్రం(పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్), జెట్ట రవీందర్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాల్లో పిహెచ్డి పట్టాను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) చైర్మన్ వి.నారాయణన్ చైర్మన్ ల చేతుల మీదుగా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందారు. వాళ్లకు డాక్టరేట్ లభించడం పట్ల ఆత్మకూరు(ఎం) గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# భూ భారతి చట్టం ప్రకారం రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయాలి

కామేపల్లి, ఆగస్టు 19 ప్రభాత వార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో తీసుకొచ్చిన భూభారతి చట్టం అమల్లో భాగంగా భూ సమస్యలను పరిష్కారం చేసి భూమి కలిగిన ప్రతి రైతుకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తామని హామీని వెంటనే నెరవేర్చాలని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ డిమాండ్ చేశారు.కామేపల్లి మండల కేంద్రంలోని గుండా బిక్షం రెడ్డి భవన్ లో రాయల సత్యనారాయణ అధ్యక్షత మంగళవారం జరిగిన కామేపల్లి,కారేపల్లి మండలాల రైతు సంఘం సమీక్ష సమావేశంలో రాంబాబు,కృష్ణ మాట్లాడుతూ వందలాది మంది రైతులు పట్టాదార్ పాస్ పుస్తకాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన అసైన్డ్ భూములకు కూడా ధరణి పోర్టల్ ద్వారా పాస్ పుస్తకాలు రాక రైతులు ఎలాంటి ప్రయోజనం పొందలేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే భూభారతి చట్టం హామీ ప్రకారం సాగుదారులందరకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించాలని డిమాండ్ చేశారు.ఖరీఫ్ సీజన్లో పంటలకు అవసరమైన యూరియా సరఫరాలో కేంద్ర ప్రభుత్వం చూపిస్తున్న



రాజకీయ వివక్షత కారణంగా తెలంగాణ రాష్ట్రంలో రైతులు సొసైటీ కార్యాలయాలు యూరియా పంపిణీ కేంద్రాల వద్ద గంటల కొలది క్యూ లైన్ లో నిలబడి పడుకోవస్తు న్నారని అన్నారు.ఖమ్మం జిల్లాలో గత రెండు రోజుల నుంచి రైతుకు ఒక్క యూరియా కట్ట మాత్రమే పంపిణీ చేయడం మూలంగా రైతుల నిరాశ చెందుతున్నా రని పంటలకు అవసరమైన యూరియా అందించే దుకు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు నిర్దిష్ట చర్యలు చేపట్టాలని కోరారు.అకాల వర్షాలు వరదలు మూలంగా దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం పరిహారం అందించాలని కోరారు. సీతారామ ప్రాజెక్ట్ భూ నిర్వాసితులకు గత ఏడు సంవత్సరాల నుంచి తీరని అ న్యాయం జరుగుతుందని భూ నిర్వాసితుల భూములు రికార్డులను ప్రభుత్వం తక్షణమే సవరించి రైతుల పేర్లు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీలో లబ్ధిదారుల జాబితాలో పేర్లు ఉండి నేటికి రుణమాఫీ అందని రైతులకు రుణమాఫీ డబ్బులు అందించాలని కోరారు. గిట్టుబాటు ధరలు,భూ నిర్వాసితుల సమస్యలు, సాగునీటి సమస్యపై గ్రామస్థాయిలో ఉద్యమ నిర్మాణం కోసం పది రోజులు పాటు గ్రామ గ్రామాన రైతుల సభలు సదస్సులు నిర్వహించి ఉద్యమ బాట నిర్వహిస్తామని రైతులందరూ భాగస్వామ్యం వహించాలని కోరారు.ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వజ్జ రామారావు,కామేపల్లి మండల కార్యదర్శి సకినాల శ్రీనివాస్,రైతు సంఘం జిల్లా నాయకులు అంబటి శ్రీనివాస్ రెడ్డి,కారేపల్లి మండల అధ్యక్షులు ముళ్ళ ఏకాంబరం,నాగేశ్వరరావు, సైదులు,అడపా ఉపేందర్, వెంకటేశ్వరరావు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.తెలంగాణ రైతు సంఘం బృందం కామేపల్లి మండల కేంద్రంలో సొసైటీ ద్వారా యూరియా పంపిణీ జరుగుతున్న కేంద్రం

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు ఒకరు మృతి

మధిర ప్రభాతవార్త

ద్విచక్ర వాహనంపై వస్తున్న తండ్రీ కూతుర్లను ఎదురుగా వస్తున్న కారు ఢీకొన్న సంఘటనలో తండ్రి అక్కడికక్కడే మృతి చెందగా కూతురికి గాయాలైన సంఘటన సోమవారం మండల పరిధిలోని కృష్ణాపురం శివారులో జరిగింది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. సిరిపురం గ్రామానికి చెందిన కనకపుడి పెద్ద నరసింహారావు (55), వివాహితరాలైన తన కూతురు నాగమణిని తీసుకొని తన ద్విచక్ర వాహనంపై మధిరకు వస్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు 108 కు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న అంబులెన్స్ మృతుడు నరసింహారావును, గాయపడిన నాగమణిని మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా నరసింహారావు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించడం, గాయపడిన నాగమణికి చికిత్స అందించారు. ప్రమాదానికి కారణమైన కారు మధిర పట్టణానికి చెందిన వైద్యునికి సంబంధించిందిగా పోలీసులు గుర్తించారు. సంఘటన స్థలానికి చేరుకున్న రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## హత్య కేసులో నిందితుల అరెస్టు

బూర్గంపహాడ్, ప్రభాత వార్త:

ఇటీవల జరిగిన ఓ హత్య కేసులో ఇద్దరు నిందుతులను సీఐ నాగరాజు ఆదేశాలతో ఎస్ఐ మెడ ప్రసాద్ అరెస్ట్ చేసి విలేకరుల ముందు సోమవారం ప్రవేశపెట్టారు. ఈ ఘటనకు సంబంధించి సిఐ నాగరాజు తెలిపిన వివరాలు ప్రకారం మృతుని తల్లి భద్రాచలం కు చెందిన కడియం రమణమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకుమల్లెల మడుగు గ్రామం, అశ్వాపురం మండలానికి చెందిన మృతుడు కడియం సర్వేశ్వరరావు (32) ఈనెల 11వ తేదీ రాత్రి సుమారు 12 గంటలకు మోతె గ్రామంలో ఎస్ కె జావేద్ ఇంటి ముందర మృతుడు కడియం సర్వేశ్వరరావుతో టేకులపల్లి మండలం బొమ్మనపల్లికి చెందిన నిందితుడు శివ ఇంటిదగ్గర గ్యాస్ సిలిండర్ చెప్పకుండా తెచ్చాడని కారణంతో నిందితులు కొండల సంతోష్, చర్లపల్లి శివలు గొడవ జరగగా ఈ గొడవలో నిందితులు ఇద్దరు కలిసి సిమెంటు డంబెల్ తో మృతిని తలపై కొట్టగా మృతుడు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటూ 16వ తేదీన చనిపోయాడు అని తెలిపారు. కాగా మృతుని తల్లి రమణమ్మ ఫిర్యాదు మేరకు కేసు చేసి దర్యాప్తు చేయగా దర్యాప్తులో భాగంగా నిందితుల ఇద్దరినీ అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు తెలిపారు.

## హత్య కేసు లో నిందుతునికి జీవిత కాలం జైలు

ఖమ్మం లీగల్

రఘునాథపాలెం మండలం, కోటపాడు గ్రామానికిను చెందిన నిందితుడు బలవంతు నాని (25 )కి హత్య కేసు లో నిందితునికి జీవిత కాలం జైలు శిక్ష తో పాటు రూ 10, వేల రూపాయిల జరిమాన విధిస్తూ, ఖమ్మం రెండవ అధనపు జిల్లా న్యాయాధికారి వెంపటి అపర్ణ సోమవారం తీర్పు చెప్పారు. పిర్యాది కథనంమందు త్రాగడానికి డబ్బులు ఇవ్వమని నిందితుడు పిర్యాది తమ్ముడు ని డిమాండ్ చేయడంతో నీను ఇవ్వను అని చెప్పగా నిందితుడు పిర్యాది తమ్ముడు ని ది 1212023 న తీవ్రంగా కొట్టడం వలన అతనికి తీవ్రగాయలు కావడంతో హస్పటల్ మరణించాడని ది 1212023 న వన్ టౌన్ రఘునాథపాలెం పోలీసులకు పిర్యాదు చేయగా, వారు నిందితునిపై కేసు నమోదు చేసి కోర్టులో ఛార్జిషీట్ ధాఖలు చేయగా, అట్టి కేసు ను విచారించిన న్యాయాధికారి నిందితుడి పై నేరం రుజువు కావడంతో పై విధంగా తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ఏ. శంకర్ వాదించగా, కోర్టు కానిస్టేబుల్ సాంబశివరావు , కోర్ట్ లైజనింగ్ అధికారు శ్రీకాంత్ ,హోంగార్డుఎస్ డి. యూసఫ్ లు సహకరించారు.

## కామేపల్లి పంచాయతీలో పారిశుధ్య పనులు నిర్వహించండి

కామేపల్లి,ఆగస్టు 19 ప్రభాత వార్త:

కామేపల్లి పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో పారిశుధ్య పనులను యుద్ధ ప్రాతిపదికన కొనసాగించాలని కాంగ్రెస్ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ రాయల లక్ష్మయ్య మంగళవారం డిమాండ్ చేశారు.గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు పారిశుద్ధం లోపించిందని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకు ముందే పారిశుధ్య పనులను చేపట్టి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు.దోమల నియంత్రణకు ఫాగింగ్ చేయాలని అన్నారు.ఇంటింటా చెత్త సేకరణ చేపట్టాలని ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. డంపింగ్ యార్డ్ ప్రాంతంలో వ్యర్థాలను వేయడం వలన వర్షాలకు దుర్వాసన వెదజల్లుతూ ప్రజలు, రైతులు, ప్రయాణికులకు అసౌకర్యంతో పాటు అనారోగ్యానికి గురి చేస్తుందని తెలిపారు.ఈ నేపథ్యంలో వ్యర్థాలను తొలగించి దుర్వాసన నివారించాలని కోరారు. రైతులకు సరిపడా యూరియాను అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు మౌలిక సదుపాయాల మెరుగుదలకు అధికారులు,ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని కోరారు. ప్రజారోగ్యంపై ఇంటింటా సర్వే నిర్వహించాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలను తీసుకోవాలని రాయల లక్ష్మయ్య డిమాండ్ చేశారు.

## గంధ మల్ల చెరువుకు పూజలు చేసిన ప్రభుత్వ విప్

తుర్కపల్లి, ఆగస్టు 19 ,ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం గంధ మల్ల చెరువు నిండి అలుగు పోయడంతో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మంగళవారం పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య గంగమ్మకు చీర, కుంకుమ, పసుపు, సమర్పించి హారతులు ఇచ్చి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు.తెలంగాణ ప్రభుత్వంలో రైతులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వర్షాలు లేని సమయంలో నగము చెరువులను నింపడంతో పాటు మిగతా చెరువులు నింపడం జరుగుతున్న సమయంలో వరుణ దేవుడు కరుణించి వర్షాలు సమృద్ధిగా పడి చెరువులని నిండి అలుగులు పారడం జరిగిందని అన్నారు.రైతులంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని, రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ చేయమని అన్నారు. రైతుల అవసరాలకు ఎరువులను అన్ని అందుబాటులో ఉంచినట్లు రైతు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పెద్దపీట వేసి, అనుక్షణం కృషి చేస్తుందని అన్నారు.




## చదువుకు పేదరికం అడ్డు కాకూడదు: మాజీ ఎమ్మెల్యే కందాళ చేయూత.!..



తిరుమలాయపాలెం,ఆగస్టు 19 (ప్రభాత వార్త)

పేదింటి విద్యా కుసుమానికి పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి చేయూతనిచ్చారు. మండలంలోని రాజారం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం వీరబోయిన వెంకన్న కూతురు త్రివేణి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,టేకులపల్లి మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థలో ఇంటర్మీడియట్ బైపిసి విభాగంలో చదివి 1000 మార్కులకు గాను 982 మార్కులు సాధించి కళాశాల టాపర్ గా నిలిచింది.డాక్టర్ కావాలన్న తన చిరకాల కోరికను నెరవేర్చుకోవడానికి ఆర్థికంగా సరైన ప్రోత్సాహం లేకపోవటంతో ఇంటి వద్దే ఉంటుంది.సమాచారం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి,రంగాపురం బాలకృష్ణ గౌడ్,మాజీ సర్పంచ్ బాణాల మధుసూదన్ రెడ్డి విషయాన్ని మాజీ ఎమ్మెల్యే కందాళ దృష్టికి తీసుకెళ్లగా ఆయన త్రివేణిని హైదరాబాద్ లోని తన నివాసానికి పిలిపించి శాలువాతో ఘనంగా సత్కరించారు.పూర్తి వివరాలు ఆమెను అడిగి తెలుసుకుని డాక్టర్ కావాలనే లక్ష్యాన్ని నెరవేరుస్తానని ఆయన తెలిపారు.నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ కోసం శ్రీ చైతన్యలో మెడికల్ అకాడమీలో చేర్పించి సగం ఖర్చును భరిస్తానని కందాళ హామీ ఇచ్చారు.క్రమశిక్షణతో చదివి డాక్టర్ సీటు సాధించి,సమాజానికి, గౌరెల కాపరిగా జీవనం సాగిస్తున్న మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. సందర్భంగా త్రివేణి కందాళ కి కృతజ్ఞతలు తెలిపారు.

## టీబీ రహిత సమాజ నిర్మాణానికి కృషి



కామేపల్లి,ఆగస్టు 19 ప్రభాత వార్త:

కామేపల్లి రైతు వేదికలో టీబీ అలెర్ట్ ఇండియా వారి ఆధ్వర్యంలో పీడియాట్రిక్ టీ బి పై మంగళవారం అవగాహ న కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్టేట్ టెక్నికల్ ఆఫీసర్ హేపిజ,స్టేట్ మెంటర్ ఆఫీసర్ ఉషారాణి,కామేపల్లి పీహెచ్సీ డాక్టర్ శిరీష వైద్య సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించారు.పుట్టిన దగ్గర నుండి 14 సంవత్సరాల లోపల బాల బాలికలకు వచ్చే టీ బి వ్యాధిపై ఏవిధంగా వస్తుంది, లక్షణాలు ఏమిటి వచ్చిన తర్వాత ట్రీట్మెంట్ వివరాలు పూర్తిగా వివరించడం జరిగింది.టీబీ రహిత సమా నిర్మాణం కొరకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా టీబీ కోఆర్డినేటర్ ప్రభాకర్, హెచ్ ఇ వో కే. వెంకటేశ్వర్లు, సూపర్వైజర్లు శ్రీనివాస్,రాధాకృష్ణ,నరేందర్,,,,ఐసిడిఎస్ సూపర్వైజర్లు, పిడిఎంఓస్,స్టాఫ్ నర్స్ పుష్పలత,ఎల్ టి కె.ఉమామహేశ్వరరావు,హెల్త్ అసిస్టెంట్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కామేపల్లి పీహెచ్సీ ఎదుట ఆశా వర్కర్ల ధర్నా

కామేపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త :

కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట ఆశ వర్కర్లు సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు.ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ మెమోరండం ను డాక్టర్ శిరీష కు అందజేశారు. సిఐటియు మండల కార్యదర్శి బాదావత్ శ్రీను మాట్లాడుతూ ఆశా వర్కర్లకు పారితోషిక మును వెంటనే మంజూరు చేసి చెల్లించాలని కోరారు.రూ. 18000 ను ఫిక్సుడ్ వేతనంగా ప్రకటించాలని, పిఎఫ్,ఈఎస్ ఐ,ఉద్యోగ భద్రత కల్పించా లని, .ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల సంఘం ప్రతినిధులు కొర్ర నీల, ఏ.రేఖ, హట్కర్ బుజ్జి, ఈ.నాగమణి,బి.బుజ్జి, ఏ.చంద్రకళ, కే.విజయ, ప్రమీల, రాంబాయి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత నేత్ర శస్త్ర చికిత్సా శిబిరములు విజయవంతం

**-పుష్పగిరి కంటి ఆసుపత్రికి మొదటి బ్యాచ్ పేషెంట్లను పంపించిన ఐటిడిఏ పీవో**



**భద్రాచలం, ప్రభాతవార్త :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ భద్రాచలం, లయన్స్ క్లబ్ జటాయువు, వికాస తరంగిణి వార్ల ఆధ్వర్యంలో పుష్పగిరి కంటి ఆసుపత్రి సికింద్రాబాద్ బృందం నిర్వహించిన ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరములు విజయవంతమయ్యాయి. ఇందులో భాగంగా మంగళవారం 41 మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించేందుకు సికింద్రాబాద్‌లోని పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించు కార్యక్రమంను మంగళవారం ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ భద్రాచలం బి. రాహుల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భద్రాచలం గిరిజన ప్రాంతంలో కంటి చూపు తక్కువతో చాలా మంది బాధపడుతున్న వారికి స్వచ్ఛంద సంస్థల సేవలను అభినందనీయమన్నారు.ఈ శిబిరములు పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని, కావున కంటి సమస్య ఉన్న పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కో. ఆర్డినేటర్ మాట్లాడుతూ ... డా. ఎస్. ఎల్. కాంతారావు మాట్లాడుతూ ... ప్రాజెక్టు ఆఫీసర్ ఐటిడిఏ భద్రాచలం బి. రాహుల్ సహాయ సహకారాలతో సహకారంతో ఈ శిబిరం నిర్వహించగలిగామని, వారికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. మొదటి సారి బ్యాచ్‌లో 600 మంది కంటి ఆపరేషన్లకు ఎంపికయ్యారని, ప్రతి బ్యాచ్లో 41 మంది చొప్పున 15 బ్యాచ్లుగా కంటి ఆపరేషన్ల కొరకు హైదరాబాద్లోని పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించు కార్యక్రమం చేపట్టినట్లు తెలియజేశారు. మారుతి నర్సింగ్ కాలేజి విద్యార్థినులు, సిబ్బంది 190 మారుమూల గ్రామాలలో సైతం ఇంటింటికి ప్రచారం నిర్వహించి సర్వే జరిపారని వివరించారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సహకారంతో విజయవంతమైందని డా. ఎస్. ఎల్.కాంతారావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డా. ఎస్. ఎల్. కాంతారావు, ఐఆర్సిఎస్ జిల్లా కోఆర్డినేటర్, డా. చైతన్య, డిప్యూటీ డిఎం హెచ్వో, డా. భాను ప్రసాద్, జి. రాజారెడ్డి, ప్రోగ్రాం చైర్మన్ హరిచంద్రనాయక్, లయన్ కమలా రాజశేఖర్, లయన్ పల్లంటి దేశప్ప, లయన్స్ సిద్దారెడ్డి, ఆదినారాయణ, మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.




# ఘనంగా ఫోటోగ్రాఫర్స్ డే వేడుకలు

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా పట్టణంలోని గోదావరి కరకట్ట వద్ద గౌతమీ ఘాట్ ఫోటోగ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఫోటోగ్రఫీ పితామహుడుజోసెఫ్ నిసెఫోర్ నీప్సే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం యూనియన్ నాయకులు మాట్లాడుతూ... ఫోటోగ్రఫీ లో ఉన్న సమస్యలపై సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఫోటోగ్రాఫర్లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రమాద బీమా కార్డులు మంజూరు చేయాలని కోరారు.



# ప్రజా ప్రభుత్వానికి ప్రజా సంక్షేమమే ముఖ్యం

**-పినపాక శాసనసభ్యులు పాయం**

**-అభివృద్ధి పనులకు వర్షం అడ్డంకి కాదని నిరూపించిన పాయం**



**బూర్గంపహాడ్ ,ఆగస్టు 20, ప్రభాతవార్త:** ప్రజా ప్రభుత్వానికి ప్రజా సంక్షేమం,అభివృద్ధి ముఖ్యమని ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా బూర్గంపహాడ్ మండల పర్యటనను విజయవంతం చేసి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి అభివృద్ధికి వాన అడ్డంకి కాదని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు రుజువు చేశారు. మండలం పరిధిలోని ఉప్పుసాక, పినపాక పట్టి నగర్, అంజనాపురం, మొరంపల్లి బంజర గ్రామాలలో సుమారు 78 లక్ష రూపాయల విలువ గల సిసి రోడ్లు ప్రారంభించి, అంజనాపురం గ్రామంలో 12 లక్షల రూపాయల



వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడి నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రజలందరికీ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా నిలబడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుచుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. జోరు వానలో కూడా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తూ మరోవక్క కార్యకర్తలను చిరునవ్వుతో పలకరిస్తూ నియోజకవర్గ ప్రజలకు అండగా నిలబడతా అంటూ భరోసా ఇచ్చారు. ముఖ్యంగా నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించడం ప్రభుత్వ లక్ష్యమని, వాటితో పాటు సంక్షేమ ఫలాలను ప్రతి పేదవాడికి అందించటమే ఎమ్మెల్యేగా తన బాధ్యతని అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులతో రాష్ట్ర అభివృద్ధిలో వెనక పడటానికి కారణమైన పాలకులను తిరిగి మళ్లీ స్థానిక ఎన్నికల్లో కూడా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలకు పెద్దపీట వేస్తూ పార్టీ అభివృద్ధితో పాటు భవిష్యత్తులో మరింత బలపడేందుకు కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో తన గెలుపు విషయంలో సహకరించిన ప్రతి ఒక్కరికి అండగా నిలబడుతూ వారి అవసరాల మేరకు సేవలందించడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. మండలంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయించడానికి ప్రయత్నం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ జడ్పిటిసి బట్ట విజయ గాంధీ, పినపాక నియోజకవర్గం బి బ్లాక్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బర్ల నాగమణి, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సుగుణ,మాజీ ఉపసర్పంచ్ లు, పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి,కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, బి. ఆనంద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసిన రావులపల్లి, మానే



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారకరామారావును భద్రాచలం నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానె రామకృష్ణ మంగళవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా భద్రాచలం పర్యటన రావాలని కోరగా సానుకూలంగా స్పందించి కేటీఆర్ వచ్చే నెలలో వస్తానని హామీ ఇచ్చారు. అనంతరం భద్రాచలంలో పార్టీ పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు.

# అమ్మవారి దేవాలయానికి పోటెత్తిన భక్తజనం

**-శ్రీముత్యాలమ్మ అమ్మవారి తాంబూలాలు అందుకున్న ఆడపడుచులు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారి దేవాలయంలో అమ్మవారి దర్శనం కోసం మంగళవారం భక్తులు పోటెత్తారు. శ్రావణమాసం చివరి మంగళవారం రోజున అమ్మవారి దేవాలయంకు వచ్చే ఆడపడుచులకు తాంబూలాలు అందించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ క్రమంలో మంగళవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దేవాలయానికి వచ్చిన భక్తులకు అమ్మవారి దర్శనం అనంతరం అమ్మవారి తాంబూలాలు అయిన పసుపు, కుంకుమ, గాజులు, జాకెట్, ప్రసాదం తాంబూలాన్ని అందించారు. చుట్టుపక్కల గ్రామాల భక్తులే కాకుండా అనేక ప్రాంతాల నుంచి అమ్మవారి దర్శనం కోసం భారీ సంఖ్యలో భక్తులు దుమ్ముగూడెం గ్రామం తరలి వచ్చారు. అందుకు తగ్గట్టుగానే ఆలయ కమిటీ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశారు. ఉదయం అమ్మవారికి నూతన వస్త్రాలు, పూలమాలతో అలకరించి దప్పు వాయిద్యాలు, మేళతాళాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు ముక్కా గణేష్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, పలువురు గ్రామపెద్దలు, గ్రామ యువత, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల కోసం వలస ఆదివాసీల జీవితాలతో చెలగాటం ఆడితే సహించం



**చర్ల, ప్రభాతవార్త :** చర్ల మండలంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో వలస ఆదివాసి గ్రామాలను పర్యటించి మంగళవారం సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి గుర్రాల దుర్గాభవాని మాట్లాడుతూ ... గతంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో వలస ఆదివాసుల కులం సర్టిఫికెట్లు రద్దు చేయడం వల్ల కొత్త సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వల్ల భద్రాచల నియోజకవర్గంలోని వలస ఆదివాసీల బ్రతుకులు నాశనం అవుతున్నాయని, ఆదివాసి విద్యార్థుల చదువులు ఆగమవుతున్నాయని, ఆదివాసి బిడ్డలు ఉద్యోగాలకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసిలకు ఈ రకమైన నష్టానికి కష్టానికి కారణం గతంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వమేనని విమర్శించారు. ఎన్నికల్లో వలస ఆదివాసులకు కులం సర్టిఫికెట్లు ఇస్తామని, హామీ ఇచ్చి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఏమాత్రం కూడా ఈ సమస్య పరిష్కారం కోసం పనిచేయడం లేదని మండిపడ్డారు. ఓట్ల కోసం కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలు వలసాదివాసుల బ్రతుకులతో చెలగాటం ఆడుతున్నాయని దుయ్యబట్టారు. ఈ చర్యలకు బీఎస్పీ పార్టీ తరుపున ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు సామల ప్రవీణ్, చర్ల మండలం బిఎస్పి అధ్యక్షులు గోగికర్రా, చర్ల మండలం బిఎస్పి ఉపాధ్యక్షులు కొండా కౌశిక్, బీఎస్పీ చర్ల మండలం కార్యదర్శి గుర్రాల విజయ్ కుమార్, చర్ల మండలం బిఎస్పి కోశాధికారి చెన్నం మోహన్, బిఎస్పి చర్ల మండల ఈసీ మెంబర్ ఎస్కె జహీరుద్దీన్ భాషా, ఉప్పరగూడెం సెక్టార్ కార్యదర్శి మొడెమ్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం వేడుకలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** ఫోటో, వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 1908-2025 ఆధ్వర్యంలో మంగళ వారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం వేడుకలు మండల కేంద్రంలో గల సిపియం ఆఫీస్ నందు ఫోటోగ్రఫీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు పుట్టా శ్రీరామ్మూర్తి అధ్యక్షతన ఘనంగా వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ పితామహుడు "లూయిస్ డాగురే" చిత్ర పటానికి కొబ్బరి కాయ కొట్టి పూలమాల వేసి నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించి స్మరించుకున్నారు. అనంతరం సర్వ సభ్య సమావేశంలో ఫోటోగ్రఫీ రంగంలో ఫోటోగ్రాఫర్ ఎదుర్కొంటున్న సవాళ్లు, సమస్యలు,కష్టాల గురించి చర్చించుకున్నారు. చర్చలనంతరం అందరి అభిప్రాయాల మేరకు ఒక నిర్ణయానికి వచ్చి ఒక తీర్మానం రాసుకున్నారు.ఫోటోగ్రాఫర్ల సంక్షేమం కోసం ప్రతి ఫోటోగ్రఫీ సభ్యుడు బాధ్యతతో సంవత్సరానికి ఒకసారి విధిగా చెల్లించాల్సిన ఇయర్లీ ఫండ్ బకాయి ఉన్న వారు ఈ రెండు నెలల వ్యవధిలో చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మడకం మహేంద్రనాద్,కోశాధికారి శ్యామల రవివర్మ, సభ్యులు కణితి రాజు,శ్రీరామ్,సాయి,పిలక నాగేశ్వరరెడ్డి,శ్రీను,రమేష్,వాగె చినబాబు,సూర్య రామారావు మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఏరియా వర్క్‌షాప్‌లో మల్టీ డిపార్ట్‌మెంట్ టీం సమావేశం

రుద్రంపూర్, ఆగస్టు 19 - ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్‌లో మంగళవారం మల్టీ డిపార్ట్మెంట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎస్.ఓ.టు, జి.ఎం, కోటి రెడ్డి, ఏ.జి.ఎం (ఈఅండ్ఎం) సూర్యనారాయణరాజు, ఐఎన్టియుసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, డీజీఎం (పర్సనల్ ) మోహన్ రావు, డీజీఎం ఐఈడి యోహాన్, నాగభూషణం, ఎఫ్అండ్ డి రమేష్, వర్క్ షాప్ ఇంజనీర్ టి.అనిల్, ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శి ఎం.డి సత్తార్ పాష, ఐఎన్టియుసి నాయకులు ఎస్డి.యాకుబుద్దీన్, మెంగని అశోక్, సంఘవిర ఐమన్స్, వెంకటే స్వామి, ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు, ఆల్ ట్రేడ్ అప్రెంటిస్లు, డిఎల్ఆర్ కార్మికులు పాల్గొన్నారు. ఈ మల్టీ డిపార్ట్మెంట్ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ... కంపెనీ యొక్క దిశ నిర్దేశం సూచనలు సలహాలు పాటించే విధంగా చూడాలని, ప్రొడక్షన్ పెంచే విధంగా 8 గంటలు పనిచేసే విధంగా చూడాలని, సమయపాలన పాటించడం వలన కంపెనీ నష్టపోకుండా లాభాలు వచ్చే అవకాశం ఉందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు, వర్క్ షాప్ సంబంధించి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఫిట్ కార్యదర్శి సత్తార్ పాష మాట్లాడుతూ... కొత్తగా ఏర్పడిన వర్క్ షాప్ నందు కొన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ముఖ్యంగా క్యాంటీన్, ఆర్ఓ వాటర్ ప్లాంట్ సరిగా పని చేయకపోవడంతో ఇబ్బందులు అవుతున్నాయి, అలాగే స్టేజ్ తయారయింది దానిమీద రేకులు వేస్తే స్టేజి



పని పూర్తవుతుంది, అలాగే మెయిన్ గేట్ నుండి లోపటివరకు వాటర్ ఆగడం మూలాన జారిపడే అవకాశాలు ఉన్నందున వర్క్ షాప్ చుట్టూ డ్రైనేజీలు కట్టే విధంగా చూడాలని, అలాగే కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్ నుండి సత్తుపల్లి సిహెచ్‌పీకి వెళ్లి పని చేయడానికి ఒక పూల్ వెహికల్ ఏర్పాటు చేయాలని కోరడమైనది, అలాగే వర్క్ షాప్ నందు ఫోర్క్ లిఫ్టర్ ఏర్పాటు చేయగలరని, మల్టీ డిపార్ట్మెంట్ సమావేశంలో ఉద్యోగుల తరఫు నుండి కోరడమైనది, మైన్స్, ఓపెన్ కాస్ట్‌లు, డిపార్ట్మెంట్ల ద్వారా వచ్చే మిషనరీలను, త్వరగా రిపేర్ చేసి పంపించే విధంగా కృషి చేస్తున్నము, ముఖ్యంగా మ్యాన్ పవర్, అనారోగ్యంతో 50 సంవత్సరాలు దాటిన వాళ్ళే ఎక్కువ ఉండడంతో హార్ట్ పేషెంట్స్, మోకాళ్ళ నొప్పులు ఎక్కువ ఉండటం వల్ల కొంత ఇబ్బంది పడుతూ కూడా వర్క్ షాప్ ఉద్యోగులు, ముఖ్యంగా పంపులు కానివ్వండి మోటార్స్, గేర్ బాక్సు కానివ్వండి క్రషర్ కి సంబంధించిన ప్రతి పనిని వర్క్ షాప్ నందు సేఫ్టీగా చేసి ఇవ్వడం జరుగుతుంది, ఈ కార్యక్రమంలో వర్క్ షాప్ ఉద్యోగ్సులదరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# లాభాల వాటా లో ఓసీ కార్మికులతో సమానంగా గుర్తించి ఇవ్వండి...

## - మౌళిక వసతులు కల్పించండి: పిట్ కార్యదర్శి మధు కృష్ణ

రుద్రంపూర్, ఆగస్టు 19 - ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని వీకే వర్క్‌షాప్‌లో మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్ఓ టు జీఎం కోటి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏరియా ఇంజనీర్ సత్యనారాయణ రాజు మాట్లాడుతూ... సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను చేరుకోవడానికి వర్క్‌షాప్ కార్మికుల కృషి ఎంతో కీలకమని అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి మధు కృష్ణ... కార్మికుల సమస్యలను లేవనెత్తారు. ఉత్పత్తిలో వర్క్‌షాప్ కార్మికుల శ్రమను గుర్తించిన యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంలో అంకితభావంతో పనిచేస్తున్న వర్క్‌షాప్ కార్మికులకు ఓసీలలో పనిచేసే వారికి లాగే లాభాల వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం, మధు కృష్ణ వర్క్‌షాప్‌లోని పలు సమస్యలను ప్రస్తావించారు...

- తాగునీటి సమస్య: వర్క్‌షాప్ కార్మికులకు పరిశుభ్రమైన తాగునీరు అందడం లేదని, ఆర్.ఓ. ప్లాంట్ నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు.
- ప్రమాదకర ప్రయాణం: ఉత్పత్తి లక్ష్యాల కోసం సత్తుపల్లికి వెళ్లే కార్మికులను లారీ లోడ్ వెనుక ప్రమాదకరంగా తరలిస్తున్నారని, ప్రమాదాలు జరగకుండా వారికి పూల్ వాహనాలను ఏర్పాటు చేయాలని సూచించారు.




- కార్మికుల భద్రత: అనారోగ్యంతో, గుండె జబ్బులతో విధిలేని పరిస్థితుల్లో వర్క్ షాప్ లో ఉద్యోగాలు చేస్తు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న కార్మికులు అధిక బరువులు ఎత్తడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని, వారి భద్రత కోసం వర్క్‌షాప్‌లో ఫోర్క్ లిఫ్టర్ వాహనాలను వెంటనే సమకూర్చాలని కోరారు.
- పోస్టుల భర్తీ: ఖాళీగా ఉన్న క్లర్క్, టర్నర్, ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, టెండాల్, సూపర్వైజర్, జనరల్ అసిస్టెంట్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.
- మౌళిక సదుపాయాలు: వర్క్‌షాప్‌లో నూతన క్యాంటీన్/క్యాంటీన్ హాల్‌ను నిర్మించాలని, బురదమయంగా మారిన రోడ్లను సరిచేసి, డ్రైనేజ్ కాలువలను నిర్మించాలని, గార్డెన్ సిబ్బందిని నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ సత్యనారాయణరాజు, డీజీఎం పర్సనల్ మోహనరావు, ఇతర అధికారులు, వర్క్‌షాప్ అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

# దంచికొట్టిన వాన...

## - కొత్తగూడెంలో కుండపోత వర్షం...

## - జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు

కొత్తగూడెం, ఆగస్టు 19 - ప్రభాతవార్త:





తుఫాన్ కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో మంగళవారం సాయంత్రం వాన దంచికొట్టింది. కుండపోత వర్షం కురిసింది. గత రెండు రోజులుగా చిరుజల్లులతో పాటు ఒక మోస్తరు వర్షం కురిసింది. కానీ మంగళవారం సాయంత్రం మాత్రం భారీ నుంచి అతిభారీ వర్షం కురిసింది. దీంతో వాహనదారులు, ప్రయాణికులు, పాదచారులు, ఫుట్‌పాత్ వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. ప్రధాన రహదారులపైకి వరదనీరు భారీగా చేరింది. కొత్తగూడెం ప్రకాశం స్టేడియం ఎదురుగా, విద్యానగర్ కాలనీలోని జీవీమాల్ ఎదురుగా ప్రధాన రహదారులన్నీ జలమయం అయ్యాయి. కొత్తగూడెం రైల్వే అండర్‌బ్రిడ్జి కింద వరదనీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఒక్కసారిగా కుండపోత వర్షం పడటంతో అందరూ పరుగులు తీశారు. డ్రైనేజీలు పొంగి ప్రవహించాయి. కొత్తగూడెం మొర్రేడువాగు, గోధుమవాగుల్లోకి భారీగా వరదనీరు చేరడంతో ఉధృతంగా ప్రవహించాయి. చెరువులు, కుంటల్లోకి వరదనీరు చేరడంతో జలకళను సంతరించుకుంది.

- మంగళవారం సాయంత్రం 5 గంటలకు ఐడీవోసీ నుంచి అధికారికంగా ఇచ్చిన వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి...

| మండలం | వర్షపాతం |
|---|---|
| అశ్వాపురం | 29.8 |
| జూలూరుపాడు | 28.5 |
| దుమ్ముగూడెం | 28.3 |
| లక్ష్మీదేవిపల్లి | 28.1 |
| ఆళ్లపల్లి | 28.0 |
| భద్రాచలం | 27.9 |
| కొత్తగూడెం | 27.8 |
| పాల్వంచ | 27.8 |
| సుజాతనగర్ | 27.8 |
| చుంచుపల్లి | 27.8 |
| మణుగూరు | 27.7 |
| కరకగూడెం | 27.7 |
| బూర్గంపాడు | 27.5 |
| చర్ల | 27.4 |
| ఇల్లెందు | 27.2 |
| ములకలపల్లి | 27.2 |
| పినపాక | 27.3 |
| టేకులపల్లి | 27.0 |
| గుండాల | 26.7 |
| దమ్మపేట | 26.6 |
| చండ్రుగొండ | 26.2 |
| అన్నపురెడ్డిపల్లి | 26.2 |
| అశ్వారావుపేట | 25.6 |




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్


# ఏరియా వర్క్ షాప్‌లో మల్టీ డిపార్ట్‌మెంట్ టీం సమావేశం

రుద్రంపూర్, ఆగస్టు 19 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్‌లో మంగళవారం మల్టీ డిపార్ట్మెంట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎస్.ఓ.టు, జి.ఎం, కోటి రెడ్డి, ఏ.జీ.ఎం (ఈఅండ్ఎం) సూర్యనారాయణరాజు, ఐఎన్టియుసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, డీజీఎం (పర్సనల్ ) మోహన్ రావు, డీజీఎం ఐఈడి యోహాన్, నాగభూషణం, ఎఫ్అండ్ డి రమేష్, వర్క్ షాప్ ఇంజనీర్ టి.అనిల్, ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శి ఎం.డి సత్తార్ పాష, ఐఎన్టియుసి నాయకులు ఎస్డి.యాకుబుద్దీన్, మెంగని అశోక్, సంఘవిర ఐమన్స్, వెంకటే స్వామి, ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు, ఆల్ ట్రేడ్ అప్రెంటిస్లు, డిఎల్ఆర్ కార్మికులు పాల్గొన్నారు. ఈ మల్టీ డిపార్ట్మెంట్ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ... కంపెనీ యొక్క దిశ నిర్దేశం సూచనలు సలహాలు పాటించే విధంగా చూడాలని, ప్రొడక్షన్ పెంచే విధంగా 8 గంటలు పనిచేసే విధంగా చూడాలని, సమయపాలన పాటించడం వలన కంపెనీ నష్టపోకుండా లాభాలు వచ్చే అవకాశం ఉందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు, వర్క్ షాప్ సంబంధించి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఫిట్ కార్యదర్శి సత్తార్ పాష మాట్లాడుతూ... కొత్తగా ఏర్పడిన వర్క్ షాప్ నందు కొన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ముఖ్యంగా క్యాంటీన్, ఆర్ఓ వాటర్ ప్లాంట్ సరిగా పని చేయకపోవడంతో ఇబ్బందులు అవుతున్నాయి, అలాగే స్టేజ్ తయారయింది దానిమీద రేకులు వేస్తే స్టేజి పని పూర్తవుతుంది, అలాగే మెయిన్ గేట్ నుండి లోపటివరకు వాటర్ ఆగడం మూలాన జారిపడే అవకాశాలు ఉన్నందున వర్క్ షాప్ చుట్టూ డ్రైనేజీలు కట్టే విధంగా చూడాలని, అలాగే కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్ నుండి సత్తుపల్లి సిహెచ్‌పీకి వెళ్లి పని చేయడానికి ఒక పూల్ వెహికల్ ఏర్పాటు చేయాలని కోరడమైనది, అలాగే వర్క్ షాప్ నందు ఫోర్క్ లిఫ్టర్ ఏర్పాటు చేయగలరని, మల్టీ డిపార్ట్మెంట్ సమావేశంలో ఉద్యోగుల తరఫు నుండి కోరడమైనది, మైన్స్, ఓపెన్ కాస్ట్‌లు, డిపార్ట్మెంట్ల ద్వారా వచ్చే మిషనరీలను, త్వరగా రిపేర్ చేసి పంపించే విధంగా కృషి చేస్తున్నము, ముఖ్యంగా మ్యాన్ పవర్, అనారోగ్యంతో 50 సంవత్సరాలు దాటిన వాళ్ళే ఎక్కువ ఉండడంతో హార్ట్ పేషెంట్స్, మోకాళ్ళ నొప్పులు ఎక్కువ ఉండటం వల్ల కొంత ఇబ్బంది పడుతూ కూడా వర్క్ షాప్ ఉద్యోగులు, ముఖ్యంగా పంపులు కానివ్వండి మోటార్స్, గేర్ బాక్సు కానివ్వండి క్రషర్ కి సంబంధించిన ప్రతి పనిని వర్క్ షాప్ నందు సేఫ్టీగా చేసి ఇవ్వడం జరుగుతుంది, ఈ కార్యక్రమంలో వర్క్ షాప్ ఉద్యోగ్సులదరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


# సీఎం జిల్లా పర్యటన వాయిదా..

కొత్తగూడెం, ఆగస్టు 19 - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఈ నెల 21వ తేదీన జరగనున్న జిల్లా పర్యటన అనివార్య కారణాల వల్ల వాయిదా పడినట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉప రాష్ట్రపతి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం అత్యవసరంగా ఢిల్లీ వెళ్తున్న కారణంగా జిల్లాలోని చండ్రుగొండ మండలంలోని ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం, బహిరంగ సభ కార్యక్రమాలు వాయిదా వేయడం జరిగిందని, తదుపరి సీఎం జిల్లా పర్యటన తేదీలు త్వరలో తెలియజేయడం జరుగుతుందని మంత్రి వెల్లడించారు.

## యూరియా సరఫరాలో కేంద్రం విఫలం

### - రైతులకు సరిపడా యూరియా అందించకుంటే పోరాటం తప్పదు

### - తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం



పాల్వంచ టౌన్, ఆగస్టు 19 - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయిస్తే ఇప్పటి వరకు 5.32 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా అయ్యిందని యూరియా సరఫరా లో కేంద్రం ప్రభుత్వం విఫలం అయ్యిందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం విమర్శించారు. మంగళవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి కూడా ఈ రాష్ట్ర రైతులపై కేంద్ర ప్రభుత్వం సవితి తల్లి ప్రేమ చూపిస్తున్న ఏమి చేయలేకపోతున్నారనీ, మతం, కులం పేరుతో ప్రజలను రెచ్చగొట్టడం తప్ప కేంద్ర మంత్రులు, బీజేపీ రాష్ట్ర ఎంపీలు ఏమి సాధించలేరని, బండి సంజయ్, కిషన్ రెడ్డికి దమ్ముంటే ముందు యూరియా కోసం ప్రధానిని నిలదీయాలని డిమాండ్ చేశారు. బిజెపి ఎంపిలు 8మంది నోరుమూసుకొని ఉన్నారని దుయ్యబట్టారు. రాష్ట్రానికి రావాల్సిన యూరియా కోటాను తక్షణమే పంపించే విధంగా ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర బిజెపి ప్రజా ప్రతినిధులు ధర్నా చేయాలని డిమాండ్ చేశారు. రైతుల కోసమే తమ ప్రభుత్వం ఉందని గొప్పలు చెప్పుకునే మోడీ ప్రభుత్వం తాము పరిపాలిస్తున్న రాష్ట్రాలకు ఒక విధానం విపక్షాలు పాలిస్తున్న రాష్ట్రాలకు ఒక విధానం అవలంబిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ పనులు ప్రారంభమై వర్షాలు పడుతున్నందున కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర రైతులపై సవితి తల్లి ప్రేమ చూపించకుండా తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన యూరియా వాటాను తక్షణమే పంపిణీ చేయాలని లేని పక్షంలో రైతులను సమీకరించి పోరాటం చేయక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, రైతు సంఘం నాయకులు బీవీ సత్యనారాయణ, రాము, జకరయ్య, రామాచారి, శ్రీను, వెంకటేశ్వర్లు, కొంగర అప్పారావు, బానోత్ రంజిత్, సర్వయ్య, అల్లి వెంకటేశ్వర్లు, కృష్ణ, సత్యనారాయణ, పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఇండో నేపాల్ కరాటే పోటీల్లో పాల్వంచ విద్యార్థికి స్వర్ణపతకం



పాల్వంచ టౌన్, ఆగస్టు 19 - ప్రభాతవార్త:

పాల్వంచ మసీదు రోడ్‌లో ఉన్న ఎయిమ్ లీడ్ స్కూల్ లో చదువుతున్న విద్యార్థి పసులూరి షణ్ముఖ్ 9వ తరగతి విద్యార్థి ఈ నెల 17వ తేదీన హైదరాబాదులో జరిగిన ఇండో నేపాల్ కరాటే అండర్14 విభాగంలో పాల్గొని స్వర్ణ పథకం సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెంటాల నాగభూషణం విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో జరిగిన విద్యార్థి అభినందన సభలో ఆయన మాట్లాడుతూ.... బీహార్, చత్తీస్గఢ్, నేపాల్, ఆంధ్ర ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాలు పాల్గొన్న పోటీల్లో తెలంగాణకు చెందిన లీడ్ పాఠశాల విద్యార్థి పాల్గొని స్వర్ణ పథకం సాధించడం మన రాష్ట్రానికి, మన జిల్లాకి గర్వకారణం అని ఆయన అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించి మన రాష్ట్రానికి దేశానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి తల్లిదండ్రులు గణేష్, జ్యోతి, పాఠశాల హైస్కూల్ ఇన్చార్జ్ సౌజన్య, ఏవో మోహన్ రావు, పాఠశాల సిబ్బంది పాల్గొని విద్యార్థిని అభినందించడం జరిగింది.

## చలో తిరుపతికి తరలి రావాలి...



పాల్వంచ టౌన్, ఆగస్టు 19 - ప్రభాతవార్త:

జగదాంబ సేవాలాల్ బుడియా బాపు గిరిజన సేవా సంఘ్ ఆధ్వర్యంలో చలో తిరుపతి కార్యక్రమానికి తరలి రావాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేఎస్పీ రోడ్ పాల్వంచ శ్రీజగదాంబ తుల్జా భవాని ఆలయంలో వ్యవస్థాపక అధ్యక్షులు రాములు మహారాజ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గణేష్ మహారాజ్ మాట్లాడుతూ.. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం హాథిరాం మహారాజ్ మఠాన్ని కూల్చివేయాలని తీసుకున్న నిర్ణయాన్ని బంజారా జాతి మొత్తం ఖండిస్తుందని తెలియజేశారు, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి జగదాంబ సేవాలాల్ బుడియా బాపు గిరిజన సేవా సంఘ్ కూల్చివేత ఆపాలని వినతి పత్రం ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది కావున మన తెలంగాణ బంజారా జాతి బిడ్డలు మేధావులు అందరూ 23 వ తారీఖున శనివారం నాడు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాధువుల అధ్యక్షులు శంకర్ కాదు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ధరావత్ కృష్ణ నాయక్, రాష్ట్ర కోశాధికారి శంకర్ సాదు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రమేష్ సాదు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలు సాదు, ప్రచార కార్యదర్శి బాలు సాదు, జిల్లా కార్యదర్శి గురు ప్రసాద్ సాదు, గ్రామ్ ఫల్ సాదు, సంపత్ సాదు, భూక్యా దేవ్ సింగ్ నాయక్ శివశక్తులు, నీలామాత, చంద్రకళ మాత తదితరులు పాల్గొన్నారు.

## ఆశాలకు జూలై నెల పారితోషికాలు వెంటనే చెల్లించాలి

### - ఫిక్స్డ్ వేతనం రూ.18 వేలు వెంటనే ఇవ్వాలి

### - తెలంగాణ ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మీ డిమాండ్



ములకలపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త:

ఆశ వర్కర్లకు జులై నెల పారితోషకాలు వెంటనే ఇవ్వాలని తెలంగాణ ఆశా వర్కర్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ ధనలక్ష్మి, సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో మంగపేట ప్రభుత్వ ఆసుపత్రి ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మండల వైద్యాధికారి కళ్యాణ్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూలై నెల పారితోషకాలు ప్రభుత్వం ఆపడంతో ఆశా వర్కర్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఆశలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు నిర్ణయించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న లెప్రసి సర్వే పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆశలకు ఫిక్స్డ్ వేతనం 18 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏఎన్ఎం, జీఎన్ఎమ్ ట్రైనింగ్ తీసుకున్న ఆశలకు డైరెక్ట్ గా ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. మట్టి ఖర్చులు 50 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ఆరు నెలలుగా పెండింగ్లో ఉన్న పిఆర్సి ఏరియాస్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇన్సూరెన్స్ 50 లక్షలు నిర్ణయించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ మండల అధ్యక్షురాలు నల్లి సుజాత, మండల నాయకురాలు కొర్రీ పద్మ, అన్నవరపు శైలజ, కుంజా కుమారి, కోడిమే ఇందిరా, మాలోత్ మాణిక్యమ్మ, తాటి దుర్గా, జ్యోతి, లలిత, మీనా, కళ్యాణి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా వరల్డ్ ఫోటోగ్రఫీ డే వేడుకలు

పాల్వంచ టౌన్, ఆగస్టు 19 - ప్రభాతవార్త:



వరల్డ్ ఫోటోగ్రఫీ డే వేడుకలు స్థానిక అంబేద్కర్ సెంటర్‌లోని భావన స్టూడియోలో జరిగాయి. ఈ సందర్భంగా అసోసియేషన్ సీనియర్ సభ్యులు సుభాని, రాంబ్రహ్మంలు డాగ్యురే చిత్రపటానికి పూల మల వేసి తోటి ఫోటోగ్రాఫర్‌లకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఉపాధ్యక్షులు పాలాది అప్పారావు మాట్లాడుతూ... ఫోటోగ్రఫీకి ప్రత్యేక దినోత్సవం జరపడం వెనుక చారిత్రక నేపథ్యం ఉందని, 1839లో ఫ్రెంచ్ శాస్త్రవేత్తలు లూయిస్ డాగ్యురే, జోసెఫ్ నైస్ఫర్ నీప్స్ కలిసి డాగురె టైప్ అనే ఫోటో తీసే ప్రక్రియను అభివృద్ధి చేశారు. దీనిని ఫ్రెంచ్ ప్రభుత్వం 1839, ఆగస్టు 19న ప్రపంచానికి ఉచితంగా అందించిన సందర్భాన్ని పురస్కరించుకుని అదే తేదీని ప్రపంచ ఫోటోగ్రఫీ దినంగా జరుపుకుంటున్నామన్నారు. ఫోటోగ్రఫీ కేవలం కళ మాత్రమే కాదు, ప్రపంచాన్ని కొత్త కోణంలో చూడటానికి, సంస్కృతిని, ప్రకృతిని, మానవ భావోద్వేగాలను పట్టుకుని వాటిని భవిష్యత్తు తరాల కోసం నిలుపుకునే ఓ అద్భుత మాధ్యమం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ ప్రధాన కారదర్శి నరేష్, కోశాధికారి రఫీ, రామకృష్ణ, కార్తీక్, సురేష్, విద్యాసాగర్, ప్రతాప్, రాజారావు, అజయ్, బాబీ, దుర్గాప్రసాద్, ప్రసాద్, వేణు, సుందర్, రియాజ్, వెంకటేశ్వర్లు, ప్రవీణ్, సుధాకర్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### - జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ నాగరాజశేఖర్

పాల్వంచ టౌన్, ఆగస్టు 19 - ప్రభాతవార్త:

ఆధునిక విద్యను ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని, దానిలో భాగంగానే పిల్లలకు "ఖాన్ అకాడమీ" ద్వారా గణితము, సామాన్య శాస్త్రంలో ఆరు నుండి 9వ తరగతి వరకు విద్యార్థులకు ఆధునిక సాంకేతిక విద్యను అందిస్తుందని జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజు శేఖర్ అన్నారు. జిల్లాలోని గణితము, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు పాల్వంచలోని కేజీబీవీలో జరిగిన ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ... ఈ కార్యక్రమం పిల్లలు ఇంటి వద్ద అభ్యసనని మెరుగుపరచుకోవడానికి ఉపయోగపడడమే కాక విషయ పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవడానికి కూడా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాల ద్వారా పిల్లలు "ఖాన్ అకాడమీ" తరగతులలో ఎలా రిజిస్టర్ చేసుకోవాలి, ఆ తరగతులను ఎలా ఉపయోగించుకోవాలి అనే అంశాలను ఉపాధ్యాయులు పిల్లలకు తెలియజేసి వారిలో ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పట్ల ఆసక్తిని అదేవిధంగా కృష్ణమైన అంశాలను సులభంగా నేర్చుకునే విధానాలను తెలుసుకుంటారు అని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి రిసోర్స్ పర్సనల్ గా నాగుల్ మీరా, హరి ప్రసాద్, సంపత్ కుమార్, శంకర్రావు లు వ్యవహరించారు.



# పాల్వంచలో పెట్రేగిపోతున్న ప్రైవేట్ ఫైనాన్స్ వ్యాపారస్తులు...

- అధిక వడ్డీలతో ప్రజలను దోపిడీ చేస్తున్న ఫైనాన్స్ వ్యాపారులు...
- వడ్డీ చెల్లింపులో ఆలస్యం అయితే రికవరీ ఏజెంట్ల దాడులు
- చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న పోలీసు అధికారులు



**పాల్వంచ టౌన్, ఆగస్టు 19 – ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం పాల్వంచ పట్టణం, పరిసర ప్రాంతాల్లో వడ్డీ వ్యాపారుల ఆగడాలు రోజురోజుకు శృతి మించుతున్నాయి. చిరు వ్యాపారాలు తమ రోజువారి అవసరాల కోసం సులువుగా ఇస్తున్నారని కొంతమంది ప్రైవేట్ ఫైనాన్స్ వ్యాపారులను, ఫైనాన్స్ సంస్థలను ఆశ్రయించి అధిక వడ్డీ బారిన పడుతున్నారు. చిరు వ్యాపారులు ఎండనక, వాననక కష్టపడి సంపాదించిన డబ్బులు మొత్తం వడ్డీలు కట్టడానికే సరిపోవ్వేదని వాపోతున్నారు. పాల్వంచ కేటీపీఎస్, ఇతర ప్రభుత్వ సంస్థల్లో పనిచేసే కొంతమంది ప్రబుద్ధులు వడ్డీ వ్యాపారం పేరుతో పెద్ద ప్రజల రక్తాన్ని పిలుస్తుండటం కొసమెరుపు. పాల్వంచ పట్టణంలో అనేకసార్లు వడ్డీ వ్యాపారస్తుల ఆగడాలు వెలుగులోకి వచ్చినప్పటికీ అటువైపు పోలీస్ అధికారులు కన్నెత్తి చూడకపోవడం వెనక ఉన్న ఆంతర్యం ఏమిటని ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలు రికవరీ ఏజెంట్ అనే పేరుతో ఇష్టాలనుసారంగా తమ వద్ద అప్పు తీసుకున్న వారిపై దాడులకు సైతం తెగబడుతున్నారు. ఇందుకు సంబంధించిన ఘటన ఈరోజు పాల్వంచ పట్టణంలో చోటుచేసుకుంది. పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్‌కి 100 మీటర్ల లోపే ఫైనాన్స్ రికవరీ ఏజెంట్ చేసిన హంగామా ప్రజలను ఆశ్చర్యానికి గురి చేసింది. పోలీస్ స్టేషన్‌కి సమీపంలో ఉన్న ఒక పాన్ షాప్ నడుపుకునే వ్యక్తిపై మంగళవారం ప్రైవేట్ ఫైనాన్స్ రికవరీ ఏజెంట్ చేసిన హంగామా చూస్తుంటే సామాన్య ప్రజలకు రక్షణ ఉందా అని పట్టణ ప్రజలు ఆలోచనలో పడ్డారు. ఫైనాన్స్ తీసుకున్న పాన్ షాప్ ఓనర్ తన తండ్రికి ఇటీవల కాలంలో ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చేరాడని, నేను సరిగా వ్యాపారం చేయలేక మీకు కట్టవలసిన డబ్బులు కట్టలేకపోయానని వివరణ ఇచ్చినా, సంతృప్తి చెందని రికవరీ ఏజెంట్ నీ అంతు చూస్తా, మీ ఇంటి వద్దకు వచ్చి గొడవ చేసి మీ పరువు బజారున పడవేస్తా అంటూ నోటితో చెప్పలేని విధంగా దుర్భాషలాడుతూ బెదిరింపులకు పాల్పడ్డాడు. ఇప్పటికైనా పోలీస్ ఉన్నతాధికారులు ఈ ప్రైవేట్ ఫైనాన్స్ ఆగడాలపై ప్రత్యేక దృష్టి సారించి అధిక వడ్డీ పేరుతో పేద ప్రజల రక్త మాంసాలను పీడిస్తున్నారు. సదరు ప్రైవేట్ ఫైనాన్స్ వ్యాపారులు, ఏజెంట్లపై కఠిన చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.




## యూరియాకి కొరత లేదు

- సొసైటీ చైర్మన్ తుపాకులు యాలగొండ స్వామి
- రైతులు యూరియా అవసరం మేరకే వాడండి

**ప్రభాతవార్త ముదిగొండ, ఆగస్టు 19 :**



ముదిగొండ మండలం రైతులు యూరియా గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి తెలిపారు. ఇప్పటికే సొసైటీకి 603 మెట్రిక్ టన్నుల యూరియా చేరిందని, రాష్ట్ర ప్రభుత్వం యూరియా సరఫరా కోసం కేంద్రంపై నిరంతరం పోరాడుతోందని పేర్కొన్నారు. రైతులు యూరియాను అధికంగా కాకుండా అవసరమైన మేరకు మాత్రమే వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

## మొక్కజొన్న పంటను ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులు....

- కోర్టు పరిధిలో ఉన్న భూముల్లో వ్యవసాయం చేయవద్దని సూచించాం: ఎఫ్ఆర్‌వో శ్రీనివాస్ రావు





**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 19 – ప్రభాతవార్త:**

మండలం లోని అనిశెట్టిపల్లి కూనారం గ్రామం సమీపంలో ఉన్న కొందరు రైతులకు సంబంధించిన 15 ఎకరాల భూముల్లో మొక్కజొన్న పంట సాగు చేస్తున్న రైతుల పొలాల్లో గత రెండు రోజుల క్రితం ఫారెస్ట్ అధికారులు మొక్కజొన్న పంటను ధ్వంసం చేశారు. దీంతో రైతులు తీవ్ర ఆందోళన గురయ్యారు. ఈ వియషమై జిల్లా అటవీ శాఖ అధికారులు ఎఫ్‌డీవో కోటేశ్వరరావు రైతులు కలిసి విన్నవించారు. అయితే ఈ భూములు ఫారెస్ట్ పరిధిలో ఉండడంతోపాటు ఇక్కడ రైతులు ఫారెస్ట్ అధికారులు కోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారం కోర్టు పరిధిలో ఉండడంతో రైతులు గాని, ఫారెస్ట్ అధికారులు గానీ ఈ భూముల్లో ఎలాంటి వ్యవసాయం చేయడం కానీ మొక్కలు నాటడం లాంటి కార్యక్రమాలు చేయకూడదని. కోర్టు పరిధిలో ఉన్నప్పుడు రైతులు ఎలా వ్యవసాయం చేస్తారని ఫారెస్ట్ అధికారులు మొక్కజొన్న పంటను ధ్వంసం చేసినట్టు తెలుస్తుంది. ఈ విషయమై ఎఫ్ఆర్ఓ శ్రీనివాసరావును వివరణ కోరగా... కోర్టు పరిధిలో ఉన్నందున ఎవరు కూడా అక్కడ ఎలాంటి పనులు చేయకూడదనిఅన్నారు. ఆ భూములు పూర్తిగా ఫారెస్ట్ పరిధిలో ఉందని వివరించారు.

## షీటీం, ఏహెచ్‌టీయూపై అవగాహన సదస్సు

**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 19 – ప్రభాతవార్త:**




కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకి కొత్తగూడెంలో ఉన్నటువంటి సింగరేణి స్కూల్‌లో డ్రగ్స్ వలన కలిగే నష్టాలు, పోక్సో చట్టంపై, మహిళలపై, పిల్లలపై జరిగే నేరాలపై , అవగాహన కల్పించి వాటిని నివారించడంలో షీ టీమ్, ఏహెచ్‌టీయూ పోలీస్, భరోసా, చైల్డ్ లైన్ పాత్రని తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమలో షీటీం, ఏహెచ్‌టీయూ ఎస్సై రమాదేవి మాట్లాడుతూ... డ్రగ్స్ వినియోగించిన, కొన్నా, అమ్మినా, తీసుకోమని ప్రోత్సహించిన, రవాణా చేసిన వారిపైన కఠిన చర్యలు తీస్కుంటామని, మహిళలని, పిల్లలని ఎవరైనా ఏ విదంగా అయినా ఇబ్బంది పెట్టినా షీ టీమ్‌ని నిర్భయంగా సంప్రదించాలని కోరారు, బాధితుల వివరాలు పూర్తిగా గొప్యంగా ఉంచబడును అని తెలిపారు. 18 సంవత్సరాలు నిండని పిల్లలపై ఏదైనా ఆగాత్యానికి పాల్పడితే పోక్సో చట్టం ద్వారా కఠినమైన చర్యలు తీస్కుంటామని తెలిపారు మహిళలు, పిల్లలు కంప్లైంట్ ఇవ్వాలనుకుంటే కొత్తగూడెం షీ టీమ్ ఫోన్ నంబర్ 8712682131కి కాల్ చేయగలరు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్, టీచర్స్, షీ టీమ్ ఏఎస్సై నాగయ్య, స్టూడెంట్స్ పాల్గొన్నారు.



## రైతులకు సరిపోను యూరియా అందుబాటులో ఉంది...

- రైతులను ఎవరు ఇల్లల్లో నిలవ పెట్టరాదు...



**చింతకాని ప్రభాతవార్త ఆగస్టు 19:**

రైతులకు సరిపోను యూరియా అందుబాటులో ఉందని ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని మధి సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయ్ చంద్ర తెలిపారు గారు మండలంలోని చింతకాని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంగళవారం తనిఖీ చేశారు ఈ సందర్భంలో గోదాములో ఉన్న ఎరువులు స్టాక్ రిజిస్టర్లు బిల్లు బుక్కులు స్టాక్ బోర్డులు, పీవోష్ మిషన్ లో ఉన్న స్టాకును పరిశీలించరు మండలంలో యూరియా కొరత లేదని రైతులకు ప్రస్తుతం పంటలకు సరిపడా మోతాదు మాత్రమే యూరియా వాడుకోవాలని, యూరియా దొరకదని అపోహలో పెంచుకొని ఉపయోగించకుండా ఇళ్లల్లో దాచిపెట్టుకో రాదని సూచించారు దీని వలన ప్రస్తుతం అవసరం ఉన్న రైతులకు ఇబ్బంది కలిగే అవకాశం ఉంటుందని తెలిపినారు అవసరానికి మించి యూరియా కట్టలను తీసుకొని ఇళ్లలో నిలువ పెట్టరాదని కోరరు సరిపడా యూరియా వస్తుందని దిగుమతి వస్తుందని అన్నారు అదేవిధంగా నానో యూరియా వలన కలుగు ఉపయోగాలను గురించి రైతులకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోములపల్లి మానస ,సొసైటీ చైర్మన్ కొండపల్లి శేఖర్ రెడ్డి సీఈఓ శ్రీనివాసరావు రైతులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో నిరసన

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 19 – ప్రభాతవార్త:**

ఆశ వర్కర్ల జులై నెల ఇన్సెంటివ్ విడుదల చేయాలని సిఐటియు జిల్లా నాయకులు లిక్కి బాలరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జులై నెల పెండింగ్ ఇన్సెంటివ్ విడుదల చేయాలని స్థానిక ప్రభుత్వ హాస్పిటల్లో గల పిపి యూనిట్ ముందు ఆశ వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు అనంతరం మెడికల్ ఆఫీసర్ రిషితకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు లిక్కి బాలరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు నేటికి జూలై నెల పారితోషికాలు రాలేదనీ,పారితోషికాలు రాకపోవడంతో ఆశా వర్కర్లు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారనీ ఆవేధన వ్యక్తం చేశారు. గతంలో ఆశా వర్కర్ల పారితోషికాలను ప్రతి నెల ముగింపు 30వ తేదీలోపు చెల్లించేవారనీ,కానీ ఇప్పుడు ఆశా వర్కర్లకు పారితోషికాలు గతంలో చెల్లించినట్లు సకాలంలో రావడం లేదనీ ఆరోపించారు. దీంతో ఆశా వర్కర్లు అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందనీ అన్నారు. జూలై నెల పారితోషికాలు వెంటనే చెల్లించాలని,ఆగస్టు నెల పారితోషికాలు సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లు ఫిక్సిడ్ వేతనం పద్దెనిమిది వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సార్వత్రిక సమ్మె సందర్భంగా ప్రభుత్వం పెంచిన పదిహేను వందల ఇన్సెంటివ్ కలిపి జూలై నెల పారితోషికం వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ టౌన్ అధ్యక్షురాలు గంగ, లత, దేవి, సుశీల, లలిత, ప్రశాంతి, భాగ్య, శిరీష, నాగమణి, ప్రమీల, శారద, సుజాత, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఆకస్మికంగా పర్యటించిన సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ

- తాసిల్దార్ కార్యాలయంలో పలు రికార్డుల పరిశీలన
- కస్తూరిబా పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సబ్జెక్టు బోధన
- మండలంలో తరచూ పర్యటిస్తా
- సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ





**బూర్గంపహాడ్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ మండలంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ మంగళవారం ఆకస్మికంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా తొలుత మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. భూ భారతి నిర్వహణ తీరును తాసిల్దార్ కే.ఆర్. కే. ప్రసాద్ ను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయానికి వచ్చే రైతులకు, విద్యార్థులకు అవసరమైన సర్టిఫికెట్లు సకాలంలో అందజేస్తున్నారా ,లేదా ..? అని అడిగి తెలుసుకున్నారు. కార్యాలయానికి అవసరం నిమిత్తం వచ్చే ప్రతి ఒక్కరికి సకాలంలో సర్టిఫికెట్లు అందించాలని ఎవరిని ఇబ్బంది పెట్టొద్దని సూచించారు. అనంతరం కస్తూరిబా బాలికల పాఠశాల ను ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలోని విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు... వారికి భోజన సదుపాయం, వసతి సదుపాయం, అందే తీరుపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు మాథ్స్ సబ్జెక్టును సుమారు అరగంట పాటు బోధించారు. వారి నుంచి ప్రశ్నావళి జవాబులను ప్రతిభ ను గుర్తించే విధంగా ఉపాధ్యాయుడి గా బోధించారు. వారికి సబ్జెక్టులోని మెళకువలను ,అభ్యంతరాలను సవివరంగా వివరించారు. విద్యార్థులు సంతృప్తి చెందారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణ పరిసరాలను పరిశీలించారు. ఎల్లప్పుడు పరిశుభ్ర వాతావరణం సౌకర్యాలు కల్పించాలని పాఠశాల ప్రిన్సిపాల్ సుశీలకు సూచించారు. తాను తరచు పాఠశాలను సందర్శస్తానని విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తూ, కంప్యూటర్ ఎడ్యుకేషన్ విద్యార్థినిలకు ఎంతో అవసరం అని పాఠశాల వేళల్లో కంప్యూటర్లు విద్యార్థునిలు కి అందుబాటులో ఉంచాలని కంప్యూటర్ విద్య ప్రత్యేకంగా బోధించాలని ఆదేశించారు. మెరుగైన వసతి సౌకర్యాలు ,భోజన సదుపాయాలు కల్పించే విషయంలో ఎక్కడా రాజీ పడొద్దు అని సూచించారు. మెరుగైన వసతి, భోజన, పరిసరాల పరిశుభ్రత వంటి సౌకర్యాలలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, కస్తూరిబా పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి మండల పర్యటన వాయిదా...

- బోసి బోయిన సభ ప్రాంగణం
- అడ్రస్ లేని అధికారులు

చంద్రుగొండ ప్రభాతవార్త :



ఈనెల 21న మండలంలో జరుగనున్న ముఖ్యమంత్రి పర్యటన వాయిదా పడినట్లు మంగళవారం మధ్యాహ్నం అధికారికంగా ప్రకటించడంతో అప్పటివరకు హడావుడిగా అధికారుల సమక్షంలో పనులను చేయించుచున్న అధికారులు కనుచూపుమేర అడ్రస్ లేకుండా సభ ప్రాంగణం నుండి ఎవరి కార్లలో వారే అక్కడి నుండి పరార్ కావడంతో సభా ప్రాంగణంలో పనిచేస్తున్న కూలీల కు ఏమి జరుగుతుందో తెలియదు అప్పటివరకు పరుగులు పెట్టి యంత్రాలతో పనులు చేపడుతున్న యంత్రాలు సైతం పక్కకి చేరాయి దీంతో అధికారికంగా ప్రకటన వెలువడింది ఈనెల 21న ఉపరాష్ట్రపతి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు హత్యవసరంగా ఢిల్లీ వెళ్తున్న కారణంగా ముఖ్యమంత్రి పర్యటన ఈనెల 21న జరుగనున్న సీఎం బహిరంగ సభ ను తాత్కాలికంగా వాయిదా పడినట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు దీంతో సభ ఏర్పాట్లు వచ్చిన వలస కూలీలు నిరుత్సాహంతో గుంపులు గుంపులుగా ఎక్కడ వారు అక్కడే కూర్చుని ఏమి చేయాలో అర్థం కాక వందలమంది వలస కూలీలు పనులు నిలిపివేయడంతో సభా ప్రాంగణం అంతా బోసిపోయింది.

# " వార్త ఏఫెక్ట్ "

- తమాషాగా ఉద్యోగం చేస్తే ఉపేక్షించేది లేదు..
- ఒళ్ళు దగ్గర పెట్టుకొని వైద్య సేవలు అందించాలి...
- బాధ్యతగా ప్రజల పట్ల శ్రద్ధ వహించాలి
- నివేదికన ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకెళ్తా...
- పల్లె దావఖానా పరిశీలనలో వైద్యాధికారి అల్తాఫ్ హెచ్చరిక..





**చింతకాని ప్రభాతవార్త :** ఆగస్టు 19 తమాషాగా ఉద్యోగం చేస్తే ఉపేక్షించేది లేదని చర్యలు తీసుకోవడం జరుగుతుందని చింతకాని వైద్యధికారి ఎండి అల్తాఫ్ హెచ్చరించారు మండల పరిధిలోని తిమ్మినేనిపాలెం పల్లె దవాఖానాలో వార్త జాతీయ దినపత్రికలో ఈ నెల 19వ తేదీన "పల్లె దావఖానా ..?త్రాగుబోతుల అడ్డానా..? అనే వార్త కథనం ప్రచురించిన నాంగతి తెలిసిందే దీంతో స్పందించిన వైద్యధికారులు పల్లె దావఖానన్ని మంగళవారం పరిశీలించారు ఈ సందర్భంలో అల్తాఫ్ మాట్లాడుతూ ఒళ్ళు దగ్గర పెట్టుకొని పల్లెల్లో వైద్య సేవలు అందించాలని ఆడుతూ పాడుతూ నిర్లక్ష్యంగా ఉద్యోగానికి వస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు అంతే కాకుండా బాధ్యతగా పల్లెల్లో ప్రజలపట్ల శ్రద్ధ వహించాలన్నారు సమయాన్ని పాటిస్తూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఇంటింటికి తిరిగి ప్రజల ఆరోగ్య స్థితిగతులు తెలుసుకోవాలన్నారు అనంతరం సిబ్బందితో నివేదిక తీసుకున్నారు మీ నిర్లక్ష్య వైఖరి నివేదికను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తదుపరిచర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.

# బీటలు బారిన కోట్లతో నిర్మించిన రోడ్డు

- రహదారి నిర్మాణానికి చెరువు మట్టి, పొలాల మట్టి వాడిన వైనం
- కనీసం పదేళ్లయిన ఉండాల్సిన రోడ్లు 10 నెలలకే కుంగుబాటు
- నాగులవంచ - చింతకాని రహదారి దుస్థితి
- నిర్మాణం సమయంలో పర్యవేక్షణ లేని అధికార యంత్రాంగం
- అధికార పార్టీకి అపవాదు విషాద విమర్శలు చేస్తున్న ప్రజలు ప్రతిపక్షాలు



**చింతకాని ప్రభాతవార్త ఆగస్టు 19:** రాజుల సొమ్ము రాళ్లపాలైనట్లు ప్రభుత్వ సొమ్ము కాంట్రాక్టర్ల పాలవుతుందనటంలో సందేహం లేదనిపిస్తుంది మండలంలో ఇటీవల వేసిన రహదారుల పరిస్థితి...డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రాష్ట్రంలో ప్రభుత్వపరంగా ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ తన నియోజకవర్గంలో పల్లెల్లో రహదారులన్నింటినీ అభివృద్ధి చేయాలనే సంకల్పంతో కోట్ల రూపాయలను ఈ నియోజకవర్గంతో పాటు ప్రత్యేకించి చింతకాని మండలంలో కొన్ని వందల కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిన సంగతి తెలిసిందే.. దీనిని అదునుగా భావించిన కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలకు తిలోదకాలు ఇస్తూ కోట్ల రూపాయల తో చేపడుతున్న అభివృద్ధి పనులను మమ అనేలా చేస్తూ జేబులు నింపుకుంటున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కోట్ల రూపాయలతో చేపడుతున్న రోడ్లు పది కాలాలపాటు ప్రజలకు ఉపయోగపడేలా చేపట్టాలని లక్ష్యానికి భిన్నంగా కాంట్రాక్టర్లు నాసిరకంగా రోడ్ల నిర్మాణం చేపట్టి పట్టుమని నెలల కాలం కూడా ఉపయోగపడనీ విధంగా రహదారులను నిర్మించడంతో గత బిఆర్ఎస్ పాలనలో ప్రతిపక్ష పార్టీగా చేసిన విమర్శలు ప్రస్తుతం అధికార పార్టీగా ఉన్న కాంగ్రెస్ పార్టీ పై ఏది చూపెట్టేలా మారడంతో కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం గా కొనసాగుతున్న వ్యవహార పోకడలు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు అపకీర్తి తెచ్చే విధంగా మారాయి అన్న విమర్శలు రాజకీయ పార్టీలు చేయడం గమనార్హం. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని నాగులవంచ గ్రామ శివారులో నుంచి వయ తుమ్మలమ్మ చెరువు కట్ట నుండి చింతకాని వెళ్లేందుకు రహదారి నిర్మాణానికి పంచాయితీ రాజ్ శాఖ నుండి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రూ. 5 కోట్ల 40 లక్షల రూపాయలను మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ఇలా మంజూరైన కోట్ల రూపాయలను కాంట్రాక్టర్లు కొల్లగొడుతున్నారనేది రహదారి నాణ్యత లోపం తో స్పష్టంగా కనిపిస్తుంది. పనులలో నాణ్యత లేక కనీసం నాణ్యత ప్రమాణాలు పాటించకపోగా తూతూ మంత్రంగా మసిబూసి మారేడుకాయ చేసి చేతులు దులుపుకున్న పరిస్థితి లేకపోలేదనీ పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. రోడ్ల నిర్మాణం చేపట్టిన తర్వాత రోడ్ల ఇరువైపుల చుట్టుపక్కల రైతుల పొలాల్లో సుమారు 6 అడుగుల పైగా కందకాలు పెట్టి ఆ మట్టిని రోడ్డు కు పోయడం జరిగిందని అంతేకాకుండా తుమ్మలమ్మ చెరువు మట్టిని సైతం ఈ రోడ్డు నిర్మాణానికి ఉపయోగించుట ఏంటని పదికాలాలపాటు ఉండాల్సిన రహదారులు ఇలా నిర్మించడం ఏంటని రైతులు ఆవేదన పూర్వక విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. తద్వారా రైతులు పొలాల్లోకి వెళ్లాలన్న గాని తీవ్ర ఇబ్బందులు గురవుతున్నామని రైతులు మండిపడుతున్నారు. ఈ క్రమంలో రైతులు వేసుకున్నటువంటి పంట పొలాలలో పైపులు పగిలిపోయిన ఇబ్బందులు గురవుతున్న గాని సదరు కాంట్రాక్టర్ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు అని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు రోడ్డు నిర్మాణానికి గ్రావెల్,మట్టి తోలాలి కానీ ఇందుకు భిన్నంగా తుమ్మలమ్మ చెరువు నుంచి చెరువు మట్టి సొడుమట్టి తోలటం తద్వారా రోడ్లు పూర్తిగా కుంగిపోయి ఉన్నాయని వారు తెలిపారు. అట్టి రోడ్లన్నీ కూడా నాసిరకంగా తయారై వర్షానికి పగుల్ల రూపంలో నెర్రలుబారడం పట్టుమని పది కాలాలపాటు ఉండవలసిన రహదారులు 10 నెలల్లోనే అసలు బాగోతం బట్టబయలైందని స్థానికులు విమర్శలు చేస్తుండడం గమనార్హం. ఇంత జరుగుతున్నా కళ్ళు ఉండి కళ్ళు లేని కబోదుల వలె పర్యవేక్షించాల్సిన అధికార యంత్రాంగం తొంగి కూడా చూడని దుస్థితి నెలకొందని వారు అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఉన్నత అధికారులు స్పందించి ఈ రహదారి నిర్మాణంలో జరిగిన అవినీతిని ఎండగట్టి నాణ్యమైన రహదారి నిర్మించాలని ప్రజలు పలువురు రాజకీయ పార్టీల నాయకులు కోరుతున్నారు.

# 24, 25న బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

- తల సేమియా బాధితులకు ఆసరాగా రక్తదాన శిబిరం
- దేశవ్యాప్తంగా లక్ష యూనిట్ల సేకరణకు శిబిరాల ఏర్పాటు
- విలేకరుల సమావేశంలో బ్రహ్మకుమారి అరుణ

**ఖమ్మం ఆగస్టు 19, ప్రభాతవార్త :**

తల సేమియా బాధితులకు అండగా నిలిచేందుకు తమ వంతు కర్తవ్యంగా ఈనెల 24, 25న ఖమ్మంలో బ్రహ్మకుమారి సంస్థ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు రాజయోగిని బ్రహ్మకుమారి అధిపతి ఖమ్మం ఇన్చార్జి బి. కె. అరుణ తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బ్రహ్మకుమారి అరుణ మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామని, లక్ష యూనిట్ల రక్తాన్ని సేకరించి ఆపదలో ఉన్న బాధితులకు వినియోగించేలా మానవ సేవయే మాధవ సేవగా భావించి, తమ వంతు కర్తవ్యం గా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఖమ్మంలోని కస్బా బజార్ రామాలయం టెంపుల్, కె ఎల్ ఎమ్ షోరూం సమీపంలో ఉన్న బ్రహ్మకుమారి సంస్థ కార్యాలయంలో ఈనెల 24, 25న మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.




సేకరించిన రక్తాన్ని తల సేమియా బాధితులకు, అదేవిధంగా ఆపదలో ఉన్న పేషెంట్లకు ఉపయోగపడే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. రక్తదానం చేసే దాతలకు ఈ సందర్భంగా సర్టిఫికెట్లు అందించటం జరుగుతుందన్నారు. మానవత దృక్పథంతో చేసే ఈ సామాజిక కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేసే విధంగా రక్తాన్ని దానం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బ్రహ్మకుమారి గీత, బ్రహ్మకుమారి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# కోడిగుడ్ల సరఫరా ఈటెండర్లు ఓపెన్ చేసిన అదనపు కలెక్టర్

**ఖమ్మం, ఆగస్టు 19, ప్రభాతవార్త :**

ఖమ్మం జిల్లాలో మధ్యాహ్న భోజనం మినహాయించి అన్ని గురుకుల విద్యాసంస్థలు (బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనారిటీ), అంగన్వాడీ కేంద్రాలకు కోడిగుడ్ల సరఫరా కోసం ఆహ్వానించిన టెండర్ లలో 3 ఈటెండర్లు దాఖలు అయ్యాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, మంగళవారం కోడిగుడ్ల సరఫరా ఈ టెండర్లను ఓపెన్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ..అన్ని గురుకుల విద్యాసంస్థలు, అంగన్వాడీ కేంద్రాలకు రెగ్యులర్ గా కోడిగుడ్ల సరఫరా చేసేందుకు ఏజెన్సీల నుంచి టెండర్లు ఆహ్వానించామని, నితిషా పౌల్ట్రీ ఫార్మ్స్, వెంకట్రామ పౌల్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, పి.వి.ఎస్.ఎస్. పౌల్ట్రీ లిమిటెడ్ అను మూడు సంస్థల నుంచి ఈ టెండర్లు దాఖలు అయ్యాయని అన్నారు. ఆన్ లైన్ లో నమోదు చేసిన ఈ టెండర్లలో ఒక కోడిగుడ్డుకు వెంకట్రామ పౌల్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ 5.99 రూపాయలు, నితిషా పౌల్ట్రీ ఫార్మ్స్ 6.27 రూపాయలు, పి.వి.ఎస్.ఎస్. పౌల్ట్రీ లిమిటెడ్ 6.66 రూపాయలకు కోట్ చేస్తూ ఈ టెండర్లు వేశారు. నిబంధనలను పాటిస్తూ, తక్కువ ధరకు కోడి గుడ్లు సరఫరా చేసే వారికి



టెండర్ అందించడం జరుగుతుందని అన్నారు. అనంతరం టెండర్ సంబంధించి సరఫరాదారులకు ఉన్న సందేహాలను అదనపు కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, జిల్లా బిసి అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి డా. బి. పురందర్, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్. విజయలక్ష్మీ, జిల్లా విద్యాశాఖ అధికారిణి కే. నాగ పద్మజ, జిల్లా సంక్షేమ అధికారి కే. రాంగోపాల్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం బహిరంగ సభ ప్రాంగణముకు అడ్డుగా ఉన్న భారీ వృక్షాలను తొలగించిన అధికారులు

- అనవసరంగా చెట్లను తొలగించద్దని ముందే ఆదేశించిన మంత్రి పొంగిలేటి
- అధికారుల అతి ఉత్సాహం భారీ వృక్షాలు నేలమట్టం

**చంద్రుగొండ ప్రభాతవార్త :**

ఈనెల 21న సీఎం ప్రోగ్రాం జరుగుతుందో లేదో తెలియదు కానీ ఆ వంకతో అధికారులు మాత్రం అతి ఉత్సాహంతో భారీ వృక్షాలను ప్రోక్లైన్ తో తొలగిస్తున్నారు ఈనెల 21న బెండలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశానికి ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా అధికారులు ఏర్పాట్లలో అసలు వారు ఏమి చేస్తున్నారు తెలియని పరిస్థితుల్లో ఉన్న అధికారులు అవసరము ఉన్నా.... లేకున్నా ...... పై అధికారుల మెప్పు కోసమో లేక అధికార పార్టీ నాయకు ల మెప్పు తెలియదు కానీ చెట్ల కొమ్మలు తొలగిస్తే సరిపోయే చెట్లను సైతం క్షణాలలో భారీ యంత్రాలతో తొలగించి వేస్తున్నారు తీర ఆరా తీయగా సీఎం సభా ప్రాంగణం అంతా జాతీయ రోడ్డుకు కనిపించేలా ఉండే అందుకే ఆ భారీ వృక్షాలను తొలగించినట్లు తెలుస్తుంది సభా ప్రాంగణం కనిపించేలా ఉండేందుకు వారి ఆలోచన మంచిదే కానీ,... అయినా రాష్ట్ర ప్రభుత్వం



ప్రతి సంవత్సరం కోట్ల రూపాయలు ఖర్చు చేసి మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతుంటే మూడు పదుల సంవత్సరాలు కలిగిన చెట్లను సైతం మూడు నిమిషాల్లోనే మన అధికారులు తొలగించేశారు అదే చెట్లను నాటి పెంచాలంటే సంవత్సరాలు పడుతుంది కావున అధికారులు కూడా ఆచితూచి పనులు చేయించి ఉంటే బాగుంటుంది అని మండల ప్రజలు కోరుచున్నారు అయినా సోమవారం రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మీడియా సాక్షిగా బహిరంగంగానే అనవసరంగా చెట్లను తొలగించ వద్దని అధికారుల సమీక్ష సమావేశంలో అధికారులను ఆదేశించిన.... మంత్రి ఆదేశాలు తుంగలో తొక్కి చేయొద్దన పనిని చేసి వార్తల్లోకి మన అధికారులు ఎక్కారు... ఇకపోతే ఈ నెల 21న జరుగునున్న సీఎం బహిరంగ సభ వాయిదా పడింది..... విషయం తెలిసిందే మళ్లీ ఎప్పుడు జరుగుతాదో ... జరగదో ఒకవేళ జరిగితే ఎక్కడో తెలియదు కానీ ఆ వంకతో భారీ వృక్షాలను తొలగించడం చూస్తే ఇది ముమ్మాటికి అధికారులు అతి ఉత్సాహంతోనే చెట్లను తొలగించినట్లు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు

# గణేష్ టెంపుల్‌లో నవరాత్రి ఏర్పాట్లపై సమావేశం...

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 19 - ప్రభాతవార్త:**

కొత్తగూడెం పట్టణంలో శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి దేవస్థానము నందు ఈ నెల 27 నుంచి వచ్చేనెల 6వ తేదీ వరకు జరుగు గణపతి నవరాత్ర బ్రహ్మోత్సవముల సందర్భముగా మంగళవారం దేవస్థానంలో సమావేశము ఏర్పాటు చేయడం జరిగినది. ఆలయ ఈవో రజినికుమారి ఆధ్వర్యంలో మాట్లాడుతూ... ఉత్సవాల కొరకు జరుగుతున్న ఏర్పాట్లు, కార్యక్రమములు, వివిధ అంశముల గురించి చర్చించడం జరిగినది. దాతలు, భక్తులు, మీడియా నుండి తగు సలహా సూచనలు తీసుకొనడం జరిగినది. ఇట్టి సమావేశములో అధిక సంఖ్యలో మహిళా భక్తులు, దాతలు పాల్గొన్నారు.




# 18వ డివిజన్లో డ్రైనేజీ పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య

**ఖమ్మం కార్పొరేషన్ ఆగస్టు 19 ప్రభాతవార్త:**



ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య మంగళవారం 18వ డివిజన్ పరిధిలో ఇటీవల నిర్మాణం పూర్తి చేసిన డ్రైనేజీలను పరిశీలించారు. ఈ సందర్శనలో కమిషనర్ డ్రైనేజీ పనుల నాణ్యత, వంటి అంశాలను సమీక్షించారు. ప్రజలకు మాన్సూన్ సమయంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండే విధంగా డ్రైనేజీ వ్యవస్థను బలపరచడమే ముఖ్య ఉద్దేశమని కమిషనర్ తెలిపారు. వర్షాకాలంలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా, దుర్వాసన రాకుండా, నీరు సకాలంలో బయటకు వెళ్లే విధంగా పనులు నాణ్యతతో పూర్తి చేశామని ఇంజనీరింగ్ అధికారులకు తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

- ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ ఉస్మాన్ షరీఫ్

**రఘునాథపాలెం ఆగస్టు 19 ప్రభాతవార్త:**

రఘునాథపాలెం మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ డే అసోసియేషన్ ఆధ్వర్యంలో బల్లేపల్లి మదర్ తెరిసా ఆశ్రమం నందు 186 ప్రపంచ ఫోటోగ్రఫీ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో యూనియన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ,పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ సిఐ ఉస్మాన్ షరీఫ్ఖ్, సో ఫైన్ ల్యాబ్ నరసింహారావు రఘునాథపాలెం మండల అధ్యక్షులు భూక్యా భాష ప్రధాన కార్యదర్శి ఎస్కె యాసిన్ ట్రెజరర్ మంగీలాల్ మాజీ అధ్యక్షులు భూక్యా బాలాజీ మాజీ ట్రెజరర్ చిట్టిబాబు, కేలోత్ రామకృష్ణ వైస్ ప్రెసిడెంట్ జగదీష్ గౌరవ అధ్యక్షులు జూకంటి భద్రాచరి గౌరవ సలహాదారులు సచ్చు వీరబాబు ఫోటోగ్రఫీ కుటుంబ భరోసా ఇన్చార్జి హనుమంతరావు కన్వీనర్ పెంట్యాల రాంబాబు జాయింట్ సెక్రెటరీ మాలోత్ రవి కుమార్ భూక్య గణేష్ బానోత్ పుల్లసింగ్ భూక్యా విజయ్ శ్రీనివాస్,శీను తదితరులు పాల్గొన్నారు..



## ఆర్ అండ్ బి శాఖ హెచ్చరిక

**- దుకాణదారులకు నోటీసులు**

**- రహదారికి తాత్కాలిక మరమత్తులు**



**అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 19:**

మణుగూరు నుండి కొత్తగూడెం వెళ్ళే ప్రధాన రహదారి వెంట మొండికుంట గ్రామంలో ఉన్న షాపుల యజమానులకు ఆర్ అండ్ బి శాఖ మణుగూరు డివిజన్ ఉప కార్యనిర్వహణ ఇంజనీర్ జి.సతీశ్ ఆదేశాల మేరకు అధికారులు నోటీస్ లు ఇచ్చారు.ప్రధాన రహదారి వెంట ఉన్న డ్రైనేజీ దాటి కొందరు దుకాణ దారులు వెలుపల వ్యాపారాలు నిర్వహిస్తున్నారని,ఇందువలన డ్రైనేజీ ఔట్ లెట్లు మూసుకు పోయి వర్షపు నీళ్లు డ్రైనేజీ లోకి వెళ్లకుండా రోడ్డుపై పారుతున్నాయని,ఇందువలన రోడ్లు దెబ్బతింటున్నాయని,వారం రోజుల లోపు డ్రైనేజీ వెలుపల ఉన్న దుకాణ దారులు ఖాళీ చెయ్యాలని లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నోటీసులు ఇచ్చారు.అలాగే ఇటీవల భారీ వర్షాలకు నీళ్ల నిలిచి రహదారి ధ్వంసమై భారీ గుంతలు పడటంతో ప్రమాదాలు జరుగకుండా వుండటానికి వాటిని గ్రావెల్ తో నింపి తాత్కాలిక మరమత్తులు చేశారు.ఈ కార్యక్రమం లో ఆర్ అండ్ బి వర్క్ ఇన్ స్పెక్టర్ జే.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**పినపాక, ప్రభాతవార్త, ఆగస్టు 19:**

186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఫోటోగ్రాఫర్ల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పినపాక,కరకగూడెం మండలాలలో ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు సిరిశెట్టి కమలాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కీసర సుధాకర్ రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు సారయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లా అధ్యక్షులు కీసర సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఫోటోగ్రఫీ కేవలం కళ మాత్రమే కాకుండా సమాజాన్ని మలచగల శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు."ఒక ఫోటో వెయ్యి పదాలకు సమానం" అనే నానుడిని గుర్తుచేస్తూ చరిత్రను సజీవంగా నిలువడంలో ఫోటోగ్రఫీ అసాధారణమైన పాత్ర పోషిస్తోందని అన్నారు. సమాజంలోని సమస్యలను వెలుగులోకి తేవడంలో, సాంస్క ృతిక సంపదను భావితరాలకు అందించడంలో ఫోటోగ్రఫీ ప్రాధాన్యం ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. అదేవిధంగా జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను సభ్యులకు వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు గుమ్మడి వెల్లి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి వాగబోయిన సాంబశివరావు, కోశాధికారి, గాంధర్ల సతీష్, ఫోటో గ్రాఫర్ లు గుండు వెంకట నారాయణ,రంజిత్, సుధాకర్, విష్ణు, రాజేందర్,సాయి, వెంకట్,దిలీప్, మోహన్త్, ఫోటో గ్రాఫర్ లు పాల్గొన్నారు.

## ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 19 :**

మణుగూరు పట్టణంలో మంగళవారం మణుగూరు ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 186వ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.తొలుత ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం మణుగూరు మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వన్నం కృష్ణమోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఫోటో గ్రాఫర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలన్నారు. ఫోటోగ్రాఫర్లకి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, అదేవిధంగా రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, ఫోటోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- ఏజెన్సీప్రాంత అభివృద్ధిపైనే సీఎం ప్రత్యేక దృష్టి**

**- మహిళలకు అత్యంత ప్రాధాన్యత**

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 19 :**

అన్ని వర్గాల సంక్షేమమే ప్రజా ప్రజా ప్రభుత్వ ధ్యేయమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఎమ్మెల్యే కార్యాలయం ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిపైనే ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు. భద్రాచలం ఏజెన్సీలోనే ఇందిరమ్మ ఇళ్ల పథకంను ప్రారంభించారని. అదేవిధంగా ఏజెన్సీలోనే ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలను ప్రారంభించనున్నారు. ప్రజా ప్రభుత్వ ఆధ్వర్యంలో 20 నెలల్లో రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకెళ్తుందన్నారు. మునుపెన్నడూ లేని రాష్ట్ర ప్రభుత్వం అద్భుతమైన పథకాలు ప్రవేశపెట్టి అమలుకు చర్యలు తీసుకుంటుందన్నారు. ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల విద్యుత్, రైతు భరోసా, రుణమాఫీ, కొత్తరేషన్ కార్డులు, ఇందిరమ్మఇళ్ల వంటి పథకాల అమలుతో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. అన్నింటా రాష్ట్ర ప్రభుత్వ మహిళలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. పినపాక నియోజకరవ్వంలోని ఏడు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టినట్లు త్వరలోనే గృహప్రవేశాలు ఉంటాయన్నారు. పేదల సొంత ఇంటి కల నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి త్వరలోనే పర్యటించనున్నారని ఈ పర్యటనలో భాగంగా ఏజెన్సీ ప్రాంతంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు గృహప్రవేశాలు ప్రారంభించనున్నారని ఆయన తెలిపారు.

## తప్పని సరిగా రైతునేస్తంకు రైతులు హాజరుకావాలి

**- జిల్లా వ్యవసాయ అధికారి వి.బాబురావు**



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 19 :**

తప్పని సరిగా రైతులు అందరూ రైతు నేస్తం కార్యక్రమానికి హాజరుకావాలని జిల్లా వ్యవసాయ అధికారి వి. బాబురావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామం రైతువేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రైతులకు శాస్త్రవేతలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నేరుగా రైతులతో మాట్లాడి పంటలపై సూచనలు, సలహాలు ఇస్తారని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం మండలంలోని తిర్లాపురం గ్రామంలో వరి, పత్తి, కూరగాయల పంటలను పరిశీలించి రైతులకు తెగుళ్ల నివారణపై రైతులకు సమగ్రంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ తాతారావు, ఏవోలు రాహుల్‌రెడ్డి, ఛటర్జీ, సాయికృష్ణ, ఏఈవోలు కొమరం లక్ష్మణ్‌రావు, హారిక, కేవీకే ప్రాజెక్టు కోఆర్డినేటర్ భరత్, శివ, హరిశ్చంద్ర తదితరులు పాల్గొన్నారు.




## ఖరీఫ్ సాగు గట్టెక్కినట్లే

**- భారీ వర్షాలతో నిండుతున్న చెరువులు**

**- చివరి దశలో వరినాట్లు**

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 19:**





గత వారం పదిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని చెరువులు కుంటల్లోకి నీళ్లు చేరాయి.ఈ నీటితో వానాకాలం పంటలు పండుతాయని పంటకు సరిపోయేలా నీళ్లు చెరువులకు చేరాయని ఆయకట్టు రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల కురుస్తున్న వర్షాలతో వరినాట్లు చివరిదశకు చేరుకున్నాయి.అశ్వాపురం మండలంలో ప్రధానంగా కాకతీయుల కాలం నాటి సుప్రసిద్ధ తుమ్మల చెరువు,తీగల చెరువు,ఎర్రబొక్కల చెరువు,చింతల చెరువు వంటి ప్రధానమైన సాగునీటి వనరులు గల చెరువులు ఉన్నాయి,వీటికి తోడు లిఫ్టులు,చెక్ డ్యామ్ లు,నిల్వ సామర్థ్యం కొద్దిగా గల చెరువులు కుంటలు ఉన్నాయి. వీటి ఆయకట్టు ప్రభుత్వ లెక్కల ప్రకారం అధికారికంగా 7,634 ఎకరాలుగా ఉంది,అనధికారికంగా ఇంకో రెండు వేల ఎకరాల వరకు ఉండొచ్చు,ఈ సీజన్ మొదట్లో వర్షాలు కొంత మొఖం చాటేసినా కొద్దిపాటి వర్షపాతంతో చెరువుల్లోకి వచ్చిన నీళ్లతో ఇరువై రోజుల క్రితం చెరువుల తూములు తీసి సాగుకు సిద్ధమయ్యారు.ఈ క్రమంలో చివరి ఆయకట్టు వరకు నీళ్లు వెళ్లాలంటే కొద్దిగా ఆలస్యమై ఉండేది ఈ క్రమంలో వచ్చినటువంటి తుఫాన్ల ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు రైతులకు ఊరటనిచ్చాయి,కురుస్తున్న వర్షపు నీటితో దమ్ములు,నాట్లు పూర్తి అయి చెరువుల్లోకి పెద్ద మొత్తంగా నీళ్లు చేరుకున్నాయి.మండలంలో పెద్ద ఆయకట్టు అధికారికంగా నాలుగు వేల రెండు వందల ఎకరాలు గా వున్న తుమ్మల చెరువు లోకి 16.8 అడుగుల మేరకు నీళ్లు చేరాయి.సీజన్ మొదట్లో వర్షాలు లేకపోవటంతో సాగు సాధ్యమయ్యేనా అనే సందిగ్ధంలో ఉన్న రైతులకు ఈ భారీ వర్షాలు ఊరటనిచ్చాయి అనటంలో ఏటువంటి సందేహం లేదు.ఖరీఫ్ సాగు పై ఇరిగేషన్ శాఖ ఎఈ భాస్కర్ రావు ని ప్రభాత వార్త వివరాలు కోరగా మండలంలో వరినాట్లు దాదాపు పూర్తి అయినట్లే అని,వానాకాలం సీజన్ కు సాగునీటికి కొరత లేదని,చెరువుల్లోకి సరిపడా నీళ్లు చేరాయన్నారు.మండలం లోని రైతుల విజ్ఞప్తి మేరకు చెరువుల కింద ఉన్న చివరి ఆయకట్టు వరకు సాగునీళ్ళు సజావుగా చేరటానికి పక్కా సిసి గోడలతో కాలువల నిర్మాణానికి ప్రభుత్వానికి నివేదికలు పంపామని,అలాగే కాలువ కట్టలపై అంతర్గత గ్రావెల్ రహదారులు నిర్మించటానికి కూడా ప్రతిపాదనలు పంపామని తెలిపారు.

## మూల విరాట్టుకి జంధ్యం

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 19:** మొండికుంట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం లోని మూల విరాట్టు శ్రీ రామచంద్ర మూర్తికి మొండికుంట గ్రామ వాస్తవ్యులు కొల్లు చంద్రశేఖర్ రెడ్డి,కొల్లు ఆశాకుమారి 34 వేల రూపాయలు గల వెండి జంధ్యం ను ఆలయ కమిటి కి అందచేశారు,ఆ కార్యక్రమంలో కమిటీ చైర్మెన్ మర్రి మల్లారెడ్డి,పాటి మన్మధ రెడ్డి,మిట్టకంటి చంద్రకళ,యాంగలి భిక్షంరెడ్డి, బద్దం కళావతి, బొడ్డోజు రామాచారి, రాములు పాల్గొన్నారు.



## యూరియా కొరతను తీర్చాలి..



**ఇల్లందు టౌన్, ఆగస్టు 19, ప్రభాతవార్త:**

జిల్లాలో యూరియా కొరతను ప్రభుత్వం తక్షణమే తీర్చాలని తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ జిల్లాలో వర్షాలు సమృద్ధిగా పడుతుండడం వల్ల ప్రస్తుత తరుణంలో వరినాట్లు చివరి దశకు రావడం జరిగిందని, పత్తి, మొక్కజొన్న పంటలకు కావలసిన యూరియా దొరకక రైతులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు ప్రాథమిక సహకార సంఘాలు, ఆగ్రోస్ కేంద్రాలు, ఫెర్టిలైజర్స్ షాపుల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులకు గురైతున్నారని, ప్రస్తుత సీజన్ లో రైతులకు ఎంత యూరియా అవసరమో అంచనా వేయడంలో అధికారులు పూర్తిగా విఫలం చెందారని, దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఉదయం నుంచి రాత్రి వరకు క్యూ లైన్ లలో నిలబడిన ఒక్క బస్తా కూడా దొరకటం లేదని చెప్పులను లైన్ లలో పెడుతూ ప్రభుత్వంపై నిరసన తెలువుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం పై, కేంద్రం రాష్ట్ర ప్రభుత్వంపై ఒకరి మీద ఒకరు ఆరోపణలు చేసుకుంటూ కాలయాపన చేస్తూ, రైతుల పాలిట శాపంగా మారారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వచ్చి రైతులకు అవసరమైన యూరియా వెంటనే సరఫరా చేయాలని, లేనియెడల టిడిపి పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ప్రభుత్వంపై నిరసనలు, ధర్నాలు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

## గణేష్ మండపాలకు అనుమతి తప్పనిసరి



**ఇల్లందు అర్బన్, ఆగస్టు 19, ప్రభాతవార్త:**

వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను సూచించారు. మంగళవారం స్థానిక ఇల్లందు పోలీస్ స్టేషన్ లో గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద డీజే లు పెట్టవద్దన్నారు. రాత్రి సమయాలలో గుంపులుగా ఉండి ప్రజలను ఇబ్బందులకు గురి చేయొద్దని కోరారు. విద్యుత్ వైర్ల కింద మండపాలు, విగ్రహాలు పెట్టవద్దని, విద్యుత్, అగ్నిమాపక శాఖల అనుమతులు కూడా తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్ఐలు హసీనా, సూర్య, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం దృష్టి సారించాలి

### - ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి మదాసు అఖిల్




**కరకగూడెం, ప్రభాతవార్త:**

సంక్షేమ హాస్టల్లలో చదువుకొనే విద్యార్థులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా అధికారులు దృష్టి సారించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి మదాసు అఖిల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హాస్టల్ లో చదువుకునే విద్యార్థులు అనేక రకాల వ్యాధుల బారిన పడుతున్నారని , వర్షాకాలం అయినందువలన దోమలు అధికంగా ఉంటాయని వాటి ద్వారా విద్యార్థులకు అనేక విష జ్వరాలు, డెంగ్యూ, మలేరియా వస్తున్నాయని ,కలుషిత ఆహారం తినడం కారణంగా టైఫాయిడ్ వచ్చి విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని అన్నారు. విద్యార్థులు స్నానానికి ఉపయోగించే రోజువారి నీరు కలుషితం అవ్వడం కారణంగా విద్యార్థులు అనేక చర్మ సంబంధిత వ్యాధులకు గురవుతున్నారని, విద్యార్థులు ఉపయోగించే నీటి ట్యాంక్ లను పరిశుభ్రంగా ఉంచాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే జ్వరాల బారిన పడిన విద్యార్థులకు నాణ్యమైన వైద్యం అందించేలా చర్యలు చేపట్టాలని ,విష జ్వరాల బారిన అనేక మంది విద్యార్థులు పడుతున్నారని అయిన కూడా అధికారులు నిమ్మకు నిరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## నేడు మణుగూరు ఓసీ విస్తరణపై ప్రజాభిప్రాయసేకరణ

### - మణుగూరు ఏరియా నేతాజీ స్టేడియంలో ఏర్పాట్లు పరిశీలించిన జీఎం రామచందర్



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 19 :**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని నేతాజీ సుభాష్‌చంద్రబోస్ స్టేడియం(ఓల్డ్‌స్టోర్స్)ను ఏరియా జీఎం దుర్గం రామచందర్ మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఈ నెల 20న బుధవారం ఉదయం 11 గంటలకు మణుగూరు ఓసీ విస్తరణపై ప్రజాభిప్రాయసేకరణ నిర్వహించనుండడంతో ఏర్పాట్ల కోసం ఏరియా అధికారులతో కలిసి స్టేడియంను పరిశీలించి అవసరమైన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. ప్రజాభిప్రాయసేకరణకు వచ్చే ప్రజలు, అధికారులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణకు సుమారు 1000 మంది ప్రజలు హాజరవుతారని అందుకు అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా ఈ కార్యక్రమానికి, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్, పోలూష్యన్ కంట్రోల్ బోర్డు సభ్యులు హాజరుకానున్నారు. అదేవిధంగా మణుగూరు డీఎస్పీ వి. రవీంద్రారెడ్డి నేతాజీ స్టేడియంను సందర్శించి ఏర్పాట్లు పరిశీలించారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం బి.శ్రీనివాసచారి, మణుగూరు ఓసీ పీవో చంద్రశేఖర్, కేపీయూజీ ఏజెంట్ వీరభద్రరావు, డీజీఎం(పర్సనల్) సలగల రమేష్, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, డీజీఎం(సివిల్) శివప్రసాద్, డీవైఎస్ఈ(సివిల్) ప్రవీణ్, పర్యావరణ అధికారి శ్రీనివాసరావు, ఎస్ఈ శోభన్, ఐటీ మేనేజర్ సురేష్, సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఈ నెల 22న ఛలో ప్రజా భవన్ కు వేలాదిగా కదిలి రావాలి....

### - సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వద్ద విస్తృత ప్రచారాన్ని చేస్తున్న జేఏసీ నాయకులు

**కొత్తగూడెం, ఆగస్టు 19 – ప్రభాతవార్త:** సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న 36 వేల మంది కాంట్రాక్టు కార్మికుల జీవితాలతో చెలగాట మాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం వెంటనే కాంట్రాక్టు కార్మికులకు జీతాలు పెంచాలని వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 22న చలో ప్రజా భవన్ కు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కాంట్రాక్టు కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు సీఐటీయూ కార్యాలయంలో సమావేశం అయ్యారు. జేఏసీ నాయకులు కే బ్రహ్మచారి, మల్లెల రామనాథం, కరుణాకర్, గోపాల్ రావు, భూక్యా రమేష్, రవి మాట్లాడారు. మంగళవారం ఉదయం నుండి సాయంత్ర వరకు సింగరేణి ఏరియా, కార్పోరేట్ పని ప్రాంతాలలో కార్మికుల వద్ద విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. గత అనేక సంవత్సరాల నుండి కల్లబొల్లి మాటలు చెబుతూ కాంటాక్ట్ కార్మికులకు అన్యాయం చేస్తున్న పద్ధతిని వ్యతిరేకిస్తూ కాంట్రాక్టు కార్మికులకు వెంటనే కనీస వేతనం 26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 22 ని అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. కనీస వేతనాల అమలు సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ బుట్ట దాఖలు చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ పట్టనట్టుగా వివరిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కే బ్రహ్మచారి , కరుణాకర్, మల్లెల రామనాథం, భూక్యా రమేష్, విజయ్ , గిరిబాబు తదితరులు పాల్గొన్నారు




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## సింగరేణి గ్యాస్ సిలిండర్స్ డోర్ డెలివరీ కోసం టెండర్లు ఆహ్వానం



**ఇల్లందు, అర్బన్, ఆగస్టు 20, ప్రభాతవార్త :**

ఇల్లందు ఏరియా లో నివసిస్తున్న సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగస్తుల కుటుంబాల గృహాలకు వంట గ్యాస్ ( ఎల్పిజి) సిలిండర్లు సరఫరాకు సింగరేణి సంస్థ టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు ఏరియా జీఎం వి కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన విడుదల చేసిన ట్రాక్టర్లు టెండర్లకు సంబంధించిన ప్రక్రియ వివరాలను పేర్కొన్నారు. ఈ టెండరు కాల పరిమితి రెండు సంవత్సరాలని, యూనిట్ రేట్ ప్రతిపాదికన కొనసాగుతుందని తెలిపారు. ఈ టెండర్ లో పాల్గొనడానికి ఆసక్తి గలవారు తెలంగాణ స్టేట్ ఈ ప్రొక్యూర్మెంట్ పోర్టల్ వెబ్ సైట్ టెండర్. తెలంగాణా. జీఒవి. ఇన్ నందు దరఖాస్తు చేసుకోగలరు. దరఖాస్తు చేసుకునేవారు దరఖాస్తు చేసుకునేవారు ఈనెల 20వ తేదీ నుంచి సెప్టెంబర్ 10వ తేదీ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు ఇల్లందు ఏరియా జి.యం కార్యాలయంలోని పర్చేజ్ విభాగంలో సంప్రదించాలన్నారు ఇదిలా ఉండదు సింగరేణి సంస్థ, సింగరేణి సూపర్ బజార్ లో పనిచేస్తున్న ఉద్యోగుల కుటుంబ సభ్యులకు సంబంధించినవారు అనర్హులు వీరి టెండర్లు టెండరు దరఖాస్తులు స్వీకరించబడవని తెలిపారు.

## పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టాలి: ఎమ్మెల్యే కోరం

**ఇల్లందు, ఆగస్ట్ 19, ప్రభాతవార్త:**



గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గ్రామాల్లో పారిశుద్ధ్య పనులపై అధికారులు దృష్టి సారించాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచించారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ సమావేశ మందిరంలో మండలంలోని పలు శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాల వలన గ్రామాల్లో దెబ్బతిన్న అంతర్గత రోడ్లు, బీటీ రోడ్లు గుర్తించి వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని తెలిపారు. చెరువులు, కుంటలు పొంగి పొర్లుతున్నాయని, చిన్న పిల్లలను అటువైపు వెళ్ళకుండా చుడాలన్నారు. విద్యుత్ ఉత్పత్తి నిర్విరామంగా కొనసాగాలని, ప్రజలకు ఇబ్బంది కలుగవద్దన్నారు. వర్షా ప్రభావం వలన నియోజకవర్గ ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సరిపడా మందులు నిల్వ ఉంచుకోవాలని సూచించారు. గ్రామాలలో లోతట్టు ప్రాంతాలు, పురాతన ఇండ్లల్లో నివసించే వారిని గుర్తించాలని, దోమల బెడద పెరిగే అవకాశం ఉన్నందున, నీరు నిల్వ లేకుండా చుడాలని, బ్లీచింగ్, దోమల మందులను చల్లించాలని కోరారు. మండలంలో ఉన్న ప్రభుత్వ హస్టల్ లలో పరిశుభ్రత పాటించాలని, పిల్లలకు సక్రమంగా మెనూ అందించాలని, ఆకస్మిక తనిఖీలు ఉంటాయని, తప్పు జరిగితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయితీ రాజ్, వ్యవసాయ శాఖ అధికారులు చెరువులు, కుంటలు అలుగు పడినందున చుట్టు పరిసర ప్రాంతాలకు చిన్న పిల్లలు రాకుండా చుడాలన్నారు. ఈ సమావేశంలో ఇల్లందు మార్కెట్ కమిటి ఛైర్మెన్ బానోత్ రాంబాబు, డిఎస్పి ఎన్. చంద్రభాను, యంపిడిఓ ధన్ సింగ్, ఏఓ సతీష్, కొమరారం పిహెచ్సీ డాక్టర్ లోహిత, రొంపేడు డాక్టర్ కవిత, పశు వైద్యురాలు డాక్టర్ హర్షిత, రెవెన్యూ ఆర్ఐ కామేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ బాలాజీ, విద్యుత్ శాఖ ఏఈ హర్షిణి, పిఏసీఎస్ చైర్మెన్ మెట్ల కృష్ణ, మాజీ వైస్ ఎంపిపి మండల రాము, మండల పార్టీ అధ్యక్షుడు పులి సైదులు, నాయకులు మూతి కృష్ణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి జ్ఞాపకాలను రేపటికి పదిలంగా ఉంచేదే ఫోటోగ్రఫీ ఎస్సై సాయి కిషోర్ రెడ్డి

**దమ్మపేట రూరల్ ఆగస్టు 19 ప్రభాతవార్త** :నేటి జ్ఞాపకాలను రేపటికి పదిలంగా ఉంచేదే ఫోటోగ్రఫీ అని దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి అన్నారు. ఆగస్టు 19 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ కార్యక్రమాన్ని దమ్మపేట ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు నల్లపు ప్రభాకర్ రావు అధ్యక్షతన హరీష్ స్టూడియో వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దమ్మ పేట ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి, ఎస్బిఐ మేనేజర్ సైదులు పాల్గొన్నారు. ముందుగా ఫోటోగ్రాఫి పితామహుడు లూయిస్ డాగ్ రే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం జెండా ఎగరవేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు స్వీట్లు,పండ్లు పంపిణీ చేశారు. తదుపరి జరిగిన కార్యక్రమంలో ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, ఎస్బిఐ మేనేజర్ సైదులు అధ్యక్షులు నల్లపు ప్రభాకర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు శోభనరావు లు



మాట్లాడుతూఖి ఒక చిత్రం వెయ్యి మాటలకు సమానం ఖిఅన్నట్లుగా చాయ చిత్రాలు పదాల కంటే వేగంగా కొన్నిసార్లు మరింత ప్రభావ వంతంగా అనుభూతిని తెలియజేయగలవన్నారు. మాటల్లో వర్ణించలేని ఎన్నో విషయాలను చిత్రం ద్వారా స్పష్టంగా వివరించవచ్చని అంతటి ఘనత ఫోటోగ్రఫీకి ఉందని తెలిపారు. ఓ మనిషి చనిపోయిన అతని మరణాంతరం స్మరించుకోవడానికి ఉపయోగపడేది ఒక ఫోటో మాత్రమేనని ఇప్పుడంటే ప్రతి ఒక్కరి దగ్గర సెల్ ఫోన్లు వచ్చాయి కానీ మన ముందు తరం వారు ఫోటోలతోనే జ్ఞాపకాలను నెమరు వేసుకునే వారిని అప్పటికి, ఇప్పటికీ వన్నెతగ్గనిది ఫోటో ఒక్కటే అన్నారు. సంతోషంగా గడిపిన క్షణాలను జీవితంలో చెరగని జ్ఞాపకాలను గుర్తులుగా అందించేది ఫోటోగ్రఫీ అని ఫోటోగ్రఫీ లేకపోతే జీవితంలో ఎన్నో మధుర క్షణాలను సంగ్రహించే అవకాశం ఉండేది కాదన్నారు. ఫోటోగ్రఫీ రంగంలో విప్లవత్మక మార్పులు తెచ్చిందని ఆధునిక ఫోటోగ్రఫీ రంగంలో అందిపుచ్చుకొని నేటి యువ ఫోటోగ్రాఫర్లు రాణించాలన్నారు. వాతావరణం అనుకూలించకపోయినా ఈ కార్యక్రమాన్ని చాలా ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించినందుకు ఫోటోగ్రఫీ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో అశ్వారావుపేట ఫోటోగ్రఫీ అధ్యక్షులు ఎస్.కె రంజాన్, ఆంజనేయులు, రాము, పల్లెల వెంకటేశ్వరరావు, నాగేంద్ర, దమ్మపేట సీనియర్ ఫోటోగ్రాఫర్లు కుంపటి సత్యం, గండికోట వేణు, గౌరవ అధ్యక్షులు హరీష్, నల్లగట్ల సత్యంబాబు, ఎస్.కె.రహీం, గట్ల శ్రీను, కుమార్, రామకృష్ణ, సతీష్, నాగేంద్ర, తదితర సభ్యులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఆశాల ధర్నా



*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 19 ప్రభాతవార్త:*
కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలుచేయాలని, పెండిరగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని, ఫిక్స్ డ్ వేతనంరూ.18వేలు నిర్ణయించి అమలు చేయాలని ఆశా కార్యకర్తలు డిమాండ్ చేశారు.మంగళవారం సంబంధిత డిమాండ్‌లు అమలు చేయాలని కోరుతూ మండలంలోని వినాయకపురంప్రభుత్వ వైద్యశాల ఎదుట ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నానిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలుభారతి మాట్లాడుతూ ఆశ వర్కర్‌ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తామనిరాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చి పూర్తిగా మరిచిందని అన్నారు.గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశలకు ఇన్సూరెన్స్ రూ.50 లక్షల రూపాయలు,మట్టి ఖర్చులకు రూ.50 వేలు వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని,ఫిక్స్ డనవేతనంతో పాటు ఉద్యోగ భద్రత, పిఎఫ్ పిఎస్ఐ సౌకర్యం కల్పించాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతమ్మ, చిలకమ్మ, విష్ణు రత్నకుమారి,సుభాని, రాధా, రమణ, వెంకాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఎఐయుకెఎస్ రాష్ట్ర మహాసభల పోస్టర్‌లు ఆవిష్కరణ

*దమ్మపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త:*



ఈనెల 25, 26 తేదీలలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరుగు అఖిలభారతఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) రాష్ట్ర ప్రథమ మహాసభలకు పోస్టర్‌లను మంగళవారం ఆవిష్కరించారు. గండుగలపల్లి, గొర్రెగుట్ట, లింగాలపల్లి గ్రామాలలో పర్యటించి గోడ ప్రతులనుఆవిష్కరిస్తూ కరపత్రాలతో ప్రచారం చేశారు.అమర్లపూడి రాము మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియా,ఎరువులు పురుగు మందులు సబ్సిడీతో విరివిగా అందించాలని, బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తున్న నకిలీ మందులను విక్రయిస్తున్న వ్యాపారస్తులపై కఠినచర్యలు తీసుకోవాలని, రుణమాఫీ రైతు భరోసా ఏకకాలంలో అందరికీ అందించాలనిఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగం పండిరచినఅన్ని రకాల పంటలకు స్వామినాథన్ సిఫారసుల ప్రకారం ఎం ఎస్ పి చట్టంచే యాలని డిమాండ్ చేశారు. అఖిలభారత ఐక్య రైతు సంఘం రైతాంగ సమస్యలపరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తుందని అందులో భాగంగా రాష్ట్ర ప్రథమమహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రైతాంగ సమస్యలపై రైతులందరూఐక్యంగా పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కురసం ముత్యాలరావు, బండిఆదినారాయణ, కేసరి వెంకటేష్, బొంత కుమార్, సోయం లక్ష్మయ్య, సోయంనాగేశ్వరావు, బాబురావు, కన్నారావు, లక్ష్మి పాల్గొన్నారు.

## భూదాన భూములపై సర్వే నిర్వహించి పేదలకు పంచాలి



*దమ్మపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త:*
దమ్మపేట మండలంలోని నాగుపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 454 భూదాన భూములనుపేద ప్రజలకు పంచాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెంజిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి ఎస్‌కెఉమర్‌లు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మండల తహసీల్దార్, ఫారెస్ట్‌రేంజర్ ను కలిసి వినతి పత్రాలు అందజేశారు. 454 సర్వేనెంబర్‌లో 350ఎకరాలు పైగా ఉందని దీనిలో గతంలో 200 మందికి భూదాన భూమి బోర్డులో సభ్యత్వంకలిగి ఉన్నారని, అందులో కొంతమంది సాగులోకి వెళితే ఈ మధ్యకాలంలో ఫారెస్ట్‌వారు జోక్యం చేసుకొని ఆదివాసి పేద దళితులపై కేసులు నమోదు చేశారనికేసుల్ని ఎత్తివేసి సర్వే కి సిద్ధమై రావాలని వారు ఫారెస్ట్ వారికిసూచించారు. ఫారెస్ట్ వారు కూడా భూదాన భూమిలో రెండు రోజుల నుండి మొక్కలునాటుతున్నారని ఫారెస్ట్ వారు భూదాన బోర్డులో నాటుతున్న మొక్కలనునిలిపివేయాలని వారు తెలియజేశారు. 454 సర్వే నెంబర్లు గల భూదాన భూమినిభూమిలేని పేదలకు పంచాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్‌న్యూడెమోక్రసీ దమ్మపేట ములకలపల్లి సంయుక్త మండలాల కార్యదర్శి కుంజ కృష్ణ,కొండపనేని సత్యనారాయణ, బి నాగరాజు, పామర్తి లక్ష్మయ్య, మోటు ఆదిలక్షి ్మ,భద్రమ్మ, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహాయం



*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 19 ప్రభాతవార్త:*
మండలంలోని గాండ్లగూడెంలో విద్యుత్‌షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు కాలిపోయినకుటుంబానికి మంగళవారం మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహాయం చేశారు.దమ్మపేట మేముసైతం ఫౌండేషన్ సభ్యులు దాతల సహకారంతో ఏర్పాటుచేసిననిత్యావసర సరుకులు, బియ్యం, వంట సామగ్రి, దుస్తులు, దుప్పట్లను బాధితకుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ తంబళ్ల రవి, కోమటి వేణు, పోలయ్య, దారా విజయ్ తదితరులు పాల్గొన్నారు.




## ఆశా వర్కర్ల డిమాండ్లను పరిష్కరించాలి



*దమ్మపేట రూరల్ ఆగస్టు 19 ప్రభాతవార్త*
:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్ల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్య శాల వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన పత్రాన్ని మెడికల్ అధికారికి అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ ఆశ వర్కర్లకు రూ : 18000/ వేతనం చెల్లించాలని, సెప్టెంబర్ అక్టోబర్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు ఆశ వర్కర్లు నిరవధిక సమ్మె చేసిన సందర్భంగా ఉన్నతాధికారులు సిఐటియు యూనియన్ రాష్ట్ర కమిటీతో చర్చలు జరిపి ఇచ్చిన నిర్దిష్టమైన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు కల్పిస్తానన్న వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీ అమలు చేయాలన్నారు. ఉన్నతాధికారులు రూ : 50 లక్షలు ఇన్సూరెన్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు, క్వాలిటీ దుస్తులు మూడు జతలు ఇస్తామన్న హామీలను వెంటనే అమరచాలని డిమాండ్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు సభ్యులు సునీత, రమణ,మణి, వరలక్షి ్మ తదితర ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ఫోటోగ్రఫీ దినోత్సవంలో పాల్గొన్న తాటి

*దమ్మపేట రూరల్ ఆగస్టు 19 ప్రభాతవార్త :*
దమ్మపేట మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ కార్యక్రమంలో అశ్వరావు పేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగ్ రే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ మిత్రులకు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అభివృద్ధి చెందుతున్న ఫోటోగ్రఫీ రంగాన్ని అందిపుచ్చుకొని రాణించాలని ఫోటోగ్రాఫర్లకు సూచించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు నల్లపు ప్రభాకర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు శోభన్ రావు రావు, సత్తుపల్లి హరివిల్లు కలర్ ల్యాబ్ సత్యనారాయణ, సత్యంబాబు ,రహీం ,హరీష్, కుంపటి సత్యం, లక్ష్మణ్, రామకృష్ణ, చిరంజీవి, వెంకటస్వామి, గండికోట వేణు తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జారె



*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 19 ప్రభాతవార్త:*
మండల కేంద్రం అశ్వారావుపేట బస్టాండ్ సెంటర్‌లో వేంచేసి ఉన్న శ్రీ లక్షి ్మగణపతి స్వామివారి ఆలయంలో నిర్వహించతలపెట్టిన గణపతి నవరాత్రిఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణఆవిష్కరించారు. మంగళవారం గణపతి నవరాత్రి ఉత్సవ కమిటి సభ్యులు ఎమ్మెల్యేక్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే జారెను కలుసుకొని పోస్టర్‌ను ఎమ్మెల్యేచేతుల మీదుగా పోస్టర్‌ను ఆవిష్కరించి పలువురికి అందజేశారు. ఈకార్యక్రమంలో ఉత్సవ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి ఫోటోగ్రఫీ పోటీలలో వరుసుగా ఉత్తమ బహుమతులు అందుకున్న ముత్యాల

.వైరా రూరల్ ఆగస్టు 19 ప్రభాతవార్త:

జిల్లా ఫోటో,వీడియోగ్రఫీ అస్సోసియేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం నగరం లోని శ్రీ భక్త రామదాసు కాలాక్షేత్రం లో అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో ఫోటోగ్రఫీ పోటీలు నిర్వహించారు ఈ పోటీలలో ఓపెన్ విభాగం లో వైరా సోమవారం గ్రామానికి చెందిన ముత్యాల నాగేశ్వరరావు తీసిన చిత్రనికి ఉత్తమ అవార్డు లభించింది.ఈ అవార్డు ను ఖమ్మం జిల్లా మేయర్ పునుకొల్లు నీరజ చేతులమీదిగా అందుకున్నారు.గతంలో కూడా ముత్యాల నాగేశ్వరరావు కు జాతీయ రాష్ట్ర స్థాయిలో అనేక అవార్డులు అందుకున్నాడు.ఈ అవార్డు రావడంపట్ల వైరా మండల ఫోటోగ్రాఫర్స్ హర్షం



వ్యక్తం చేస్తూ ముందు ముందు ఇంకా ఎన్నో అవార్డులు రావాలని మండలానికి మంచి పేరు తీసుకురావాలని అభినందనలు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్పొరేటర్ కామర్తపు మురళి, ఫోటోగ్రఫీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నాగరాజు దేవర ఫోటోగ్రఫీ



అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మారగని వెంకట్, ప్రధాన కార్యదర్శి కనకరావు, తిరుపతి రావు,కన్నీగొండ్ల అశోక్, జిల్లా కార్యవర్గం సభ్యులు మరియు తోటి ఫోటోగ్రాఫర్లు అనేక సంఖ్యలో పాల్గొన్నారు.




## ఎం పి ఓ ను సన్మానించిన కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది

కారేపల్లి ఆగస్టు 19 ప్రభాతవార్త



సింగరేణి ఎంపీపీ మండల ఇన్చార్జి ఉత్తమ ఎంప్లాయ్ అవార్డు గ్రహీత ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్ ను ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విజయ్ కుమారి సిబ్బంది మంగళవారం కళాశాలలో శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఇటీవల జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి , అదుపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ చేతుల మీదుగా స్వాతంత్ర దినోత్సవం రోజున ఉత్తమ ఎంప్లాయ్ అవార్డు అందుకున్న విషయం విధితమే. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విధుల నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ చేసిన సేవలకు కాను కలెక్టర్ ద్వారా ఎంపీ ఓ ఈ అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఎంతోమంది ఉద్యోగులకు స్ఫూర్తిగా నిలుస్తూ మరిన్ని అవార్డు పొందాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి శేషు ప్రసాద్, సుధారాణి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు 18 వేల ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలి

క్రారేపల్లి ఆగస్టు 19 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న ఆశ వర్కర్స్ కు జులై నెల పెండింగ్ వేతనంతో పాటు ప్రభుత్వం నెలవారి 18 వేల రూపాయలు వేతనం నిర్ణయించాలని సిఐటియు మండల కన్వీనర్ కే నరేంద్ర అన్నారు. ఆశ వర్కర్లు మంగళవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ధర్నా నిర్వహించారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మెడికల్ ఆఫీసర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వై రాధా అధ్యక్షతన జరిగిన ధర్నా నుద్దేశించి సిఐటియు మండల కన్వీనర్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆశ వర్కర్స్ కు వేతనాలు పెంచుతామని ప్రకటనలు ఇవ్వడం ప్రకటనలకే పరిమితమైతున్నదని, ఆరోపించారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఎన్నికలకు ముందు జరిగిన సమ్మెలో పాల్గొని ఆశా వర్కర్స్ డిమాండ్లు



న్యాయమైనవని తాము అధికారంలోకి వస్తే సమ్మె కాలంలో డిమాండ్లను పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు అవుతున్న ప్రభుత్వం అమలు జరప లేదన్నారు. అడగడానికి నిరసన తెలియజేయడానికి వెళుతున్న ఆశ వర్కర్లపై నిర్బంధం ప్రయోగిస్తూ హౌస్ అరెస్టులు, లాటి చార్జీలు, కేసులు పెట్టడం చేస్తున్నదని విమర్శించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్లకు బడా పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తూ కార్మికుల శ్రమను దోచి వారి జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయని, అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచకుండా సమాన పనికి సమాన వేతనం చేయాలని సుప్రీంకోర్టు చెప్పిన అమలు జరపకుండా వ్యవహరిస్తున్నాయని అన్నారు. ముమ్మాటికి కార్మిక వ్యతిరేక విధానాలేనని తెలిపారు.. ఇప్పటికైనా ప్రభుత్వం ఆశ వర్కర్లకు గత సమ్మె కాలంలో ఇచ్చిన హామీలు, పని భారం తగ్గించడం పిఎఫ్ ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించాలని ఉద్యోగ భద్రతతో కూడిన చర్యలు తీసుకోవాలని లేని ఎడల ఆశా వర్కర్స్ భవిష్యత్తులో ఉధృతమైన ఉద్యమాలు చేస్తారని కె నరేంద్ర హెచ్చరించారు. ఈధర్నాలు అధ్యక్ష కార్యదర్శులు వాంకుడోత్ కమల జంగా కళ్యాణి,సరస్వతి, కుమారి, ఈసాల ఈశ్వరి, పద్మ,బుజ్జమ్మ, దేవి, లక్ష్మీ, రేణుక పాల్గొన్నారు

## వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

కారేపల్లి ఆగస్టు 19 ప్రభాతవార్త



మండలంలో భారీ వర్షాలకు రైతులు సాగుచేసిన పంటలకు నష్టం వాటి ఉందని ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని సిపిఐ నాయకులు ఉంగరాల సుధాకర్ పి శ్రీనివాసరావు భాగం వెంకటేశ్వర్లు అన్నారు .మండల పరిధిలోని రేలగాయలపల్లి, చీమలపాడు, బాజీ మల్లయ్య,గూడెం పాటిమీద గుంపు, గ్రామాల్లో పంట నష్టపోయిన ప్రాంతాలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవెన్యూ పరిధిలో సుమారుగా 100 ఎకరాలు పత్తి వరి పంటలకు భారీ వర్షాల కారణంగా పంట దెబ్బతిని నష్టం వాటిల్లిందని అన్నారు. కురుస్తున్న భారీ వర్షాలకు పంటలు పూర్తిగా ధ్వంసం అయ్యాయని ఇప్పటికే పెట్టుబడుల రూపంలో రైతులు లక్షలాది రూపాయలు వెచ్చించారని దీంతో రైతు కోలుకోలేని దెబ్బ తగిలిందన్నారు. ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని పంట నష్టపోయినప్రతి ఎకరానికి లక్ష రూపాయలు చొప్పున నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్. చేశారు రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నదన్నారు. తక్షణమే ప్రభుత్వ అధికారులు నష్టపోయిన పంట పొలాలను సందర్శించి నష్టపరిహారం అంచనా వేయాలని వారు కోరారు.

# పెండింగ్ భూ సమస్యలకు పరిష్కారం

.కారేపల్లి ఆగస్టు 19 ప్రభాతవార్త

పేదల సంక్షేమం కోసం పాటుపడుతున్న ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలను అర్హులైన పేదలందరికీ అందే విధంగా సంక్షేమ ఫలాలు పేదలకు అందాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని నూటికి నూరుపాళ్ళు నెరవేర్చే విధంగా సింగరేణి తాసిల్దార్ కార్యాలయం పనిచేస్తుంది.. సంక్షేమ ఫలాలు పేద ప్రజల దరిచేరుతున్నాయడానికి కార్యాలయం వెలువరించిన అధికారిక లెక్కలే స్పష్టం చేస్తున్నాయి. వేలాది దరఖాస్తులు వచ్చినా విసుకు చెందకుండా రెవెన్యూ కార్యాలయ యంత్రాంగం సమన్వయంతో పనిచేసి ప్రజల మెప్పు కూడా పొందుతోంది. పదేళ్ల తర్వాత చేపట్టిన రేషన్ కార్డుల జారీ ప్రక్రియతో తాసిల్దార్ కార్యాలయం మూడు నెలలుగా కిటకిటలాడుతోంది. వేలాదిగా అప్లికేషన్లు వచ్చినప్పటికీ ఇద్దరు రెవిన్యూ ఇన్స్పెక్టర్లు ఉండాల్సిన మండలంలో ఒక్కరే ఉన్నప్పటికీ అన్నింటినీ ఓపికతో పరిశీలించి ఏ ఒక్క అర్హుడు కూడా నాకు రేషన్ కార్డు రాలేదు అనే పదం వినపడకుండా అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేయడంలో సింగరేణి తాసిల్దార్ కార్యాలయం ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చింది. ఇప్పటివరకు మండలంలో మూడు వేల కొత్త రేషన్ కార్డులు, మరో నాలుగు వేల మందిని రేషన్ కార్డుల్లో యాడింగ్ చేసే ప్రక్రియను ఆర్ఐ నరసింహారావు, తహసిల్దార్ రమేష్ నేతృత్వంలో ఆఫీస్ సిబ్బంది విజయవంతంగా పూర్తి చేశారు. ఉన్నతాధికారుల మన్ననలు కూడా పొందారు...భూభారతి ఫైళ్ళ క్లియరెన్స్ లో జిల్లాలో ఏడో స్థానం...రైతులకు ఎంతగానో ఉపయోగపడే విధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం భూ సమస్యల పరిష్కారం లో సింగరేణి మండలం జిల్లాలో ఏడో స్థానంలో నిలిచింది. ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలను భూ భారతి చట్టం ద్వారా వచ్చిన దరఖాస్తు లను పెండింగ్ పెట్టకుండా వేగంగా పరిశీలన జరిపి 200 భూభారతి ఫైళ్లను తాసిల్దార్ కార్యాలయం క్లియర్ చేసింది. ఫైళ్ల క్లియరెన్స్ లో ఆర్ ఐ నరసింహారావు కీలకంగా వ్యవహరిస్తూ సీనియర్ అసిస్టెంట్, డిప్యూటీ తాసిల్దార్, జూనియర్ అసిస్టెంట్లను సమన్వయం చేసుకుంటూ కార్యాలయంలో పెండింగ్ ఫైళ్లు లేకుండా ప్రజలను ఏమాత్రం తిప్పుకోకుండా ఇ బ్బం ది పెట్టకుండా చేసిన పనులు అధికార ప్రతి పక్ష పార్టీల నాయకులను కూడా మెప్పించాయి

..338 కళ్యాణ లక్ష్మి ౹ చెక్కులు...ప్రజా ప్రభుత్వం లో 338 కళ్యాణ లక్ష్మి ౹ చెక్కుల ఫైళ్లను వేగవంతంగా క్లియర్ చేసి వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చేతుల మీదుగా పంపిణీ చేయించారు. జిల్లా అధికారుల ఆదేశాలను పాటిస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేస్తూనే అనేక పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చిన వారికి సమాధానం చెబుతూ వారి సమస్యలకు కూడా పరిష్కారం చూపే విధంగా సింగరేణి తహసిల్దార్ కార్యాలయం యంత్రాంగం పనిచేసినదనడానికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ బహిరంగ వేదికల్లో ప్రశంసించిన తీరే ఉదావారణ.....భూసేకరణలో సవా

**2వేల కొత్త రేషన్ కార్డుల జారీ..**

**3వేల మందిని రేషన్ కార్డుల్లో యాడింగ్**

**..338 కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ.**

**.సింగరేణి తహసిల్దార్ ఆఫీసులో**

**వేగంగా ఫైళ్ళ క్లియరెన్స్..**

**భూ భారతి ఫైళ్ళ పరిష్కారం లో**

**జిల్లాలో ఏడో స్థానంలో**

**తహసిల్దార్ కార్యాలయం.**

భళా...మండలంలోని గాదపాడు చర్లపల్లి రైల్వే క్రాసింగ్ స్టేషన్ కు భూ సేకరణ, డోర్నకల్ కొత్తగూడెం డబ్బింగ్ లైన్ లో కొత్త కమలాపురం, గేట్ కారేపల్లి, కారేపల్లి, కోమట్లగూడెం, మాణిక్యారం, రేలకాయలపల్లి గ్రామాల చెందిన 300 మంది రైతుల నుంచి భూమిని సేకరించడంలో కూడా సింగరేణి తహసిల్దార్ కార్యాలయ యంత్రాంగం ఉన్నతాధికారుల ప్రశంసలు పొందింది. ఉసిరికాయలపల్లి రెవిన్యూ గ్రామాల్లో జాతీయ రహదారి భూసేకరణ పనులతో పాటు రేలకాయలపల్లి, బాజీ మల్లయ్య గూడెం ప్రాంతంలోని 86 మంది రైతుల నుంచి సీతారామ ప్రాజెక్టు కోసం భూసేకరణ పనులు వేగవంతంగా పూర్తి చేసి రైతులకు మేలు చేసే కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు.

## గణేష్ ఉత్సవాల్లో డీజే సౌండ్, బాణాసంచాకు అనుమతి లేదు

!వైరా ఆగస్టు 19 ప్రభాతవార్త:



గణేశ్ ఉత్సావాలను దృషిలో పెట్టుకొని మంగళవారం వైరా మండల ప్రాంతాలలో డిజె శబ్దాలు ని ం ్ వ ఎ ి ా ం చే యాజమానులతో వైరా పోలీస్ స్టేషన్ లో అవగాహన కల్పించారు.డిజె శబ్దాల నిషేధాన్ని ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తామని వైరా సీఐ సాగర్ ఎస్సై పుష్పాల రామారావు అన్నారు.అనంతరం వైరా ఎస్సై పుష్పాల రామారావు వారికీ కౌన్సిలింగ్ నిర్వహించారు. శుభాకార్యలతో పాటు మతపరమైన ఊరేగింపుల్లో మైకులు మినహా శబ్ద కాలుష్య వాడకాన్ని బాన బాణా సంచాను పూర్తిగా నిషేదించాలని సూచించారు. డీజేల వల్ల పెరిగే శబ్ద కాలుష్యం ప్రజల ఆరోగ్యంపై, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని, అదేవిదంగా కొన్ని సందర్భాల్లో శాంతి భద్రతల సమస్య తల్లెతే అవకాశం ఉంటుందని కాబట్టి నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని అన్నారు. నిబంధనలు అధికమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు..

# శుభ్రమైన పల్లె ప్రకృతి వనం..!

## - వార్తకు స్పందన..

వేంసూర్, ఆగస్టు 19, ప్రభాతవార్త: మండల కేంద్రమైన వేంసూర్ లోని డబల్ బెడ్రూమ్ సమీపంలో పల్లెపకృతి వనం అడవిని తలపిస్తుండటంతో కాలనీలో నివసించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈనెల 18న పల్లె ప్రకృతిని జర పట్టించుకోండి సారు అనే శీర్షిక వార్త దినపత్రిక లో ప్రమరించటం జరిగింది.వార్తకు స్పందించిన పంచాయతీ అధికారులు డబల్ బెడ్రూమ్స్ సమీపంలో ఉన్న పల్లె ప్రకృతి వనంలోని పెరిగిన చెత్తాచెదారం చెట్లను మంగళవారం శుభ్రం చేయించే పనిలో నిమగ్నమయ్యారు.ప్రజా సమస్యలపై అధికారులను కదిలిస్తూ ముందుకు సాగుతున్న వార్త దినపత్రికకు గ్రామంలోని డబల్ బెడ్ రూమ్ వాసులు,సిపిఐ వేంసూరు మండల జాయింట్ సెక్రటరీలు షేక్.రంజాన్ బి.కిన్నెర.మారయ్య,లాల్ మహమ్మద్, ప్రసాద్, సుజాత, శ్రీలత, కృతజ్ఞతలు తెలిపారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్లకు సన్మానం

తల్లాడ, ఆగస్టు 19, ప్రభాతవార్త: 186వ అంతర్జాతీయ ఫోటోగ్రఫీ డే సందర్భంగా తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తల్లాడ మండలంలో గల ఫోటోగ్రాఫర్లను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు, డిస్టిక్ జాయింట్ సెక్రెటరీ దారా శ్రీనివాసరావు, జెడ్ సి బెల్లంకొండ ఆంజనేయులు ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్స్ అధ్యక్షులు గుమ్మా రామకృష్ణ, గుమ్మ నరేష్, గరిజాల నారాయణరావు, ఓంకార్ ,ఎస్కే ఆసిఫ్, శీలం కరుణాకర్ రెడ్డి, కాసర్ల నరేష్, గోపిశెట్టి నరేష్ లను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డిసి దగ్గుల రాజశేఖర్ రెడ్డి, వేమిరెడ్డి వెంకట్ నారాయణరెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు శీలం వెంకట్ రెడ్డి ,కటికి వెంకటేశ్వరరావు, యాచవరపు వెంకటరెడ్డి, నున్నతిరుమలరావు, తోట మురళి వేమిరెడ్డి, చిన్న కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# కల్లూరులో అంగరంగ వైభవంగా ఫోటోగ్రఫీ డే దినోత్సవం

కల్లూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త: పట్టణంలోని ప్రముఖ సాగర్ స్టూడియో నందు మంగళవారం ప్రపంచ ఫోటో గ్రఫీ డే దినోత్సవ వేడుకలను మండల ఫోటోగ్రఫీ మిత్రులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. 186 వ ప్రపంచ ఫోటో గ్రఫీ డే సందర్భంగా ఖమ్మం జిల్లా ఫోటోగ్రఫీ యూనియన్ గౌరవ సలహాదారు, మండల సీనియర్ ఫోటో గ్రాఫర్ తిరుమలరావు, మండల ఫోటోగ్రాఫర్స్ అందరూ కలిసి కెమెరా సృష్టికర్త లూయిస్ డాగ్ రే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఛాయాచిత్రం అనేది ఒక కళ అని, మధురమైన జ్ఞాపకాలను ఎల్లప్పుడూ చూపించేది ఫోటోగ్రఫీ మాత్రమేనని వారు కొనియాడారు. కాల గర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా నిలిపేది ఫోటోగ్రఫీ అని అటువంటి ఫోటోగ్రఫీ అని, వృత్తిలోఉన్నమనకి జీవనోపాధికష్టంగా ఉందని, తెలంగాణ రాష్ట్ర సర్కారు ఫోటోగ్రాఫర్లకు చేయూత ను అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఫోటోగ్రాఫర్ల అధ్యక్షులు మోదుగు రాంబాబు, ఉపాధ్యక్షులు జె శ్రీను , సెక్రటరీ రావుల వెంకటేశ్వరరావు, కోశాధికారి బి.వెంకట్, సీనియర్ ఫోటోగ్రాఫర్లు అబ్దుల్ హబీబ్, ఖమ్మం జిల్లా కార్యదర్శి బి వి, కుటుంబ భరోసా ఇంచార్జ్ రావూరు రవి, ప్రచార కార్యదర్శి ప్రభాకర్, మీడియా ఇంచార్జ్ అనిల్ కుమార్, మాజీ కోశాధికారి డేవిడ్,మండల ఫోటోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి: సిపిఎం

తల్లాడ, ఆగస్టు 19, ప్రభాతవార్త: ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక మండల ఆరోగ్య కేంద్రం వద్ద ఆశా వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న ధర్నాకు సిపిఎం తల్లాడ మండల కమిటీ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల యూనియన్ నాయకురాలు తాళ్లరాణి అధ్యక్షతన జరిగిన ధర్నాలో రామలింగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతిరోజు తమ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకుండా ఉండటం శోచనీయం అన్నారు. వారికి వేతనాలు పెంచాలని కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగులకు కల్పించే అన్ని సౌకర్యాలను కల్పించాలని అన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను సాధించేవరకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పులి కృష్ణయ్య, కళ్యాణపు కృష్ణయ్య, షేక్ మస్తాన్, చల్లా నాగేశ్వరరావు, గుంటుపల్లి వెంకటయ్య, నత్తెనపల్లి వీర రాఘవులు, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు ముచ్చింతల ఎల్లారావు, శంకర్, ధనలక్ష్మి, కృష్ణకుమారి, ఉమా జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.



# యూరియా కొరతను నివారించాలి

తల్లాడ, ఆగస్టు 19, ప్రభాతవార్త: యూరియా కొరతను నివారించాలని తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తల్లాడ తహశీల్దార్ వి. సురేష్ కుమార్ కు వినతి పత్రాన్నిఅందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయానికి ప్రధానమైన రసాయనక ఎరువు యూరియాను మండలానికి కోటాను పెంచి అందరికీ అందించాలని, సాంకేతికపరమైన బయోమెట్రిక్ విధానాన్ని సడలించి ఓటీపీ ద్వారా అందరికీ అందించాలని, కౌలు రైతులకు యూరియాను అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం మండలంలో భూభారతి సమస్యలపై పరిష్కార పద్ధతులు, పలు సమస్యలను తహశీల్దార్ ద్వారా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి నల్లమోతు మోహన్ రావు, రైతు సంఘం మండల అధ్యక్షులు కళ్యాణపు కృష్ణయ్య, అయినాల రామలింగేశ్వరరావు, పులి కృష్ణయ్య, చల్లా నాగేశ్వరరావు, గుంటుపల్లి వెంకటయ్య, కళ్యాణపు మధు, కొల్లి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# అధిక వర్షాలతో పత్తి రైతులు ఆందోళన

కల్లూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త: కల్లూరు మండల పరిధిలోని పెద్ద కోరుకొండి ,చిన్న కోరుకొండి,పేరు వంచ, బత్తులపల్లి ,ముచ్చవరం, వెన్నవల్లి ,లక్ష్మీపురం, చెన్నూరు, తదితర గ్రామాలలో 2,9 00 ఎకరాలలో, 800 మంది రైతులు పత్తి పంటను సాగు చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారిని రూపా తెలిపారు .గత వారం రోజులుగా వస్తున్న వర్షాలకు గాను పత్తి పంటను యాజమాన్య పద్ధతిలో రక్షించుకోవాలని మురుగునీటిని బయటకు పంపాలని ,అంతర కృషి చేయాలని, వేరు కుళ్ళు తెగులు రాకుండా, కాపర్ ఆక్సీ క్లోరైడ్ లీటరు నీటికి కలిపి మొక్కల మొదల్లో చుట్టూ పోయాలని రైతులను కోరారు. పూర్తి సమాచారం కొరకు వ్యవసాయ శాఖ అధికారిని సంప్రదించాలని రైతులను కోరారు. ఈ మేరకు క్లస్టర్ రైతు వేదికలలో వ్యవసాయ విస్తరణ అధికారులు సలహాలు సూచనల కొరకు అందుబాటులో ఉన్నారని వివరించారు.




# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి...

## - 22న చలో ప్రజా భవన్ జయప్రదం చేయండి...

సత్తుపల్లి ఆగస్టు 19 ప్రభాతవార్త:




సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనాలు పెంచాలని, కార్మికుల యొక్క సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 22న తలపెట్టిన చలో ప్రజాభవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్( పి ఎస్ సి డబ్ల్యూ యు ) కొత్తగూడెం రీజియన్ అధ్యక్షులు అమర్లపూడి శరత్ కార్మికులకు పిలుపునిచ్చారు. సింగరేణి క్వార్టర్స్, సింగరేణి పిట కార్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులతో మంగళవారం జరిగిన గ్రూప్ మీటింగ్ జనరల్ బాడీలో శరత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతనాలు పెంచితే రాష్ట్ర ప్రభుత్వం ఖజానా అవసరం లేదని వారు గుర్తు చేశారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి సర్కార్ వెంటనే వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులకు చాలా చోట్ల పిఎఫ్ లు అందించడం లేదని వేతనాలు సక్రమంగా ఇవ్వడం లేదని వారు అన్నారు. సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆగస్టు 22న జరుగు కార్యక్రమానికి కార్మికులందరూ దరఖాస్తులతో ప్రజా భవన్ తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి రమేష్, ఎం రవి, జీ రమేష్, ఎం నాగరాజు, ఎస్ జయరాజు, శ్రీ లక్ష్మీ, రాణి, జయమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సకాలంలో ఎరువులు అందించండి...

## - టిడిపి పార్టీ కన్వీనర్ బొంతు..



సత్తుపల్లి ఆగస్టు 19 ప్రభాతవార్త : ఖరీఫ్ సీజన్ మొదలైరెండు నెలలు కావస్తున్న నేటికీ రైతులకు సరిపడా రసాయన ఎరువులు ప్రధానంగా యూరియాఅందించుటలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వి ఫలమైందని తెలుగుదేశం పార్టీ కన్వీనర్ పీఏసీఎస్ డైరెక్టర్ బొంతు శ్రీనివాసరావు మంగళవారం పత్రికలకు తెలిపారు . రాష్ట్రవ్యాప్తంగా రైతులు యూరియా కొరతతో కొనుగోలు కేంద్రాల వద్ద క్యూ లైన్ లో వందల మంది రైతులుగంటల తరబడి నిలబడలేకచెప్పులుసెల్ ఫోన్లు ఆధార్ కార్డు పాస్ బుక్ జిరాక్స్ క్యూ లైన్ లోపెట్టి వేచి చూడవలసిన పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు. వారానికి పది రోజులకు ఒక్కో రైతుకుకేవలం ఒకటి లేదా రెండు యూరియా బస్తాలు మాత్రమే ఇస్తామని చెప్తున్నారు ఇచ్చే సమయానికి రైతులకుఒక్కొక్క రైతుకు ఒక బస్తా యూరియా కూడా ఇవ్వడం లేదనే బొంతు శ్రీనివాసరావు తెలిపారు. ప్రభుత్వం తమ అసమర్ధతను దళారులపై నెట్టివేస్తూ చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తుంది తప్ప సీజన్ మొదలై రెండు నెలలు అవుతున్న రైతుల అవసరాల మేరకుసరిపడ యూరియా ముందు చూపుతో నిలువ చేయటంలోరాష్ట్ర ప్రభుత్వ పూర్తిస్థాయిలో విఫలమైందని ప్రభుత్వంపై శ్రీనివాసరావ్ ధ్వజమెత్తారు. సకాలంలో రైతులకు ఎరువులు అందకపోవటంతో దిక్కుతో చనిస్థితిలో రైతాంగం నలిగిపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి రైతులకు సరిపడా ఎరువులు అందించాలని శ్రీనివాసరావు కోరుతున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నదమవ్వాలి :మొహమ్మద్ మోలానా







: దండిఏదులాపురం మున్సిపాలిటీ ప్రభాత వార్త గెలువు అవకాశాలను అధ్యయనం చేసుకుంటూ సిపిఐ శ్రేణులు స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం అవ్వాలని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మోలానా పిలుపునిచ్చారు. సోమవారం పల్లెగూడెం గ్రామంలో ఖమ్మం రూరల్ మండలం కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. తొలుత ఇటీవల మృతి చెందిన పార్టీ సభ్యులు , సానుభూతిపరులకు రెండు నిమిషాలు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నువ్వుల మోహన్ రావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభలో మోలానా మాట్లాడుతూ... ఎదులాపురం మున్సి పాలిటీ, ఖమ్మం రూరల్ మండలం సిపిఐ పార్టీకి బలమైన కేంద్రాలు అన్నారు. అందుకు తగ్గట్టుగానే ఎన్నికలలో గల మన కీలక భూమికను ప్రజల్లోకి వెళ్లేలా దిశ నిర్దేశం చేశారు. కలిసివచ్చే అంశాలను సద్వినియోగం చేసుకుంటూ ఎర్రజెండా రెపరెపలాడేందుకు ప్రతి కార్యకర్త సైనికుల కృషి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ... ముందుముందు యువతరం సిపిఐ లో కీలక భూమిక పోషించబోతున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సైతం ఈ సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి అన్నారు. అందుకు అనుగుణంగానే ఈ ప్రాంత పరిధిలోని యువతను నాయకత్వ దిశగా ప్రోత్స హిస్తున్నట్లు పేర్కొన్నారు. పార్టీ సంస్థాగతంగా బలోపేతం అయ్యేలా విస్తరణ వైపు ప్రయత్నం చేయాలని గ్రామ నాయకత్వానికి సూచించారు. . జిల్లా పార్టీ నుంచి ఇందుకు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. అనంతరం పార్టీ గుర్తించిన ఎంపీటీసీ స్థానాలలో గెలుపు దిశగా చర్చించారు. ఆయా పరిధిలలో శాఖ సమావేశాలు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. అలాగే ఎదురవుతున్న రాజకీయ ప్రతికూల పరిస్థితులపై కులం కుశంగా సభకు కౌన్సిల్ సభ్యులు విన్నవించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుచ్చకాయల కమలాకర్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు లింగ వెంకట నారాయణ ఎల్లపల్లి శంకరయ్య పగిళ్ల వీరభద్రం వెంపటి సురేందర్, ఏఐటీయూసీ జిల్లా నాయకురాలు సీతామాలక్ష్మి , సిపిఐ సీనియర్ నాయకుడు తెలపూడి కిషన్ రావు, మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, సహాయ కార్యదర్శి బానోతు రామ్మూర్తి ,కళింగ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# 'మల్లేపల్లి'లో సమస్యలను పరిష్కరించండి..



కూసుమంచి, ఆగస్టు 18 (ప్రభాతవార్త) : కూసుమంచి మండలంలోని మల్లేపల్లి గ్రామంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో రామచంద్రరావు, గ్రామంలో పంచాయతీ కార్యదర్శికి సీపీఎం ఆధ్వర్యంలో నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ మాట్లాడుతూ మల్లేపల్లి గ్రామంలో సమస్యలు పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారని, గ్రామంలో కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లడం లేదని, దోమల నివారణకు చర్యలు తీసుకోవడం లేదని, డ్రైనేజీలు శుభ్రం చేయకపోవడంతో సైడ్ కాలవలు మురుగు నీరంతా రోడ్లపైకి రావటంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో వీధిలైట్లు కూడా సరిగ్గా వెలగటం లేదని, విద్యుత్ సమస్య గ్రామంలో తీవ్రంగా ఉందని, దీంతో ఇండ్లలోని ఎలక్ట్రికల్ వస్తువులు కాలుపోవడం జరుగుతుందని, గ్రామంలో ఇండ్లలోని చెత్తను సేకరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, దీంతో రోడ్లపై చెత్తను పెంటదిబ్బలుగా పోస్తున్నారని, దీంతో గ్రామంలో రోడ్ల వెంబడి విపరీతంగా చెత్త పేరుకుపోయిందని, శుభ్రం చేయడం లేదని, గ్రామంలో చెత్త ట్రాక్టర్ కూడా తిరగడం లేదన్నారు.గ్రామంలో ప్రాథమిక, జిల్లా పరిషత్ పాఠశాలలకు ఆట స్థలాలను శుభ్రపరచడం లేదని వెంటనే విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఆట స్థలంలో శుభ్రపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామ కార్యదర్శి చీర్ల రాధాకృష్ణ, మాజీ సర్పంచ్ తాళ్లూరి రవి, మాజీ ఉప సర్పంచ్ మాదాల చిన్న వెంకటేశ్వర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పై నిరంతరం పోరాడేది కమ్యూనిస్ట్ లే

నేలకొండపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త: ప్రజా సమస్యలు పై నిరంతరం పోరాడేది భారత కమ్యూనిస్టు పార్టీయే నని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్ వెల్లడించారు. మంగళవారం చెరువుమాధరం గ్రామానికి చెందిన కట్టేబోయిన కాశయ్య ఇంటి వద్ద పార్టీ నాయకులు పాలకుర్తి తిరపతిరావు అధ్యక్షతన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భానుప్రసాద్, మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన 15 మంది సీపీఐ పార్టీ లో చేరారు. సీపీఐ పార్టీ లో చేరిన వారందరికీ పార్టీ కండువాలు ఆయన కప్పి సిపిఐ పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కర్నాటి భానుప్రసాద్ మాట్లాడుతూ సిపిఐ పార్టీ బలోపేతం కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలం సీపీఐ సహాయ కార్యదర్శి మాలోతు ఆయోధ్య, సిపిఐ సీనియర్ నాయకులు భాగం నరసింహారావు, కార్యవర్గ సభ్యులు రాయల మాధవ రావు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి చిన వెంకటరెడ్డి

## తల్లంపాడులోని నరసింహపురంలో పంటల పరిశీలన



ఏదులాపురం మున్సిపాలిటీ ప్రభాత వార్త వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిడకంటి చిన వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడులోని నర్సింహపురం గ్రామంలో నీట మునిగిన రైతుల పంట పొలాలను సంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఖమ్మం రూరల్ మండలం వ్యాప్తంగా తుఫానుతో నల్లరేగడి నేలలు పూట పెట్టినట్లుగా తెలిపారు. రైతులు సాగు చేసిన పెసర, మొక్కజొన్న, పత్తి , మిరప పంటలకు నష్టం వాటిల్లిందన్నారు . ఎకరానికి 50 వేలు పెట్టుబడి పెట్టి తుఫానుకు నష్టపోయిన రైతులకు పంటల భీమా పథకం లేకపోవడంతో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వాలు పంటల బీమా పథకాన్ని ఏర్పాటుచేసి రైతులను అన్ని విధాలుగా ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలను కోరారు . ఈ సంవత్సరం అధిక వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు పంటలు పండించిన చేతికి వచ్చే పరిస్థితి లు కనపడట్లేదని వారు ఆవేదన చేశారు వ్యవసాయ రంగాన్ని కాపాడేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని ప్రభుత్వాలకు సూచించారు. తుఫానుకు నష్టపోయిన అన్ని పంటలను ప్రభుత్వం సర్వే చేసి పంట నష్టపోయిన రైతులు పరిహారం అందించేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఏలూరు భాస్కరరావు, నాయకులు బానోతు రాంకోటి, పొల్గియా శ్రీను, సిద్ధశెట్టి ధనమూర్తి తదితరులు పాల్గొన్నారు.




# అధిక ధరలకు ఎరువుల విక్రయిస్తే కఠిన చర్యలు

నేలకొండపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త:



అధిక ధరలకు ఎరువులను విక్రయించే ఎరువుల డీలర్లపై కఠిన చర్యలు చేపడతామని నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారి యం.రాధ వెల్లడించారు. సోమవారం నేలకొండపల్లి లోని పలు ఎరువుల దుకాణాలను ఆమె తనిఖీ చేశారు. అలాగే రాజారాంపేట పిఎసిఎస్ నందు ఆమె రైతులకు యూరియా పంపిణీ చేశారు. పలు రిజిస్టర్ లను తనిఖీ చేసి సక్రమంగా నిర్వహించాలని ఆమె చెప్పారు. స్టాక్ బోర్డు ప్రతిరోజు అప్డేట్ చేయాలని ఆమె అన్నారు. ఈ సందర్భంగా మండల ఏవో యం.రాధ మాట్లాడుతూ అవసరం మేరకే యూరియాను రైతులు ఉపయోగించాలిని, ఎక్కువ మోతాదులో వినియోగిస్తే భూసారం తగ్గిపోయి పంట దిగుబడి తగ్గుతుందని ఆమె చెప్పారు. అంతేగాక మండలం లోని వివిధ పిఏసిఎస్ నందు ఏఈఓల పర్యవేక్షణలో రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు అరవింద్, దుర్గాభవాని, అవినాష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఆశ వర్కర్ లు ధర్నా ఆందోళన

నేలకొండపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త



:ఆశ వర్కర్ ల పెండింగ్ వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆశ వర్కర్ లు మంగళవారం నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ ముందు ధర్నా ఆందోళన నిర్వహించారు. అనంతరం, స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ వైద్యాధికారికి వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో నిరంతరం పనిచేస్తున్న ఆశా వర్కర్ లకు పెండింగులో ఉన్న వేతనాన్ని వెంటనే అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న ఆశా వర్కర్ లు పెండింగ్ వేతనంతో పాటు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని ఆయన అన్నారు. ప్రతి రోజున టిఏడిఏ లు ఇవ్వాలని, ప్రతి ఆదివారం తో పాటు ముఖ్యమైన పండగలకు సెలవులు ఇవ్వాలని ఆయన చెప్పారు. ఆశా వర్కర్ లకు రూ.50 లక్షలు కల్పిస్తామన్న హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని, ఏడాదికి రెండు జతల యూనిఫార్మ్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. యూనిఫామ్స్ ఇవ్వటంలో రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించాయని ఆయన విమర్శించారు. పని ప్రదేశంలో ఆశా వర్కర్ లకు రక్షణ కల్పించాలని ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ యూనియన్ నేలకొండపల్లి మండల అధ్యక్షురాలు గారపాటి జ్యోతి, కార్యదర్శి భూక్య విజయ, ఆశ వర్కర్ లు తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి పట్టణ బిఆర్ఎస్ కమిటీ

నేలకొండపల్లి, ఆగస్టు 19 (ప్రభాతవార్త:



పట్టణ బిఆర్ఎస్ అధ్యక్ష, కార్యదర్శులుగా గడ్డం లక్ష్మయ్య, ఎండి వాజిద్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ కార్యాలయం నందు పట్టణ బిఆర్ఎస్ కమిటీ కార్యవర్గం సమావేశం మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పట్టణ బిఆర్ఎస్ కమిటీ ఉపాధ్యక్షుడుగా పగిడికత్తుల వెంకటేష్, మరికొందరిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే, నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడుగా సోడేపొంగు ప్రశాంత్, కార్యదర్శిగా కిషోర్, పట్టణ బిఆర్ఎస్ యూత్ కమిటీ అధ్యక్షుడుగా పగిడికత్తుల శ్రీకాంత్, యూత్ నాయకులు పగిడికత్తుల సిద్దు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బ్రహ్మయ్య మాట్లాడుతూరానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కాసాని నాగేశ్వరరావు, మరికంటి రేణుబాబు, మండల బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి యస్సబోయిన శీను, షేక్. హుస్సేన్ ,శీలం వెంకటలక్ష్మి , బాజా నాగేశ్వరరావు, రేపాల సూరయ్య, దేవరశెట్టి లక్ష్మణరావు, ఖమ్మం కాంతారావు, లింగం యలమంద, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి

**అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి**

**2024, 25 వానాకాలం**

**సి.ఎం.ఆర్. రైస్ డెలివరీ సెప్టెంబర్ 12 లోగా పూర్తి చేయాలి**

**సీఎంఆర్ రైస్ డెలివరీపై సమీక్షించిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం ఆగస్టు 19, ప్రభాతవార్త :**
నిర్ణీత గడువులోగా పెండింగ్ సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.!! కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్, సీఎంఆర్ రైస్ డెలివరీ పై మంగళవారం సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్ లతో సమీక్షి ంచారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ..వానాకాలం 202425 పంటకు సంబంధించి సిఎంఆర్ రైస్ డెలివరీ గడువు ప్రభుత్వం నెల రోజులపాటు పొడిగించిందని సెప్టెంబర్ 12 వరకు జిల్లాలో పెండింగ్ ఉన్న 14 శాతం సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఖరీఫ్ సీజన్ సంబంధించి లక్షా 98 వేల 69 మెట్రిక్ టన్నులు సి.ఎం.ఆర్. రైస్ డెలివరీ లక్ష్యానికి గాను ఇప్పటి వరకు లక్షా 69 వేల 549 మెట్రిక్ టన్నులు సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేశారని, పెండింగ్ 28 వేల 520 మెట్రిక్ టన్నులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సమస్యాత్మక కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మార్పులు చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని అన్నారు. అనంతరం రైస్ మిల్లుల వారీగా పెండింగ్ ఉన్న సి.ఎం.ఆర్. రైస్ డెలివరీపై సమీక్షి ంచి పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర్ రావు, మిల్లర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# యూరియా కొరతతో రైతుల పడిగాపులు

**వ్యవసాయ అధికారులపై మండిపడుతున్న అన్నదాతలు**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**
బుర్గంపహాడ్ మండలం వ్యాప్తంగా యూరియా కొరత రోజు రోజుకు పెరిగిపోతుందని అన్నదాతకు అందని ద్రాక్ష లాగా యూరియా తయారైందని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బూర్గంపహాడ్ మండలంలో సాగుకు యూరియా దొరక్క రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. రోజుల, గంటలు తరబడి సహకార సంఘాల కార్యాలయాల వద్ద పడిగాపులు కాయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయినా సమయానికి యూరియా అందక, పంటలు పసుపుబారిపోతున్నాయని రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. బూర్గంపాడు మండలంలోని రైతుల ప్రస్తుత దుస్థితికి యూరియా కొరత అద్దం పడుతోందనీ పలువురు వాపోతున్నారు. రాత్రనక, పగలనక నిరీక్షణ చేసిమండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పిఎసిఎస్) వద్ద యూరియా కోసం రైతులు బారులు తీరుతున్నారని ఉదయం నుంచే వచ్చి క్యూ లైన్లలో నిలబడుతున్నా, సాయంత్రానికి కూడా యూరియా దొరుకుతుందన్న నమ్మకం లేకుండా పోతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సహకార సంఘాల విక్రయ షాపులు వద్ద రైతుల రద్దీ ఎక్కువగా కనిపిస్తోందని రోజుల తరబడి యూరియా కోసం ఎదురుచూడాల్సిన దయనీయ పరిస్థితులు నెలకొన్నాయనీ పలువురు రైతులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు.

**క్యూ...కష్టాలు బ్లాక్ దందా.....**

గంటల తరబడి క్యూలో నిల్చున్నా, సరిపడినంత యూరియా మాత్రమే ఇవ్వటం లేదని వారి అవసరాలు తీరడం లేదని దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో రైతులు బ్లాక్ మార్కెట్‌ను ఆశ్రయించాల్సి వస్తోందనీ ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే బస్తాకు రూ. 100 నుంచి రూ. 150 అదనంగా చెల్లించి కొనుగోలు చేయాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయినా యూరియా దొరకక తమ



పంట పొలాలను చూసి దిగుబడుపై ఆశలు సన్న గిల్లుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ అదనపు భారం తమకు మోయలేనిదిగా మారిందని వారు వాపోతున్నారు....

**అధికారుల ప్రకటనలు.. ఆచరణలో శూన్యం..**

జిల్లాలో యూరియా కొరత లేదని, సరిపడా నిల్వలు ఉన్నాయని వ్యవసాయ శాఖ అధికారులు ప్రకటనలు ఇస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని డిమాండ్‌కు సరిపడా యూరియాను సకాలంలో సహకార సంఘాలకు సరఫరా చేయడంలో విఫలమ వుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రవాణాలో జాప్యం, సరఫరాలో సమన్వయ లోపం వంటి కారణాలతో కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు....

**పంటలపై తీవ్ర ప్రభావం**

యూరియా కొరత ప్రభావం నేరుగా పంటల ఎదుగుదలపై పడుతోంది. వరి, పత్తి వంటి ప్రధాన పంటలకు కీలకమైన ఈ దశలో యూరియా అందకపోవడంతో మొక్కల పెరుగుదల ఆగిపోయి, పసుపు రంగులోకి మారుతున్నాయి. దీనివల్ల దిగుబడి గణనీయంగా తగ్గిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి వస్తాయో రావోనని భయపడుతున్నారు...

**ప్రభుత్వం తక్షణమే స్పందించాలి...**

ఈ క్లిష్ట పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణమే స్పందించి, యూరియా కొరతను నివారించాలని రైతులు కోరుతున్నారు. డిమాండ్‌కు అనుగుణంగా యూరియాను అందుబాటులో ఉంచాలని, బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి, దోపిడీకి పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రైతులకు సకాలంలో యూరియా అందించి, వారి పంటలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. లేనిపక్షంలో, అన్నదాతల ఆక్రందనలు మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందనీ పలువురు వేడుకుంటున్నారు.మండలంలోని రైతులు ఆగ్రోస్ పనితీరుపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఆగ్రోస్ , బ్లాక్ దందాకు అండగా ఉంటుందని రైతులు ఆరోపిస్తున్నారు. దీనిపై మాట్లాడిన పలువురు రైతులు, ఆగ్రోస్ కార్యాలయం సరైన సమయంలో ఎరువులు, విత్తనాలు అందించడంలో విఫలమవుతోందని పేర్కొన్నారు. ప్రైవేట్ వ్యాపారుల వద్ద అధిక ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తోందని, దీంతో తాము ఆర్థికంగా నష్టపోతున్నామని వాపోయారు. అంతేకాకుండా, బ్లాక్ మార్కెట్‌లో ఎరువులు, పురుగుమందులు అమ్ముకునే వారికి ఆగ్రోస్ అధికారులు సహకరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. తమకు అవసరమైన మందులు ఆగ్రోస్ కార్యాలయంలో లభించడం లేదని, కానీ అవే వస్తువులు బ్లాక్ మార్కెట్‌లో విరివిగా అందుబాటులో ఉన్నాయని వారు తెలిపారు. ఇది అధికారులు, బ్లాక్ వ్యాపారుల మధ్య ఉన్న సంబంధాలను స్పష్టంగా సూచిస్తుందని రైతులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా ఆగ్రోస్ నుండి ఇతర రాష్ట్రాలకు యూరియా తరలిపోయినట్లు పలువురు ఆరోపిస్తున్నారు.ఈ ఆరోపణలపై బూర్గంపహాడ్ ఆగ్రోస్ అధికారులు ఇంకా స్పందించలేదు. రైతులకు ఉపయోగపడే చర్యలు తీసుకోవాలని, బ్లాక్ దందాపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.ఇది ఇలా ఉండగా సోమవారం మండల పరిధిలోని మొరంపల్లి బంజర్ సొసైటీ విక్రయ షాపు వద్ద యూరియా కోసం రైతులు ఎగబడటంతో తీవ్ర గందరగోళానికి దారితీసింది. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఒక కట్ట యూరియా కోసం రైతులు ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు పడిగాపులు కాస్తున్నారు ,అప్పటికి అందక కొంతమంది వెనుతిరిగి వెళ్లిపోయారని కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు మండలానికి యూరియా కొరత లేకుండా చూడాలని అన్నదాతలు వేడుకుంటున్నారు.



# ఎఫ్.ఆర్.ఎస్. హాజరు నమోదు కట్టుదిట్టంగా నమోదు చేయాలి

**ఎఫ్.ఆర్.ఎస్. విధానంలో హాజరు నమోదుపై విద్యా శాఖ అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం, ఆగస్టు 19, ప్రభాతవార్త :**
ప్రభుత్వ పాఠశాలల్లోనీ విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా హాజరు కట్టుదిట్టంగా నమోదు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఎఫ్.ఆర్.ఎస్. విధానంలో హాజరు నమోదుపై విద్యాశాఖ అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ..విద్యా శాఖ పరిధిలో వచ్చిన నిధులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పాఠశాలల వారీగా పారిశుద్ధ్య నిర్వహణ మెరుగు పర్చాలని అన్నారు. భవిత కేంద్రాల మరమ్మత్తు అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలని అన్నారు.పాఠశాలలో విద్యార్థుల గైర్హాజరుకు గల కారణాలు తెలుసుకొని, ఫాలో అప్ చేస్తూ విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు వచ్చే విధంగా చూడాలని, ఉపాధ్యాయులకు సెలవు మంజూరు అంశంలో ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని అన్నారు.టీచర్లు, విద్యార్థుల హాజరు అంశం అత్యంత ప్రాధాన్యతగా పరిగణించడం జరుగుతుందని అన్నారు. ప్రతి వారం తక్కువ ఎఫ్.ఆర్.ఎస్. ఉన్న 5 మండలాల కాంప్లెక్స్ పరిధిలో ఎఫ్.ఆర్.ఎస్. అమలు, పాఠశాల నిర్వహణ పట్ల సమీక్ష నిర్వహించుకోవాలని అన్నారు.యూ.డి.ఐ.ఎస్.ఈ. పోర్టల్ లో పాఠశాలకు సంబంధించి వివరాలను అప్ డేట్ చేయాలని, ఎం.ఐ.ఎస్. కో ఆర్డినేటర్లు, హెడ్ మాస్టర్ లతో సమన్వయం చేసుకుంటూ వివరాలు నమోదు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఆగస్టు చివరి నాటికి అపార్ నెంబర్ జనరేట్ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి నాగ పద్మజ, విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి సింగరేణిలో ఘనంగా పోచమ్మ బోనాలు..

**సత్తుపల్లి ఆగస్టు 19 ప్రభాతవార్త**



సత్తుపల్లి సింగరేణి కాలనీలో సోమవారం పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం జరగగా, పోచమ్మ తల్లి అమ్మవారికి సింగరేణి కాలనీ కుటుంబ సభ్యులు , ఆడపడుచులు , సోదర సోదరీమణులు మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మంగళ వాయిద్యాలతో మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి , పోతురాజు కు నైవేద్యాలు సమర్పించారు. శివసత్తుల పూనకాలు , పోతురాజుల విన్యాసాలు ఈ ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్య అతిథులుగా సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టరాగయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ , ఏ.ఎం.సీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు , నాయకులు దొడ్డ శ్రీనివాసరావు , సింగరేణి అధికారులు ప్రాజెక్ట్ ఇంజనీర్ శ్రీనివాసరావు , ప్రాజెక్టు మేనేజర్ బెజ్జంకి రాజేశ్వరరావు , సింగరేణి యూనియన్ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాలనీలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం , బోనాల పండుగ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు సహకరించిన కాలనీ కుటుంబ సభ్యులు , ఆడపడుచులందరికీ , ప్రజా ప్రతినిధులకు , సింగరేణి అధికారులకు , యూనియన్ ప్రతినిధులకు , ఇతర ముఖ్య నాయకులకు పోచమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

## -సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

**బూర్గంపహాడ్, ఆగస్టు 20, ప్రభాత వార్త:**
ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటియు మండల కన్వీనర్ పాండవుల రామనాథం అన్నారు. మంగళవారం బూర్గంపహాడ్ మండలంలోని మోరంపల్లి బంజరలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట



సిఐటియు ఆ ధ్వర్యంలో ఆశా వర్కర్ల సమస్యలపై ధర్నా నిర్వహించారు. అనంతరం పీహెచ్సీ వైద్యాధికారిణి డాక్టర్ లక్ష్మీ సాహితికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25న జరిగే కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని ఆశాలకు ఆయన పిలుపునిచ్చారు. గత ప్రభుత్వాలు 2023 సెప్టెంబర్ లో 15 రోజుల 15 రోజులు సమ్మె చేసిన అనంతరం గత ప్రభుత్వం రాష్ట్ర నాయకత్వాన్ని పిలిచి ఆశల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అమలు చేయక పోగా వారి ఆశలపై నీళ్లు చల్లారని ఆయన అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా వారికి సంబంధంలేని బాధ్యత లేని పనులను చేయిస్తున్నారని ఆయ న పేర్కొన్నారు. ఆశాలకు నెలకు 18 వేల పారితోషకం ఇవ్వాలని, వారికి పీఎఫ్, ఈఎస్ఐ, సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి న్యాయమైన డిమా ండ్స్ నెరవేర్చాలని, లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్స్ తో భారీ ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. జులై నెల పెండింగ్ వేతనం ఆగస్టు నెల వేతనం కూడా ఆగస్టు నెల ఆఖరిలో ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ బుచ్చమ్మ, తారా దేవి, సుగుణ, తోకల రత్నకుమారి, బాయమ్మ, భారతి, నాగమణి, వెంకటరమణ, సీత, తిరుపతమ్మ, విజయ తదితరులు పాల్గొన్నారు.

# వరి సాగు యాజమాన్య పద్ధతులపై అవగాహన

**పినపాక, ప్రభాత వార్త, ఆగస్టు 19**



వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వరి సాగు చేసే రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని ఉప్పాక గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం రైతులతో వరి విత్తనాలు నేరుగా విత్తే సాగు యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కె వి కె ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ భరత్ మాట్లాడుతూ ఉప్పాక గ్రామంలో సుమారు 300 ఎకరాల్లో నేరుగా వరి విత్తనాలు విత్తే వరి సాగు జరుగుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. రైతులను అభినందిస్తూ ఈ పద్ధతి పాటించడం వలన రైతులు అనేక లాభాలు పొందుతారని వివరించారు. నాటు వేయడం కంటే నేరుగా విత్తడం వల్ల కూలీ ఖర్చు దుక్కి ఖర్చు తగ్గుతుందని, ఎకరానికి సుమారుగా 5000 నుంచి 8000 రూపాయల వరకు పెట్టుబడి ఆదా అవుతుందన్నారు. కలుపు నివారణను జాగ్రత్తగా చేపడితే పెట్టుబడి భారం మరింత తగ్గుతుందని, నీటి అవసరం సైతం తక్కువగా ఉంటుందని వివరించారు. అదేవిధంగా వరి పంటలో అజోల్లా జల్లుకోవడం వలన కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. అజోల్లా నత్రజని ([illegible]) ని నేరుగా పంటకు అందించడం వల్ల యూరియా వినియోగాన్ని తగ్గించుకోవచ్చన్నారు. సహాయ వ్యవసాయ సంచాలకులు మణుగూరు తాతారావు మాట్లాడుతూ భవిష్యత్తులో ఉప్పాక గ్రామం భద్రాద్రి జిల్లాకి ఆదర్శంగా నిలవాలని ఆశిస్తున్నాట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు హార్టికల్చర్ అధికారి శివ, ఎక్స్టెన్షన్ శాఖ హరిశ్చంద్ర ఏఈఓలు రమేష్, నాగేశ్వరరావు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# రైతులకు సకాలంలో ఎరువులు అందించాలి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండలం సొసైటీ కార్యాలయం వద్ద పడిగాపులు కాస్తున్న రైతులకు ప్రభుత్వం వ్యవసాయ అధికారులు సకాలంలో ఎరువులు అందించాలని ఏఎస్పీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ సెక్రెటరీ సోందె మల్లుదొర డిమాండ్ చేశారు. మంగళవారం నిర్వహించిన ఏఎస్పీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఏజెన్సీ ప్రాంత రైతులు పంటలు వేసి రెండు నెలలు గడుస్తున్న వారి పంటలకు ఎరువులు వేయడానికి యూరియా ఎరువు దొరకక బాధిస్తుందని, రైతులు పనులు మానుకొని సొసైటీ కార్యాలయం ముందు పొద్దాక పడిగాపులు గాసినా కొంతమంది రైతులకు అరకోర ఎరువు మాత్రమే దొరికే పరిస్థితి కనబడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు కణితి లక్ష్మణ్, పర్ణశాల మాజీ ఎంపిటిసి తెల్లం భీమరాజు, మారాయిగూడెం మాజీ ఎంపిటిసి పెనుబల్లి ప్రసాద్, నాయకులు పూనం రామ్మూర్తి, కనితి శంకర్, కుర్సం ముసలయ్య, రైతులు పాల్గొన్నారు.

# పలు భావాల సమాహారం ఫోటోగ్రఫీ

## - ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**కరకగూడెం, ప్రభాతవార్త:**



ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పినపాక, కరకగూడెం మండలాలలో ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు సిరిశెట్టి కమలాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కీసర సుధాకర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సారయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలో ఫోటో గ్రాఫర్ ల ఐక్యతను చాటుతూ ఫోటో గ్రాఫర్ లు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, గర్భిణీ స్త్రీలకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కీసర సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఫోటోగ్రఫీ కేవలం కళ మాత్రమే కాకుండా సమాజాన్ని మలచగల శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు. "ఒక ఫోటో వెయ్యి పదాలకు సమానం" అనే నానుడిని గుర్తుచేస్తూ, చరిత్రను సజీవంగా నిలపడంలో ఫోటోగ్రఫీ అపారమైన పాత్ర పోషిస్తోందని అన్నారు. సమాజంలోని సమస్యలను వెలుగులోకి తేవడంలో, సాంస్కృతిక సంపదను తరతరాలకు అందించడంలో ఫోటోగ్రఫీ పాత్ర పోషిస్తోందని అన్నారు. సమాజంలోని సమస్యలను వెలుగులోకి తేవడంలో, సాంస్కృతిక సంపదను తరతరాలకు అందించడంలో ఫోటోగ్రఫీ ప్రాధాన్యం ఎంతగానో ఉందని విశదీకరించారు. అదేవిధంగా జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు గుమ్మడి వెల్లి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి వాగబోయిన సాంబశివరావు, కోశాధికారి, గాంధర్ల సతీష్, ఫోటో గ్రాఫర్ లు గుండు వెంకట నారాయణ, రంజిత్, సుధాకర్, విష్ణు, రాజేందర్, సాయి, వెంకట్, దిలీప్, మోహంత్, రెండు మండలాల ఫోటో గ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ విస్తృత సమావేశం జయప్రదం చేయండి


**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



ఈ నెల 21న భద్రాచలం పట్టణ ంలోని తెలంగాణ టూరిజం హోటల్లో జరిగే భద్రాచలం మండల బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావే శాన్ని జయప్రదం చేయాలని బిఆర్ఎస్ భద్రాచలం మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సునీల్ మాట్లాడుతూ.. పార్టీ విస్తృత సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, నియోజవర్గ పార్టీ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ, తాండ్ర వెంకటరమణ తదితర నాయకులు హాజరై ప్రసంగిస్తారని తెలియజేశారు. కావున పట్టణంలోని అన్ని వార్డుల్లో ఉన్న పార్టీ కార్యకర్తలు నాయకులు సానుభూతిపరులు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో మండల పార్టీ కో.కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ కుమార్ , మహిళా విభాగం నాయకులు కావూరి సీతామహాలక్ష్మి, తెల్లం కామేశ్వరి, ప్రియాంక, అంబటి కర్ర కృష్ణ, బసిబోయిన మోహన్ రావు, పసుపులేటి రమేష్, రావూరి రవి కిరణ్, రాఘవ, బాడిస నాగరాజు, బద్ది బాబి, ఇమంది నాగేశ్వరరావు, నోముల రామిరెడ్డి తదితరులు ఉన్నారు.

# ఆసుపత్రుల విభజన ప్రక్రియ పూర్తి

**కల్లూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త**



కల్లూరులోని ప్రాథమికోన్నత ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కల్లూరు ఆసుపత్రులు విభజన ప్రక్రియ మంగళవారం పూర్తయింది మేరకు మందులు, ఫర్నిచర్లతో పాటు తదుపరి సామాగ్రి పంపిణీ ప్రక్రియ పూర్తయింది .కల్లూరు ప్రాథమికోన్నత ఆసుపత్రి, ఖాన్ ఖాన్ పేట లోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఉన్న పల్లెదవ ఖానా కు మార్చారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ ప్రక్రియ పూర్తి చేసినట్లు వైద్యులు నవ్య కాంత్ తెలిపారు జిల్లాలోని తిరుమలాయపాలెం, నేలకొండపల్లి, వైరా, కల్లూరులలో ప్రాథమికోన్నత ఆరోగ్య కేంద్రం ప్రాంతీయ వైద్యశాల లో ఉన్న వైద్య సిబ్బంది విడివిడిగా సేవలందించాలని ఆదేశాలతో ఈ ప్రక్రియ పూర్తయినట్లు వైద్యులు తెలిపారు.

# టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ని కలిసిన పగడాల సతీష్‌రెడ్డి



**పినపాక, ప్రభాతవార్త, ఆగస్టు 19**
బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి మంగళవారం పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి గురించి చర్చించినట్లు ఆయన తెలిపారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలపై పార్టీపరంగా చేయాల్సిన కార్యక్రమాలపై చర్చలో భాగంగా పార్టీలో యువ నాయకత్వం పెంచాలని కెటిఆర్ సూచించినట్లు తెలిపారు. పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి పనిచేస్తామని తెలిపినట్లు పగడాల సతీష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానె రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు పెండింగ్ లేకుండా వేతనాలు చెల్లించాలి- సిఐటియు

**కరకగూడెం, ప్రభాత వార్త:**



ఆశా వర్కర్లకు ప్రతీ నెలా వేతనాలు పెండింగ్ లేకుండా నెలవారి సక్రమంగా ఇవ్వాలని కనీస వేతనం 18000 అమలు చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో పీహెచ్సీ వైద్యాధికారి రవితేజకు వినతి పత్రం అందజేశారు. అనంతరం సీఐటీయూ నాయకులు కొమరం కాంతారావు మాట్లాడుతూ ..కరోనా కష్టకాలంలో తమ ప్రాణాలకు తెగించి కరోనా సేవా కార్యక్రమాలు చేసినటువంటి ఆశా వర్కర్లను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని నాడు ప్రతిపక్షంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ మేము అధికారంలోకి వస్తే ఆశాల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి 18 నెలలు గడుస్తున్నా వారి సమస్యలు పరిష్కరించకుండా నెలల తరబడి పారితోషకాలు పెండింగ్లో ఉన్నాయని పారితోషికం కాదు గౌరవ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని, ఎఎన్ఎం, జీఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశ వర్కర్లకు ఏఎన్ఎం, జీఎన్ఎమ్ లలో ప్రమోషన్స్ కల్పించాలి లేదా రిక్రూట్మెంట్లో వెయిటేజీ మార్కులు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం, ఆదివారం సెలవు, పండగ సెలవులు, వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమం ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# హై లెవల్ బ్రిడ్జిని నిర్మించాలి

## సిపిఎం గ్రామ కార్యదర్శి దండి రాములు

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు19 :**



మణుగూరు నుండి భద్రాచలం వయా రామచంద్రాపురం మీదుగా భద్రాచలం వెళ్ళే దారిలో మల్లెల మడుగు మొండికుంట గ్రామాల మధ్య గత సంవత్సరం వచ్చిన వర్షాలకు వరద పోటెత్తి లోలెవెల్ బ్రిడ్జిపై బిటి కొట్టుకు పోయిందని. మొత్తం గుంతల మయం అయ్యి నీళ్ల ఉంటున్నాయని, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రమాదాలకు గురి అవుతున్నారని సిపిఎం మల్లెల మడుగు గ్రామ కార్యదర్శి దండి రాములు అన్నారు. బ్రిడ్జి కూడా చాలా డౌన్ లో ఉందని ఇది నిర్మించి కూడా చాలా సంవత్సరాలు కావడంతో క్రింద మొత్తం మట్టి తో నిండిపోయిందని పరిసర ప్రాంతాలు కూడా చాలా ఎత్తుగా ఉన్నాయని ఇక్కడ హై లెవల్ బ్రిడ్జిని నిర్మించాలని, అప్పటివరకు తాత్కాలికంగా నైనా మరమ్మతు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.